ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
అమరావతి : fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR ,VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
16-8-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 197, పేజీలు : 12 వెల : 6.50

**60 కోట్లకు చేరిన కరోనా కేసులు** 9లో

**10 లక్షల ఉద్యోగాలు: బీహార్ సీఎం వరాలు**


సోమవారం ఉదయం ఢిల్లీలోని ఎర్రకోట బురుజులనుంచి స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం చేస్తున్న ప్రధాని మోడీ

## అవినీతి, కుటుంబపాలనల
# భరతం పడతా

**ఐదు ప్రతిజ్ఞలు చేయాలి - ప్రధాని మోడీ** 9లో

వాటిని సమూలంగా పెకలిస్తా

పంచసూత్రాలతో సమగ్రాభివృద్ధి

వచ్చే 25 యేళ్లలో అభివృద్ధి చెందిన దేశంగా భారత్

75 యేళ్లకు ఆజాదీ కా అమృత్ ఫలాలు అనుభవిస్తున్నాం

స్వాతంత్ర్య వజ్రోత్సవ ఎర్రకోట ప్రసంగంలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** స్వాతంత్ర్యం సిద్ధించిన 75వ సంవత్స రంలో ఆజాదీకా అమృత్ ఫలాలు ఇపుడు అనుభవిస్తున్నామని, ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే దేశానికి స్వాతంత్ర్యమని, ఆనాడు బ్రిటిష్ వలస వాదుల పునాదులను కూకటివేళ్లతో పెకలించేం దుకు శాంతియుత మార్గంలోనిర్వహించిన ఆందోళన ఫలితమే దేశం ఇపుడు సర్వసత్తాక దేశంగా నిలిచిందని ప్రధాని మోడీ పేర్కొన్నారు. స్వాతంత్ర్యానంతరం ఎంతో అభివృద్ధిచెందిన దేశం 2047 నాటికిస్వాతంత్ర్యం సిద్ధించి వందేళ్లు పూర్తిచేసుకుంటుందని, 2047 నాటికి పూర్తి అభివృద్ధి చెందిన దేశంగా నిలపడమే మనముం దున్న కర్తవ్యమని మోడీ పేర్కొన్నారు. ఎర్రకోటనుంచి వరుసగా తొమ్మిదోసారి ప్రసంగించిన మోడీ మాట్లాడుతూ అవినీతికి వ్యతిరేకంగాను, బంధుప్రీతికి వ్యతి రేకంగా పోరాడి ఎన్నో సవాళ్లను అధిగమించామని, ఇవేమీ కేవలం రాజకీయ కారణాలు కాదని, ప్రజా జీవితం లోను, వ్యవస్థల్లోను పాతుకునిపోయిన వీటిని సమూలంగా నిర్మూలించాల్సిన అవసరం ఉందన్నారు. ఇపుడు కొత్తదిశవైపు ప్రగతిపథంలోకి వెళుతున్నామని, భారతీయుల్లో నెలకొన్న దేశభక్తి భారత్‌ను సుస్థిరంగా నిలిపిందని ప్రజాస్వామ్యానికి భారత్ తల్లివంటిదని పేర్కొన్నారు. 2047నాటికి భారత్ అభివృద్ధిచెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ఐదు సూత్రాలు అవలంభించాలని, అప్పుడే స్వాతంత్ర్య సమర ≫2


సోమవారం సాయంత్రం రాజ్‌భవన్‌లో జరిగిన 'ఎట్ హోమ్'లో గవర్నర్ హరిచందన్‌తోపాటు సిఎం జగన్ దంపతులు

## గవర్నర్ 'ఎట్‌హోమ్'కు
# జగన్, చంద్రబాబు

**హైకోర్టు సిజె ప్రశాంత్ కుమార్ మిశ్రా, పలువురు మంత్రులు, విపక్షనేతలు, ఇతర ప్రముఖులు హాజరు. రాని పవన్ కల్యాణ్**


గవర్నర్‌తో మాజీ సిఎం చంద్రబాబు కరచాలనం

**విజయవాడ.ఆగస్టు 15,ప్రభాతవార్తప్రతినిధి:** స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా గవర్నర్ బిశ్వభూషణ్ హరి చందన్ తేనీటి విందును ఏర్పాటు చేసారు. సోమవారం సాయంత్రం రాజభవన్‌లో ఎట్‌హోమ్ పేరిట జరిగిన ఈ కార్యక్రమానికి సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి హాజయ్యారు. సతీమణి భారతీరెడ్డితో కలిసి వచ్చిన సిఎం దంపతులకు గవర్నర్ దంపతులు బిశ్వభూషణ్,సుప్రవలు సాధారంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి హైకోర్టు చీఫ్ జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా,మంత్రులు మెరుగు నాగార్జున,జోగిరమేష్,కారుమూరి నాగేశ్వరరావు, ఆదిమూలపు సురేష్, విపక్షనేత చంద్రబాబు, టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, శాసన ≫2

## అవినీతి రహిత పాలన
# ప్రగతికోసం వికేంద్రీకరణ


- శాంతియుత పోరాటం భారత దేశానికేగాక ప్రపంచ మానవాళికి స్ఫూర్తిగా నిలిచింది
- ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత
- వ్యవసాయ రంగానికి 1.27లక్షకోట్ల వ్యయం
- పింగళి వెంకయ్య రూపొందించిన జాతీయ జెండా భారతీయుల గుండె
- భారత్ 75వ స్వాతంత్ర్య వేడుకల్లో సిఎం జగన్


జాతీయ పతాకానికి అభివాదం చేస్తున్న సీఎం జగన్

**విజయవాడ.ఆగస్టు15,ప్రభాతవార్తప్రతినిధి:** స్వాతంత్ర పోరాటానికి నిలువెత్తు రూపం జాతీయ జెండా అన్నారు. మన తెలుగువారు పింగళి వెంకయ్య రూపొందించిన జాతీయ జెండా భారతీయుల గుండె అన్నారు.. జాతీయ జెండా మన స్వాతంత్రానికి అతి పెద్ద ప్రజాస్వామ్యానికి ప్రతీక అన్నారు. సౌరభౌమత్వానికి, ఏకత్వానికి,దేశభక్తికి, మన ఆత్మగౌరవానికి చిహ్నమన్నారు. అతివాదం, మితవాదం, విప్లవాదం, అహింస విధానంలో వాదాలకు భిన్నంగా నేతలంతా జాతీయ స్ఫూర్తితో దేశ స్వేచ్ఛ కోసం శ్రమించారన్నారు.వారందరికి స్మరించుకోవాలన్నారు. శాంతియుత పోరాటం భారత దేశానికి కాకుండా ప్రపంచ మానవాళికి మహోన్నత చరిత్రగా, తిరుగులేని స్ఫూర్తిగా కలకాలం నిలిచే ఉంటుందని చెప్పారు.ఇంత సుదీర్ఘ స్ఫూర్తిదాయక ఉద్యమం అనంతరంకుడా రాష్ట్రంలో ఇంత పూర్వం వ్యక్తి స్వామ్యం, అందుకు అనుకూల మాధ్యమాలు వ్యవహరించాయన్నారు. మంచిచేయాల్సిన నేతలు, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన మాధ్యమాలు గతి తప్పాయన్నారు. ఇదెవ్వరు ఉహించనిదన్నారు. అణచివేత,శ్రమదోపిడి,ప్రశ్నించే హక్కులేకుండా చేయడం రాష్ట్రంలో గతంలో చోటు చేసుకున్నాయి.అయితే గత మూడేళ్లలో ప్రశ్నించే హక్కును, అవసరత కోరే అవకాశం కల్పించిందన్నారు. పెత్తందారి తనాన్ని నియంత్రించడం జరిగిందన్నారు. ప్రతి గడప.గడపకు సంక్షేమాన్ని అందిస్తున్నారు.అవినీతి లేని పారదర్శక పరిపాలన ప్రజలకు మరింత దగ్గరకు తీసుకుని వెళ్లేందుకు రాష్ట్ర స్థాయిలో పరిపాలన వికేంద్రీకరణ తమ లక్ష్యమని సిఎం జగన్ స్పష్టం చేసారు.ప్రజాస్వామ్య కల్పించిన హక్కులకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ రాష్ట్రంలో సుపరిపాలనను అందిస్తున్నామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఆజాది కా అమృత్సోవాల్లో భాగంగా స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవాలు వేడుకలు సోమవారం విజయవాడ ఇందిరాగాంధీ నగరపాలక క్రీడామైదానంలో వేడుకగా జరిగాయి. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి సాయుధ దళాల గౌరవ వందనం స్వీకరించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించే శకటాలను తిలకించారు. స్వాతంత్ర్య సమరయోధులను గుర్తు చేసుకున్నారు. స్వాతంత్ర్యానికి,ప్రజాస్యామానికి,రాజ్యాంగానికి సమానత్వాని ఆచరణలో అర్ధం చెపుతూ రాష్ట్ర అభివృద్ధి పథంతో ముందడుగు వేస్తున్నామని సగర్వంగా చెబుతున్నామని సిఎం జగన్ అన్నారు. రాజ్యాంగంపట్ల అపారగౌరవంతో మూడేళ్ల తమ పరిపాలనలో పేదరిక నిర్మూలన లక్ష్యంగా అన్నివర్గాలకు సమన్యాయంచేసే విధంగా ≫2

## 41 మంది ఖైదీలకు
# క్షమాభిక్ష

**ఆరిలోవ (విశాఖపట్నం), ఆగస్టు 15, ప్రభాతవార్త :** స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని వివిధ కారాగారాల నుంచి 195 మంది ఖైదీలకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాభిక్ష ప్రసాదించగా విశాఖ కేంద్ర కారాగారం నుండి 41 మంది సోమవారం విడుదలయ్యారు. ఈ మొత్తం విశాఖ ఖైదీలలో 40 మంది పురుషులు, ఒక మహిళ వున్నారు. రాష్ట్ర హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హరీష్ కుమార్ గుప్త ఆదేశాలు మేరకు వీరిందరిని సత్ప్రవర్తన ఆధారంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని విశాఖ జైల్ పర్యవేక్షణాధికారి ఎస్. రాహుల్అన్నారు. విశాఖ సెంట్రల్ జైల్ నుంచి 42 మంది విడుదల కాగా ఓ మహిళా ఖైదీ అపరాధ రుసుం 60 వేలు చెల్లించని ≫2


## కరోనా సమాచారం

| ప్రపంచంలో |
| --- |
| మొత్తం బాధితులు 59.54 కోట్లు |
| మరణాలు-64.55 లక్షలు |
| **దేశంలో** |
| తాజా కేసులు - 14917 |
| మరణాలు - 32 |
| **తెలంగాణలో** |
| తాజా కేసులు- 265 |
| మృతులు -0 |



సోమవారం డోన్ సభలో ప్రసంగిస్తున్న రాష్ట్ర అటవీ, గనుల శాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

## అటవీ స్మగ్లింగ్‌పై
# 'ఆర్మ్‌డ్‌ఫోర్స్' కొరడా

ఎర్రచందనం కోసం రాష్ట్రంలో 24డివిజన్లు

రాష్ట్రానికే మోడల్‌గా 'డోన్ నగరవనం'

కబ్జాలు, అక్రమాలు చేసేది టిడిపిలోనే

డోన్ తరహాలో రాష్ట్రమంతా 'ఆరోగ్యవనాలు'

మంత్రులు పెద్దిరెడ్డి, బుగ్గన, అంజాద్‌లు

**డోన్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** డోన్ ప్రాంతంలో గత అర్ధశతాబ్దపు కాలంగూ వేళ్లూనుకుపోయిన పాతతరం ముఠా రాజకీయాలను కాదని ఒక కొంగ్రొత్త రాజకీయం ప్రారంభమైందని మంత్రులు స్పష్టంచేసారు. రాయలసీమలోని అందులో ముఖ్యంగా ముఠాప్రాంతాల్లో ఒకటైన డోన్‌లో 'శాంతి రాజకీయాలకు' వైఎస్సార్సీ ప్రభుత్వం అంకురార్పణ గావించిందని అన్నారు. సాంప్రదాయ రాజకీయాలకు స్వస్తిచెప్పడంతో పాటు 'అభివృద్ధి- సంక్షేమం- ప్రశాంతత' అన్న నినాదంతో డోన్‌లో బుగ్గన నేతృత్వంలో విరజిల్లుతున్న శాంతిరాజకీయాలను రాష్ట్రమంతటికీ విస్తరించేలా కృషిచేద్దా మని అందుకు ఈ ప్రాంతమే ఒక మోడల్‌గా తీసుకుందామన్నారు. డోన్ పట్టణానికి సమీపం లోని పచ్చని కొండప్రాంతాలైన అడవుల్లో ఏర్పాటైన 'నగరవనం'ను ప్రారంభించేందుకు గనులు, అటవీశాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్థికశాఖామంత్రి బుగ్గన రాజారెడ్డి, డిప్యూటీ సిఎం అంజాద్ బాషా, ఎంఎల్‌సి ఇషాక్‌బాషా, జడ్పీ ఛైర్మన్ పాపిరెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ మదుసూదనరెడ్డి, జిల్లా కలెక్టర్ జిలానీ తదితర అధికార యంత్రాంగం సోమవారం డోన్‌కు కదలివచ్చింది. సుమారు రూ.5కోట్ల ఖర్చుతో ఏర్పాటైన నగరవనంను ప్రారంభించగా మరో రూ.2కోట్లతో నిర్మించదలచిన ఎన్విరాన్‌మెంట్ మరియు నేచర్ సెంటర్ భవనాలకు వారు శంకుస్థాపన చేసారు. అనంతరం మీట్ కార్పోరేషన్ ఛైర్మన్ శ్రీరాములు అధ్యక్షతన జరిగిన సభలో ≫11

# వ్యవస్థల్ని బలోపేతం చేస్తాం

**కులాన్ని నమ్ముకుని జనసేన రాజకీయం చేయదు**

**స్వాతంత్ర్య వేడుకల్లో జనసేన అధినేత పవన్ కల్యాణ్**


సోమవారం స్వాతంత్ర్య వేడుకల్లో జాతీయ జెండాకు అభివాదం చేస్తున్న పవన్

**అమరావతి, ఆగస్టు 15, ప్రభాతవార్త :** జనసేన పార్టీ ప్రజలందరినీ ఒకే వర్గంగా చూస్తుందని, కులాలను బట్టి విభజనలు ఉండవని, తమ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వ్యవస్థలను బలోపేతం చేస్తుందని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ అన్నారు. జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన దేశ స్వాతంత్ర్య అమృతోత్సవ వేడుకల్లో పాల్గొన్న పవన్ మాట్లాడుతూ సరిగ్గా 75 సంవత్సరాల క్రితం దేశం మొత్తం స్వతంత్ర్య దినోత్సవ సంబరాలు జరుపుకుంటే పక్క రాష్ట్రం తెలంగాణకు ఒక సంవత్సరం ఆలస్యంగా స్వతంత్ర్యం వచ్చిందన్నారు. నిజాం పాలనలో ఉన్న వాళ్లు పాకిస్థాన్ దేశంలో చేరాలా. ఇండియన్ యూనియన్‌లో ఉండాలా అన్నది నిర్ణయించుకోలేని పరిస్థితి ఎదురైందని చెప్పారు. ఒకవైపు నిజాం మద్దతు ఉన్న రజాకార్లు ఆడపడుచులతో నగ్నంగా బతుకమ్మ పండుగ చేయించిన దుర్బర కాలంలో గడపాల్సి వచ్చిందని ఆయన విచారం వ్యక్తం చేశారు. మూడు రోజులు తిరంగా ర్యాలీలు కాదు 365 రోజులు స్వాతంత్ర్య ఉద్యమం తాలూకు స్ఫూర్తిని గుర్తుపెట్టుకోవాలని, కడశ్వాస వరకు అదే స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఏదో పార్టీ పెట్టేశాం రాజకీయాల్లోకి వచ్చేశాం అన్న తేలిక భావం తనకు లేదని ఆయన అన్నారు. రాష్ట్ర విభజనకు మా సదర్ ఉత్సవాలను గుర్తించాలని తెలంగాణవాసులు బలంగా కోరుకున్నారని, ప్రాంతీయతను విస్మరిస్తే దేశం విచ్ఛిన్నమయ్యే ప్రమాదం ఉందని ఆయన చెప్పారు. ప్రస్తుతం చాలా మంది నాయకులు అవినీతిలో కూరుకుపోయి ఉన్నారని, అలాంటి అవినీతి నాయకులపై రాజీ లేని పోరాటాన్ని చేయాలన్న బలమైన కోరిక తనకు ఉందని ఆయన అన్నారు. విశాఖలో పరిశ్రమల కాలుష్యం, అక్వా కల్చర్ వల్ల డబ్బులు వస్తున్నాయి కాని నేలతల్లి కాలుష్యం బారిన పడుతోందని అన్నారు. రాజకీయ వాతావరణం కులాల పేరిట తిట్టుకోవడం సరైన పద్ధతి కాదని ఆయన విచారం వ్యక్తంచేశారు, గుండెల నిండా జాతీయ భావం, రాజ్యాంగ స్ఫూర్తిని నింపుకున్న ≫2


ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

## రోడ్డు ప్రమాదంలో
# నలుగురు మృతి

**గుంటూరు-చిలకలూరిపేట మార్గంలో దుర్ఘటన**

**గుంటూరు క్రైం, ఆగస్టు 15, ప్రభాతవార్త:** గుంటూరు శివారు 16వ నెంబరు జాతీయ రహదారిపై ప్రత్తిపాడు మండలం తుమ్మలపాలెం సమీపంలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రోడ్డుపై నిలిపిన లారీని వెనుక నుంచి వస్తున్న కారు ఢీకొట్టింది. సంఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురిలో ముగ్గురు అక్కడే మృతి చెందారు.



ప్రథమ బహుమతి గెలుచుకున్న గ్రామ,వార్డు సచివాలయం శకటం



ద్వితీయ బహుమతి గెలుచుకున్న పాఠశాల విద్య, నాడు,నేడు శకటం



తృతీయ బహుమతి గెలుచుకున్న గృహనిర్మాణశాఖ శకటం

# రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ రంగాలపై ఆకట్టుకున్న అలంకృత శకటాలు

## గ్రామ, వార్డు సచివాలయం, మనబడి, నాడు,నేడు, గృహనిర్మాణం శకటాలకు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయబహుమతులు

**విజయవాడ, ఆగస్టు15, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ స్థానిక ఇందిరాగాంధీ నగర పాలక సంస్థ క్రీడా మైదానంలో 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రదర్శించిన అలంకృత శకటాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి,స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఇవి కొత్త శోభను తీసుకుని వచ్చాయి. వ్యవసాయం, నవరత్నాలు ద్వారా అన్ని వర్గాలకు సంక్షేమం, స్త్రీలకు వ్యతిరేకంగా జరిగే నేరాల నియంత్రణకు దిశ ద్వారా ప్రభుత్వం తీసుకున్న చర్యలు,రైతు భరోసా కేంద్రాలు, స్త్రీల సంక్షేమం కోసం చేపట్టిన పలు కార్యక్రమాలను శకటాలు ద్వారా వివరించారు, జగనన్న పచ్చతోరణ, విద్యాకానుక, అమ ఒడి, వైఎస్సార్ చేయూత, నాడు,నేడు, వైద్య రంగంలో సంస్కరణలు,నూతన విద్యావిధానం, గ్రామ, వార్డు సచివాలయం, మనబడి. నాడు, నేడు, గ్రహనిర్మాణం తదితరంశాలు కీలకంగా శకటాల ప్రదర్శన జరిగింది. నవరత్నాల పరిధిలో సంక్షేమ పథకాలు ఎలా పొందాలి వివరించారు. పారిశ్రామిక అభివృద్ధి, జగనన్నకాలనీలు,పేదలకు ఇళ్ళస్థలాలు, ఇళ్ల నిర్మాణం తదితరం పథకాలను శకటాలు చక్కగా విశదీకరించాయి, రాష్ట్ర ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా చేపట్టిన ప్రగతిని, వివిధ సంక్షేమ కార్యక్రమాలను కళ్ళకు కట్టినట్లుగా వివరించేందుకు మొత్తం 15 శకటాలను ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ప్రదర్శించబడ్డాయి కమీషనరు టి.విజయకుమార్‌రెడ్డి, జాయింట్ డైరెక్టరులు టి,కస్తూరిబాయ్, కిరణ్‌కుమార్ వారి సిబ్బంది పర్యవేక్షించారు,ఈ శకటాలను స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గమనించి,ఆయా శాఖల వారిని అభినందించారు.గ్రామ,వార్డు సచివాలయం, మనబడి, నాడు,నేడు, గ్రహనిర్మాణం శకటాలకు వరుసగా ప్రథమ,ద్వితీయ,తృతీయబహుమతులు లభించాయి. ఉత్తమ శకటాలుగా ఎంపికైన విజయవాడ ప్రెస్ క్లబ్బు అధ్యక్షులు నిమ్మరాజు చలపతి రావు, సమాచార శాఖ విశ్రాంత పీఆర్వో శీలం రమేష్, నగరపాలక సంస్థ విశ్రాంత డిఇ జెట్టి రామకృష్ణ శకటాల ఎంపికకు న్యాయ నిర్ణేతలు గా వ్యవహరించారు. పోటీలో ఉత్తమంగా నిలిచిన శకటాలకు సిఎం జగన్ అవార్డులను అందజేసారు.

## ప్రగతికోసం వికేంద్రీకరణ

≫ ముందుకు సాగుతున్నామన్నారు.వ్యవసాయరంగానికి 1.27లక్షకోట్లు వ్యయం చేస్తున్నామన్నారు. మూడేళ్లలో గ్రామ సచివాలయాల్లోగాని, ఇతర ప్రభుత్వరంగ సంస్థల్లోగాని భారీగా శాశ్వత ఉద్యోగాలను ఇచ్చామన్నారు.ఔట్‌సోర్సింగ్,కాంట్రాక్ట్ పద్ధతిలో భారీగా ఉద్యోగాలను అందించామన్నారు. పౌరసేవల్లో అనేక మార్పులు తెచ్చామన్నారు.ప్రతి నెలా ఒకటో తేదిన ఇంటి వద్దనే పెన్షన్ అందిస్తున్నామన్నారు.ప్రతి మండలానికి రెండు పీహెచ్‌సీలు తీసుకుని వచ్చామన్నారు.తమ ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ,బీసీ వర్గాలకు పాలన,ఆర్థిక స్వాలంబన,సామాజిక రంగాల్లో అండగా నిలుస్తున్నామన్నారు.తమ మంత్రి మండలిలో 72శాతం ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ,బీసీ వర్గాలకు ప్రాధాన్యతను ఇచ్చామన్నారు. రాష్ట్రంలో పరిపాలనా సౌలభ్యం కోసం జిల్లాల పునర్విభజన చేసి అనేక ఫలితాలను సాధిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా మూడేళ్ల పాలన సాగిందన్నారు. హక్కులు అందరికి సమానంగా ఉండాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. హకులు, వాటి అమలు మధ్య తేడాలను రూపుమాపాలని చర్యలు చేపట్టామన్నారు.రేపు అనేది ప్రతి ఒక్కరికి భవిష్యత్తుపై భరోసా ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రజలందరికి ఆయన స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.తన సుదీర్ఘపాదయాత్రలో ఎన్నో సమస్యలను గమనించానన్నారు.వివిధ వర్గాల ప్రజలు ఏంకోరుకుంటున్నారన్నది గమనించానన్నారు.మన రైతులు వారి రెక్కలకు మరింత బలం కావాలని కోరుకుంటున్నానన్నారు. అనేక కారణాలతో ఆర్థికంగా,సామాజికంగా వెనుకబడిన ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల వారు మంచి భవిష్యత్తు ఉండాలని, వారిలో ఆత్మవిశ్వాసం నింపాలని కోరుకున్నారన్నారు. న్యాయ బద్ధంగా రావాల్సిన వాటారావాలని కోరుకున్నారన్నారు. అక్కచెల్లెమ్మలు ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా మరింత అభివృద్ధిని కోరుకున్నారు. గత ప్రభుత్వ బకాయిలన్ని చిరునవ్వుతో మెసామన్నారు. స్వాతంత్ర్యం ప్రాణవాయువులాంటిదని మహాత్మాగాంధీ గాంధీజీ తెలిపారన్నారు. అది ముమ్మాటికి నిజమన్నారు. మన స్వేచ్ఛను, రాజ్యాంగం కల్పించిన హక్కులు కాపాడుకోవాలన్నారు. సామ్యవాదం, సమానత్వం,సమన్యాయం వంటివి కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం చేసి, రాజ్యాంగంలోని మొదటి పేజికే అర్థం లేకుండా,మనం ఏ సమాజాన్ని నిర్మిస్తున్నట్లు అంటూ ముఖ్యమంత్రి ఉద్వేగంతో మాట్లాడారు.అందుకే మనం అభివృద్ధిని కార్యచరణలోకి తీసుకుని వస్తున్నామన్నారు.రాజ్యాంగంలోని మొదటి పేజీలో రాసిన జస్టిస్, లిబర్టీ,ఈక్వాలిటి, ఫ్రెటర్నిటీ అనేపదాలకు నిర్వచనంగా తమ ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. 62శాతం ఉన్న రైతాంగానికి, 50శాతం ఉన్న అక్కచెల్లెమ్మలకు అండగా నిలిస్తే వారి జీవితాల్లో ఆర్థిక విప్లవాలు రాకపోయినా మంచిమార్పులు వస్తాయని నమ్మామన్నారు,ఆ దిశలోనే రైతు భరోసా, చేయూత, అమ్మఒడి, ఆసరా వంటి పథకాలు అమలు చేయాలని కంకణం కట్టుకుని కార్యచరణలో పెట్టామన్నారు. ఇంటింటి అవసరాలు,ఆనందాలు నిండాలనే దిశలో పాలన సాగిస్తున్నామన్నారు.పేదల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు లభించాలని సంక్షేమ పథకాలతో అడుగులు ముందుకు వేస్తున్న ప్రభుత్వం తమదన్నారు.ఆర్థిక ఇబ్బందులున్నా తట్టుకుంటూ సంక్షేమ విషయంలో ముందుకు సాగుతున్నామన్నారు. కేవలం 26నెలల పాలనలోనే వివిధ పథకాల ద్వారా దాదాపు రూ.90వేల కోట్లు ప్రజలకు నేరుగా అందించామని సీఎం జగన్ వివరించారు.చదువే నిజమైన ఆస్తి,సంపద అని నమ్మి విద్యా విధానంలో మార్పులు తీసుకుని వచ్చినట్లు తెలిపారు,ప్రతి పౌరుడు దేశభక్తి పెంచుకోవాలన్నారు.రాజ్యాంగం,చట్టప్రకారం నడుచుకుంటేనే అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు.సామాజిక ఆర్థిక భరోసాను రాజ్యాంగం కల్పించింది.ప్రజల కనీస అవసరాలు తీర్చాలన్న లక్ష్యంతో తమ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు.రైతు భరోసా, చేయూత,అమ్మఒడి,ఆసరా పథకాలు తీసుకొచ్చామన్నారు. నామినేడ్ పదవులు ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ మహిళలకు కేటాయించామన్నారు. రైతు భరోసా ద్వారా రైతులకు ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు.కులం,మతం,పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు చేస్తున్నామన్నారు. వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు. రూ.అయిదు లక్షలలోపు ఆదాయం వున్న అందరికి ఆరోగ్యశ్రీ వర్తింపజేసామన్నారు.నిత్యావసర వస్తువులు సెప్టెంబరు నుంచి డోర్‌డెలవరీ చేస్తామన్నారు.రాష్ట్ర నీటి ప్రయోజనాల విషయంలో రాజీపడం జరుగదన్నారు.ఉత్తరాంధ్ర సుజల స్రవంతి,పల్నాడు కరువు నివారణ పథకం,రాయలసీమ కరువు నివారణ ప్రాజెక్టులు త్వరలో ప్రారంభిస్తామన్నారు.ఈ సంవత్సరం ఆరు ప్రాధానప్రాజెక్టులు వంశధార ఫేజ్-2, వంశధార, నాగావళి అనుసంధానం చేస్తామన్నారు.వెలుగొండ ఫేజ్-1,అవుకు టన్నెల్-2,సంగం బ్యారేజీ,నెల్లూరు బ్యారేజ్‌లను త్వరలో పూర్తి చేస్తామన్నారు.పరిపాలనా వ్యవస్థలో పూర్తిగా మార్పులు తీసుకుని రావడం ద్వారా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకుని వెళ్తుతున్నామని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.కచ్చితంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంను ఏర్పాటు చేస్తామన్నారు. అనుహ్యంగా గ్రామీణ ప్రాంత స్వరూపం మారుతుందన్నారు.ప్రజల అవసరతలకు అనుగుణంగా అన్ని సేవలు,సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.పరిపాలనా వ్యవస్థను ప్రజల వద్దకే తీసుకుని వెళ్ళామన్నారు.ఏడాది తిరుగక ముందే దాదాపు నాలుగు లక్షల ఉద్యోగాలు కల్పించామన్నారు.గ్రామ సచివాలయాల్లో 500ల వరకు కీలక సేవలు అందుతున్నాయన్నారు.ఇక్కడ అన్ని రంగాలకు చెందిన సేవలు అందించే విధంగా సచివాలయాల ఉద్యోగులను ఏర్పాటు చేసామన్నారు.ప్రతి 50 ఇళ్లకు ఒక గ్రామ వాలంటీరును నియమించామన్నారు.ప్రతి చివరి లబ్దిదారుడికి న్యాయం జరిగే విధంగా విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు.రాష్ట్రంలో ఎవ్వరికి అన్యాయం జరుగకూడదనే ఉద్దేశంతో సోషల్ ఆడిట్‌నే ఏర్పాటు చేసామన్నారు.ఏ సంక్షేమ పథకంమైనా ఆ పరిధిలోకి వచ్చే లబ్దిదారుల జాబితాను గ్రామ సచివాలయాల్లో ప్రదర్శిస్తున్నామన్నారు.తద్వారా సామాజిక తనిఖీకి అవకాశం కల్పిస్తున్నామన్నారు. అర్హత ఉండి ఈ సంక్షేమపథకం ప్రయోజనం లభించలేదనే వారు లేకుండా ఈ ప్రక్రియ ద్వారా అవకాశం కల్పిస్తున్నామన్నారు. రాష్ట్ర స్థాయిలో పరిపాలనా వికేంద్రీకరణ చేపడతామంటూ మూడు రాజధానుల విషయాన్ని ఆయన పరోక్షంగా గుర్తు చేసారు.మహాత్ముని బాటలో సాగిన స్వాతంత్రపోరాట స్పూర్తిదాయకమన్నారు.స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన అమరుడు అల్లూరి చిరస్మరణీయులన్నారు.తెల్లవారి తుపాకులకు గుండెను ఎక్కుపెట్టిన టంగూరి ప్రకాశం పంతులు,సేవలు మరవలేని వన్నారు.భారత్ ఏర్పడిన కొత్తలో ఆహర కొరతను ఎదుర్కొందన్నారు.ఇప్పుడు వాటిని అధిగమించి 150 దేశాలకు ఆహర ధాన్యాలు అందిస్తోందన్నారు. స్వాతంత్ర్యం నాటికి 18శాతం సాగుభూమికి నీరందితే ఇప్పుడు 49 శాతం సాగుభూమికి నీరందుతుందన్నారు.రాష్ట్రంలో గత మూడేళ్ళలో సమగ్ర,సమ్మిళిత అభివృద్ధిని సాధించిందన్నారు.ఈ జాతీయ ఉత్సవాల్లో అగ్నిమాపకదళ సిబ్బంది వంద అడుగులు ఎత్తున జాతీయ పతాకాన్ని ఎగురవేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.సాయుధ దళాల విన్యాసాలు,విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేకంగా అలకరించిన వాహనంలో జాతీయ పతాక ఉత్సవాలు జరిగిన ఇందిరాగాంధీ క్రీడా మైదానంలో సిఎం జగన్ పర్యటించి ప్రజలను ఉత్తేజ పరిచారు.

## భరతం పడతా

≫ యోధులు కన్న కలలు సాకారం చేసినట్లవుతుందని అన్నారు. వలసవాదుల పాలన విధానాల నుంచి మారాలని, భారతీయ వైభవాన్ని ప్రాభవాన్ని ముందుకు తీసుకువెళ్లాలన్నారు. మన సమైక్యతను చాటిచెప్పాలని, పౌరుల బాధ్యతలను గుర్తించి నిజాయితీతో పనిచేసేందుకు ముందుకురావాలని అన్నారు. ప్రధాని, ముఖ్యమంత్రులుసైతం దేశం యావత్తు ఈదిశగాముందుకువెళ్లాల్సి ఉందన్నారు. భిన్నత్వంలో ఏకత్వం కోరుకునే భారత్‌లో అన్ని భాషలకు సముచిత గౌరవం ఉంటుందన్నారు. కొత్త జాతీయ విద్యావిధానంతో విద్యావ్యవస్థను మరింత ముందుకు తీసుకెళుతున్నట్లు మోడీ ప్రకటించారు. మోడీ తన ప్రసంగంలో అత్యధికభాగాన్ని అవినీతి నిర్మూలనకే కేటాయించారు. కొందరు పెద్దమనుషులు తమ అక్రమ సంపాదన దాచుకోడానికి భారత్‌లో వారికి చోటు లభించడంలేదని, అదే విధంగా కొందరు సామాన్యప్రజలకు సైతం నివసించేందుకు నిలువనీడలేదని అన్నారు. లెక్కలుతేలని అవినీతిధనాన్ని మొత్తం వెలికితీస్తామని చెప్పారు. అంతేకాకుండా కొన్ని విపక్ష పార్టీలకు చెందిన నాయకులనుంచి స్వాధీనంచేసుకున్న నల్లధనం వివరాలను కూడా ఈసందర్భంగా ప్రస్తావించారు. దేశాన్ని అవినీతి చీడపురుగులా పట్టిపీడిస్తోందని పూర్తిస్థాయిలో నిర్మూలనకు పనిచేయాలన్నారు. ఎవరైతే దేశాన్ని లూటీచేసారో వారంతా తిరిగి ఇచ్చేయాలన్నారు. అవినీతిలో భాగస్వాములయిన విపక్ష నేతలను ఆపార్టీలు వెనకేసుకురావడాన్ని మోడీ తీవ్రంగావిమర్శించారు. అవినీతిపట్ల ద్వేషం పెరిగితే తప్ప వ్యవస్థలో ఈ అవినీతి నిర్మూలించలేమని సామాజిక బలహీనతలన్నింటినీ పక్కనపెట్టాలని ఆయన సూచించారు. విపక్ష పార్టీల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఇటీవల దర్యాప్తుసంస్థలు కొందరునేతలను ప్రశ్నిస్తే అది తప్పనట్లుగా ఆందోళనలు నిర్వహించారని పేర్కొన్నారు. వంశపారంపర్య పాలన, బంధుప్రీతికి తావులేదని రాజకీయాల్లో వారి మనుగడ అనేది అన్ని విభాగాల్లోను వేళ్లానుకున్నదనిఇలాంటి వ్యవస్థలను మార్చాల్సిన అవసరం ఉందన్నారు. ఈ బంధుప్రీతికారణంగానే భారత్‌లోప్రతిభకు అడ్డంకులు ఎదురవుతున్నాయని, అందువల్లనే అవినీతికూడా మరింతపెచ్చరిల్లేందుకు అవకాశం కలిగిందన్నారు. ఈ సామాజిక చీడను నిర్మూలిచేందుకు ప్రజలు నడుం బిగించాలన్నారు.

దేశ సార్వభౌమత్వానికి వంశపారంపర్య పాలన అత్యంత విఘాతం తెస్తుందని, కుటుంబసంక్షేమానికే ప్రాధాన్యతనిచ్చే వంశపారంపర్య పాలన దేశ సంక్షేమంపై శ్రద్ధచూపించదని అన్నారు. గడచిన 75 ఏళ్లలో మేడిన్‌ఇండియా తుపాకీని 21మంది గౌరవ వందనానికి వినియోగించామని ఇదొక గర్వకారణంగా నిలుస్తుందన్నారు. భారత్ లో రానున్న దశాబ్దం టెకేడ్ (సాంకేతిక దశాబ్దం)గా నిలుస్తుందని, 5జి తరంగాల సేవలు, సెమికండక్టర్ ఉత్పత్తి, గ్రామాల్లో ఆప్టికల్‌ఫైబర్‌కేబుల్ వంటివి డిజిటల్ ఇండియా విప్లవానికి బాటలువేసినట్లు తెలిపారు. డిజిటిల్ ఇండియా విజయవంతం కావడానికి రెండు,మూడోశ్రేణి నగరాల్లో వస్తున్న స్టార్టప్‌లే కీలకమన్నారు.

### వారం - వర్జ్యం

**16-8-2022 మంగళవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి ఆశ్లేష
పంచమి రా.11-45; రేవతి రా.1-22
వర్జ్యం మ.1-22 ల 2-58
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36



జాతీయ పతాకానికి అభివాదం చేస్తున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ మిశ్రా

## హైకోర్టులో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**విజయవాడ,ఆగస్టు15,ప్రభాతవార్తప్రతినిధి:** హైకోర్టు ఆవరణలో సోమవారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి.హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి హజరయ్యారు,జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 75 సుదీర్ఘకాలంలో స్వేచ్ఛా భారతం అనేక విజయాలు సాధించిందన్నారు. భారత రాజ్యాంగం భారతస్వాతంత్ర్యానికి ప్రతీకగా నిలిచిందన్నారు. రాజ్యాంగంలో వివిధ నిబంధనలు, ప్రాథమిక హక్కులు మన ప్రజా స్వామ్య వ్యవస్థ మనుగడకు ఆధారంగా నిలిచాయన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో మన న్యాయ వ్యవస్థ నుండి అనేక మంది తమ వంతు పాత్రను పోషించారన్నారు.హైకోర్టు అడ్వకేట్ జనరల్ ఎన్.శ్రీరామ్,బార్ కౌన్సిల్ అధ్యక్షులు ఘంటా రామారావు తదితరులు ఈ కార్యక్రమంలో ప్రసంగించారు.

## వ్యవస్థల్ని బలోపేతం చేస్తాం

≫ వాడిగా తాను ఏ కుల, మత, ప్రాంతాలకు అతీతంగా పెరిగానని చెప్పారు. ఒక కులాన్ని వర్గ శత్రువుగా ప్రకటించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి అన్న మాటల ప్రకారం నిజంగా తాను ఒక కులానికి చెందిన వాడినైతే ఆ కులం మొత్తం తనకు ఓట్లు వేసి ఉండాలని అన్నారు. ఒక కులాన్ని దృష్టిలో ఉంచుకుని పనిచేస్తే ఆ కులానికి కూడా అన్యాయం చేసిన వారం అవుతామన్న విషయాన్ని గ్రహించాలని ఆయన హితవు పలికారు. వైసీపీ నాయకులు జనసేనను ఒక కులానికి అంటగట్టాలనుకుంటే తప్పు చేసినట్లే అవుతుందని ఆయన హెచ్చరించారు. అభివృద్ధి అంటే ఒక కులానికి, ఒక వర్గానికి అన్న చందంగా ఉండకూడదని, ఇలాంటి ఆలోచనల వల్ల ఆయా ప్రాంతాలు, రాష్ట్రాలు సమగ్ర అభివృద్ధిని సాధించే అవకాశం ఉండదని ఆయన అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య అధికంగా ఉందని, ప్రజలకు సత్వర, సరైన సహాయం పోలీసుల నుంచి అందడం లేదని ఆయన విచారం వ్యక్తం చేశారు. 2003లో తాను నటించిన జానీ చిత్రంలో రావోయి మా కంట్రీకి మంచి లైఫున్నది తినడానికి బ్రౌన్ షుగరుంది, తాగడానికి సర్కారు సారా ఉన్నది అన్న పాటలో కంట్రీ అన్న పదాన్ని సెన్సార్ వాళ్లు ఒప్పుకోలేదని ఆయన అన్నారరు. అయితే ఈరోజు మా రాష్ట్రానికి అనొచ్చానని సెన్సార్ వారిని అడిగేవాడినని చెప్పారు. ఈ రాష్ట్రంలో తాగడానికి గంజాయి, ప్రభుత్వ వైన్ షాపులు ఉన్నాయని పెట్టే అవకాశం ఉందా అని అడిగేవాడినని చెప్పారు. వాళ్ల దగ్గర వేల కోట్లు, సిమెంట్ ఫ్యాక్టరీలు ఉండొచ్చు, మనం మానరతం 8 జీపులు కొంటే డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందని ప్రశ్నిస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. 25కోట్లు పన్ను కొట్టేవాడికి కోటిన్నర రుణం తీసుకుని 8 కార్లు కొనకూడదా అని ఆయన విచారం వ్యక్తం చేశారు. పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ డంపింగ్ యార్డు కోసం స్థలం ఇస్తే స్థానిక ఎమ్మెల్యే రాత్రికి రాత్రి ఆయన్ను బదిలీ చేయించారని విచారం వ్యక్తం చేశారు. భీమ్లానాయక్ సినిమాను ఆపడానికి చిన్న స్థాయి రెవెన్యూ అధికారి నుంచి చీఫ్ సెక్రటరీ వరకు పనిచేశారని అన్నారు. జనసేన పార్టీ అధికారంలోకి వస్తే ఇలాంటి వ్యవస్థలను సక్రమ విధుల నిర్వహణకు ఉపయోగపడేలా చేస్తానని అన్నారు. అన్ని వ్యవస్థలను బలోపేతం చేసి సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

## జగన్, చంద్రబాబు

≫ మండలి చైర్మన్ మోసెస్‌రాజు,వైకాంగ్రెస్ ఎంఎల్‌ఏలు వెల్లంపల్లి శ్రీనివాస్,కైల అనిల్ కుమార్,మల్లాది విష్ణు, శాసనమండలి సభ్యుడు మొండితోక అరుణ్‌కుమార్, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి.మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ, సిఎస్ సమీర్ శర్మ, డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి సమాచారశాఖ కమీషనర్ టి.విజయ కుమార్‌రెడ్డి, హైకోర్టు న్యాయమూర్తులు పలువురు అధికార,అనాధికార ప్రతినిధులు, కవులు, పాత్రికేయులు హజరయ్యారు. ఈ కార్యక్రమం ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగింది.ఈ కార్యక్రమానికి విపక్షనేత చంద్రబాబు హజరైన సమావేశ ప్రాంగణంలో అచ్చెన్ననాయుడు, ఎంపి కేశినేని నానితో కలిసి ప్రత్యేకంగా కూర్చున్నారు. సిఎం జగన్ దంపతులను, చీఫ్ జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రాలతో కొద్ది సేపు ముచ్చటించిన తరువాత గవర్నర్ తేనీటి విందుకు హజరైన ప్రతి ఒక్కరిని దగ్గరకువచ్చి పలుకరించారు. చంద్రబాబును గవర్నర్ హరిచందన్ విష్‌చేసారు.

అనంతరం సిఎం జగన్, చీఫ్ జస్టిస్ ప్రశాంత్ కుమార్ దంపతులతో కలిసి విందుకు ఉపక్రమించారు. జాతీయ గేయాలాపనతో ఆరంభమైన ఎట్‌హోమ్ కార్యక్రమం జాతీయ గీతాలాపన తోనే ముగిసింది.

ఎట్ హోమ్‌లో సిఎం జగన్, విపక్షనేతలు పరస్పరం పలుకరించుకుంటారని భావించారు. సిఎం జగన్ గవర్నర్‌తో ఉంటే. చంద్రబాబు ఒక పక్కకు కూర్చున్నారు. కార్యక్రమానికి జనసేన నేత పవన్ కల్యాణ్ వస్తారని పలువురు భావించారు. అయితే ఆయన రాలేదు.



డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డికి రాష్ట్రపతి ఉత్తమ పోలీసు సేవా పతకం అందజేస్తున్న సిఎం జగన్

## డిజిపికి రాష్ట్రపతి ఉత్తమ పోలీసు సేవా పతకం

**విజయవాడ,ఆగస్టు15,ప్రభాతవార్తప్రతినిధి:** డిజిపి కెవి రాజేంద్రనాథరెడ్డికి రాష్ట్రపతి ఉత్తమ పోలీస్ సేవా పతకం (ప్రెసిడెంట్స్ పోలీసు మెడల్) లభించింది. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడకల వేళ కేంద్ర హోం శాఖ ఈ అవార్డును ప్రకటించింది విధి నిర్వాహణలో ఉత్తమసేవలు అందించినందుకుగాను రాజేంద్రనాథ్‌రెడ్డికి ఈ పురస్కారం దక్కింది.విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవాల్లో,ఈ పత కాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చేతుల రాజేంద్రనాద్‌రెడ్డి అందుకున్నారు. ఎడిషినల్ డీజీ రవిశంకర్ అయ్యానార్, కుమార్ విశ్వజిత్,రిటైర్డ్ ఏఎస్పీ ప్రస్తుత ఓఎస్‌డి నల్లమిల్లి వెంకటరెడ్డికి ఇదే కార్యక్రమంలో సీఎం జగన్ ఇండియన్ పోలీసు మెడల్ అందుకున్నారు.పోలీసు అధికారులతో పాటు జాతీయ స్దాయిలో ప్రతిబ కన్పరిచిన పోలీసు విభాగాలకు.ఆయా శాఖల్లో ప్రతిభ చూపిన అధికారులకు,10వ తరగతిలో నూటికి 100శాతం ఫలితాల సాధించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, వైద్య ఆరోగ్య అధికారులకు సిఎం జగన్ అవార్డులు అందజేసారు.

## క్షమాభిక్ష

≫కారణంగా ఆమె విడుదల కాలేదన్నారు. రాజమండ్రి సెంట్రల్‌జైల్ నుంచి 48 మంది రాజమండ్రి మహిళా ఖైదీల ప్రత్యేక జైల్ నుండి 11 మంది, నెల్లూరి సెంట్రల్ జైల్ నుంచి 25 మంది, ఒంగోలు జిల్లా జైల్ నుంచి ఆరుగురు, కడప సెంట్రల్ జైల్ నుంచి 31 మంది, అనంతపురం ఖైదీల వ్యవసాయ కాలనీ నుంచి 15 మంది, కడప మహిళా ఖైదీల ప్రత్యేక జైలు నుంచి ఇద్దరు, పానుగొండ సబ్ జైల్ నుంచి ఇద్దరు, ధర్మవరం సబ్ జైలు నుంచి ఇద్దరు విడుదలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

### వార్తాఫలం

**మేషం:** నూతన వస్త్రాభరణాలు కొనుగోలు. పెట్టుబడులు లాభిస్తాయి. వాహన యోగం.

**వృషభం:** వృధా ఖర్చులుంటాయి. క్రయ-విక్రయాలు సామాన్యంగా ఉంటాయి.

**మిథునం:** విద్యార్థులకు సానుకూలం. చిరకాల కోరిక నెరవేరుతుంది.

**కర్కాటకం:** విశేష వస్తువులు సమకూర్చుకుంటారు. చర్చలు వాయిదా.

**సింహం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.

**కన్య:** ఆరోగ్య సలహాలు పాటించండి. శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు.

**తుల:** సంతానాభివృద్ధి ఆనందం కలిగిస్తుంది. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**వృశ్చికం:** దేవాలయాలు సందర్శిస్తారు. స్త్రీలకు సానుకూలంగా ఉంటుంది.

**ధనుస్సు:** వ్యవసాయదారులకు సామాన్యం. శుభ వార్తలు వింటారు. గృహ యోగం.

**మకరం:** ముఖ్య నిర్ణయాలు అమలు. సాహిత్య సభలకు హాజరవుతారు.

**కుంభం:** రోజంతా ఉత్సాహంగా గడుస్తుంది. మొండి బకాయిలు వసూలు.

**మీనం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఆర్టీసీ హౌస్‌లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

## ఎందరో మహనీయుల పోరాటాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం

### ప్రయాణికులకు మెరుగైన సేవలందించడమే లక్ష్యం

### మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం

### ఆర్టీసీ ఛైర్మన్ ఏ.మల్లికార్జునరెడ్డి, ఎండి ద్వారకా తిరుమలరావు

**సచివాలయం. ఆగస్టు 15. ప్రభాతవార్త:** ఆర్టీసీ ప్రధాన కార్యాలయం, ఆర్టీసీ హౌస్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ ఛైర్మన్ ఏ.మల్లికార్జునరెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసి జాతీయ జెండాను ఎగురవేశారు. సంస్ద ఎం.డి.ద్వారకా తిరుమలరావు హార్దిక స్వాగతం పలికారు. అనంతరం ఆర్టీసీ భద్రతా సిబ్బంది ఏర్పాటు చేసిన మార్చ్ ఫాస్ట్‌లో సంస్ద ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ మహాత్మాగాంధీ, జవహర్ లాల్ నెహ్రు, సుభాష్ చంద్రబోస్, సర్దార్ వల్లభాయ్ పటేల్, భగత్‌సింగ్, లాల్ బహదూర్ శాస్త్రీ, బాల గంగాధర్ తిలక్, లాల లజపతి రాయ్, పింగళి వెంకయ్య, చంద్రశేఖర్ అజాద్, ఝాన్సీ లక్ష్మీభాయి, సరోజినీ దేవి, అల్లూరి సీతారామరాజు, టంగుటూరి ప్రకాశం పంతులు, అంబేద్కర్ ఇలా ఎందరో మహనీయుల పోరాటాలఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. భారతదేశం స్వాతంత్ర్య పాలన సాగిస్తూ ఇప్పటికి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని, ఎంతో అభివృద్దిని సాధించి, ప్రపంచ దేశాలన్నిటికీ గర్వ కారణంగా, మార్గదర్శకంగా నిలిచి అన్ని రంగాల్లో దినదినాభివృద్ధి సాధించిందన్నారు. ఈ క్రమంలో రవాణా రంగంలో కూడా ఎన్నో సంస్కరణలు, మార్పులతో ప్రతి రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్ద ప్రజలకు నిరంతరం సేవలందిస్తూ ప్రగతి పథంలో దూసుకెళ్తూ ఎన్నో రికార్డులను సృష్టించి ఆదర్శప్రాయమైన సంస్థగా నిలుస్తుందన్నారు. ఏపిఎస్ ఆర్టీసీ బస్సులు ప్రతి రోజు 37.17 లక్షల కిలోమీటర్లు ప్రయాణించి సుమారు 40 లక్షల మంది ప్రయాణికులను వారి గమ్యస్ధానాలకు సురక్షితంగాచేరుస్తూ ప్రజలమన్ననలు పొందుతుందన్నారు.

మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకో వడంలో ఆర్టీసీ ఎప్పుడూ ముందుంటుందన్నారు. అందులో భాగంగానే ఎక్కడి నుండి ఎక్కడికైనా 60 రోజుల ముందు నుంచే రిజర్వేషన్‌కల్పిండం, బస్సు ఎక్కడ ఉందో తెలుసుకునే విధంగా బస్సు ట్రాకింగ్ సిస్టం, జిపిఆర్ఎస్ లాంటి ఎన్నో విధానాలను ఆర్టీసీ విజయవంతంగా ప్రవేశపెట్టిందన్నారు. ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా బస్సులు ప్రవేశ పెట్టడం, బస్టాండ్లను ఆధునీకరించడం, ప్రత్యేక పండుగల సమయంలోప్రయాణికుల రద్దీని క్రమబద్దీకరించడంకోసం స్పెషల్ బస్సులు ఏర్పాటు చేయడం, విద్యార్దులు, మహిళల కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దేశంలోనే ఏపిఎస్ ఆర్టీసీని ప్రధమ స్ధానంలో నిలిపేందుకు జనవరి 1, 2020 నుంచి ఆర్టీసీ ఉద్యోగులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించడమే కాకుండా, ఆర్టీసీ నష్టాలను ప్రభుత్వమే తన బాధ్యతగా మోస్తున్నదని, జీత భత్యాలను కూడా ఖజానా నుంచే అందిస్తున్న సీఎం జగన్‌మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలుతెలిపారు. ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సు 62 సంత్సరాలకు పెంచడం జరిగిందన్నారు. ప్రయాణి కులకు మెరుగైన సేవలు అందిస్తూ, ఆర్టీసీని లాభాల్లోకి వచ్చేలా అధికారులు, సిబ్బంది కలిసికట్టుగా కృషి చేయాలనికోరారు. సంస్ధకు సేవలందించిన ఉద్యోగులకు, అధికారులకు ఆర్టీసీ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి, ఎండి ద్వారకా తిరుమల రావు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్ద ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు ఏ.కోటేశ్వరరావు (అడ్మిన్), కే.ఎస్.బ్రహ్మానందరెడ్డి (అపరేషన్),పి.కృష్ణమోహన్ (ఇంజనీరింగ్) ఏఫ్.ఏ., రాఘవరెడి, విజయవాడ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిడుగు వెంకటేశ్వరరావు, సిటిఎం నాగేంద్ర ప్రసాద్, కృష్ణా జిల్లా డిపిటిఓ ఎం.వై. దానం, సిపిఎం స్వరూపానందరెడ్డి, విజిలెన్స్ ఏ.డి.శోభా మంజరి, ఆర్టీసీ ఉన్నతాధికారులు, వివిధ అసోసియేషన్ల ప్రతినిధులు, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సచివాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ

# సచివాలయంలో జాతీయ జెండాను ఎగరేసిన సిఎస్ డాక్టర్ సమీర్ శర్మ

**సచివాలయం, ఆగష్టు 15, ప్రభాతవార్త :** భారత స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకొని సోమవారం అమరావతి సచివాలయం మొదటి బ్లాకు వద్ద జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమీర్ శర్మ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయజెండాను ఎగరేశారు.ముందుగా ఎస్‌పిఎఫ్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించిన తర్వాత జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించరు.అనంతరం మువ్వన్నెల జాతీయ జెండాను ఎగురువేశారు. అనం తరం సిఎస్ డాక్టర్ సమీర్ శర్మ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ముందుగా వివిధఅధికారులు సిబ్బంది వారి కుటుంబ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్రానికి దేశానికి వివిధ విదానాలు రూపకల్పనలతో చిన్న ఉద్యోగుల కృషి ఎంతో ఉంటుందని అన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర ఐటి శాఖ కార్యదర్శి సౌరవ్ గౌర్,ఈఓ టు సిఎస్ అపరాజిత శనీశ్వర్,సచివాలయం సీఎస్ఓ కృష్ణమూర్తి,సచివాలయ డిప్యూటీ సెక్రటరీ రామ సుబ్బయ్య,సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, సచివాలయ అధికారులు సిబ్బంది ఎస్‌పిఎఫ్ పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం చిన్నారులకు, ఇతర ఉద్యో గులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

# భవిష్యత్ భారత పౌరులుగా ఎదగండి

## టిటిడి ఆజాది కా అమృత్ మహోత్సవ్ ర్యాలీ

**తిరుమల,ఆగస్టు 15ప్రభాతవార్త ప్రతినిధి:** స్వాతంత్ర్యభారతావని 75 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా సోమవారం తిరుపతిలో టిటిడి విద్యాసంస్థల విద్యార్థులు, ఉద్యోగులు, అదికారులతో కలసి "అజాది కా అమృత్ మహోత్సవ్"భారీ ర్యాలీ నిర్వహించారు. టిటిడి పరిపాలన భవనంనుంచి మహతి ఆడిటోరియం వరకు సాగింది. మహతి కళాక్షేత్రంలో 75మంది స్వాతంత్ర్యసమరయోధుల జీవిత చరిత్రలతో కూడిన 42నిమిషాల ఆడియో వీడియో ప్రదర్శించారు. దీనికి టిటిడి విద్యాసంస్థల విద్యార్థుల నుంచి అనూహ్యస్పందన లభించింది. శ్రీవేంకటేశ్వరస్వామి అనుగ్రహంతో టిటిడి విద్యాసంస్థల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు తమ కెరీర్‌ను ఇతరులకంటే ఉన్నతంగా రూపొందించుకోవాలన్నారు. ఈ సువర్ణవకాశాన్ని సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణ, అంకితభావంతో బాధ్యతా యుతమైన పౌరులుగా ఎదగడం ప్రతి విద్యార్థి బాధ్యత అన్నారు. అజాది కా అమృత్ మహోత్సవ్ ఉత్సవాలకు తగిన విధంగా రెండురోజుల్లో ఆకర్షణీయంగా వీడియోను సిద్దంచేసినందుకు ఎస్వీబిసి సిఇఓ షణ్ముఖకుమార్,సిఎఓ శేషశైలేంద్రను ఇఓ ధర్మారెడ్డి సన్మానించారు.

# గోఆధారిత వ్యవసాయంతో మానవాళికి రక్షణ

### కోటిరూపాయలు విరాళమిస్తే ఉదయాస్తమానసేవ

### 1130 ఆలయాల నిర్మాణం, జీర్ణోద్ధరణ పనులు

### స్వాతంత్ర్య వేడుకల్లో టిటిడి ఇఓ ధర్మారెడ్డి



**తిరుపతి,ఆగస్టు 15ప్రభాతవార్తప్రతినిధి:** రసాయన ఎరువులు, పురుగు మందులతో పండిస్తున్న పంటలు విషతుల్యంగా మారుతూ మానవాళి క్యాన్సర్ వంటి భయంకరమైన వ్యాధులకు గురవుతున్నారని, ప్రపంచాన్ని ఈ సమస్య నుంచి కాపాడటానికి గో ఆధారిత వ్యవసాయం దిశగా అడుగులు వేయాలని రైతులకు టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. గో ఆధారిత వ్యవసాయాన్ని ప్రోత్సహించి, ఈ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర చెల్లించి కొనుగోలు చేయడానికి టిటిడి కార్యాచరణ అమలుచేస్తోందని చెప్పారు. తిరుమలలో విపరీతమైన భక్తులరద్దీ కొనసాగుతున్నా సామాన్యభక్తులకు సంతృప్తికర దర్శనం చేయించేలా ఉద్యోగులు, సిబ్బంది సేవలందించడం అభినందనీయమన్నారు. సోమవారం ఉదయం 75వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో టిటిడి జెఇఓ వీరబ్రహ్మం, సదాభార్గవి, సివిఎస్ఓ నరసింహకిశోర్, అడిషనల్ సివిఎస్ఓ శివకుమార్‌రెడ్డి, విజిఓ మనోహర్,వివిధ విభాగాధిపతులతో కలసి ఇఓ ధర్మారెడ్డి మూడురంగుల జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కరోనా వైరస్‌ను నిర్మూలించి ప్రపంచ ప్రజలందరికీ ఆరోగ్యం ప్రసాదించాలని శ్రీవారిని ప్రార్థిస్తూ లోకకల్యాణం కోసం రెండున్నరేళ్లుగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ధర్మప్రచారంలో భాగంగా తెలుగురాష్ట్రాల్లో శ్రీవాణి ట్రస్ట్‌ద్వారా ఎస్‌సి,ఎస్‌టి, బిసి, మత్స్యకార కాలనీల్లో 502 ఆలయాలు నిర్మించామని, రెండో విడతగా 1130 ఆలయాల నిర్మాణం, అభివృద్ధి, జీర్ణోద్ధారణ పనులు జరుగుతున్నాయని ఇఓ తెలిపారు. శ్రీవారి ఆలయంలో నిత్యం అవసరమైన పాలకు 130 దేశవాళీ ఆవులను సేకరించి పాలు సమీకరిస్తున్నామని తెలిపారు. పురాణ, ఇతిహాసాల్లోని సారాంశాన్ని ప్రతి ఒక్కరికీ తెలియజేయాలని సదుద్దేశ్యంతో శ్రీమద్రామాయణంలోని సుందరకాండను పూర్తిచేసి బాలకాండ ప్రారంభించామన్నారు. 2023 సంవత్సరానికి సంబంధించి 8రకాల క్యాలండర్లు,డైరీలు మొత్తం 33లక్షల ప్రతులు ముద్రించాలని నిర్ణయించామన్నారు.

ఆయుర్వేదాన్ని బలోపేతం చేసేందుకు టిటిడి ఆయుర్వేద ఫార్మశీలో మరో 100 రకాల ఉత్పత్తులకు ఆయుష్‌మంత్రిత్వశాఖ నుంచి అనుమతితీసుకునే ఏర్పాట్లు చేస్తున్నామని ఇఓ తెలిపారు. చిన్నపిల్లలకు పుట్టుకతో వచ్చే గుండె జబ్బుల శస్త్రచిక్సితలు 500 వరకు ఉచితంగా చేశామని, పేదకుటుంబాల వారికి ఈ ఆస్పత్రి ఆసరాగా వుందని,ఇందుకు ఉదయాస్తమనసేవను ప్రారంభించి కోటి రూపాయలు విరాళమిచ్చిన దాతలకు ఈ టిక్కెట్ల ద్వారా విరాళాలు సేకరిస్తున్నామన్నారు. తిరుమలలో తరిగొండ వెంగమాంబ బృందావనం వద్ద రాంకీ సంస్థతో 5కోట్ల రూపాయలతో ఆరాధన కేంద్రం నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు ఇఓ తెలిపారు.శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో యావత్తు ప్రపంచానికి ఆరోగ్యం, శాంతిసౌభాగ్యాలు ప్రసాదించాలని ఇఓ ధర్మారెడ్డి ఆకాంక్షించారు.

# గగన్‌యాన్‌కి ముందు ఇంకా నాలుగు పరీక్షలు

## షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్



శ్రీహరికోటలో మాట్లాడుతున్న షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 15 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గగన్‌యాన్ ప్రయోగానికి ముందు ఇంకా నాలుగు పరీక్షలు అధిగమించాల్సి ఉందని షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ తెలిపారు. 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం షార్‌లో ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మానవ సహిత గగన్‌యాన్ ప్రయోగానికి ముందు మొత్తం 9 పరీక్షలు నిర్వహించాల్సి ఉండగా, అందులో ఇప్పటికి ఐదింటిని విజయవంతంగా జరిపామన్నారు. మరో నాలుగు పరీక్షల అనంతరం గగన్‌యాన్‌కు సంబంధించిన ఖచ్చితమైన తేదీ, వివరాలు అందుతాయని తెలిపారు. ఇటీవల శ్రీహరికోట నుంచి చేపట్టిన బుల్లి రాకెట్ ఎస్ఎస్ఎల్‌వీ డీ-1లో తలెత్తిన పొరపాట్లు సరి చేసుకుంటున్నామని, త్వరలోనే రెండవ ఎస్ఎస్ఎల్‌వీ ప్రయోగం ఉంటుందన్నారు. బహుశా వచ్చే నవంబర్‌లో స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ డీ-2 ప్రయోగాన్ని నిర్వహించే అవకాశం ఉన్నట్లు రాజరాజన్ చెప్పారు. చంద్రయాన్-3 ప్రయోగాన్ని జీఎస్ఎల్‌వీ మార్క్-3 రాకెట్ ద్వారా వచ్చే ఏడాది జనవరి లేదా ఫిబ్రవరిలో శ్రీహరికోట నుంచి చేపడతామని ఆయన చెప్పారు. ఆదిత్య ఎల్-1 ఉపగ్రహాన్ని సూర్యగ్రహ పరిశోధనల కోసం పీఎస్ఎల్‌వీ రాకెట్ ద్వారానే వచ్చే ఏడాది ప్రథమార్థంలో జరిపే అవకాశం ఉన్నట్లు చెప్పారు. గతంలో నిలిచిపోయిన జీఎస్ఎల్‌వీ ఎఫ్12 రాకెట్‌ను కూడా క్రయోజనిక్ ఇంజన్ దశలో సరిచేసి మళ్లీ ప్రయోగిస్తామన్నారు.

మొత్తంమీద రాబోయే నాలుగు నెలల్లో శ్రీహరికోట నుంచి ఖచ్చితంగా రెండు పీఎస్ఎల్‌వీ రాకెట్లు, ఒక ఎస్ఎస్ఎల్‌వీ, అన్నీ అనుకూలిస్తే మరో జీఎస్ఎల్‌వీరాకెట్‌ను కూడా ప్రయోగిస్తామని వెల్లడించారు. ఇప్పటి దాకా 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతా వనిలో మొత్తం 81 ఉపగ్రహ ప్రయోగ వాహక నౌకలను శ్రీహరికోట నుంచి జరిపి ఉన్నామని, మరో మూడు ఎక్స్‌పెరిమెంటల్ ప్రయోగాలు కూడా నిర్వహించామని చెప్పారు. 104 స్వదేశీ ఉపగ్రహాలు, 342 విదేశీ ఉపగ్రహాలతో పాటు 13 స్టుడెంట్ ఉపగ్రహాలను కూడా మనరాకెట్ల ద్వారా ప్రయోగించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో గ్రూప్ డైరెక్టర్ పి.గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మన మువ్వన్నెల జెండాకు తైవాన్ వందనం




సోమవారం తడ మండలం అపాచీ పరిశ్రమలో జాతీయ జెండా ఎగురవేస్తున్న తైవాన్ దేశస్తులు

**తడ, ఆగస్టు 15 ప్రభాతవార్త:** 76వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు సోమవారం ఊరూవాడా తేడాలేకుండా ఘనంగా నిర్వహించారు. తడ మండలంలోని పలు స్వదేశీ, విదేశీ పెట్టుబడుల కర్మాగారాలలోనూ జెండాపండగ జరిగింది. మండలంలోని మాంబట్టు వద్దనున్న అపాచీ షూ తయారీ కేంద్రంలో ఈ వేడుకలు ఇంకాస్త గొప్పగా జరిపారు. తైవాన్ దేశానికి చెందిన అపాచీ జనరల్ మేనేజర్ సెర్ జియోలి జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. ఈ సందర్భంగా మన స్వాతంత్ర్య వేడుకలకు దేశ సరిహద్దులు అడ్డుకావని చాటి చెప్పారు. అనంతరం కార్మికులు, వారి పిల్లలతో కలిసి పండగ చేసుకున్నారు. 10వ తరగతిలో ఎక్కువ మార్కులు సాధించిన అపాచీ కార్మికుల పిల్లలకు నగదు బహుమతులు అందజేశారు. అపాచీ సమీప గ్రామాల్లో తాము చేస్తున్న అభివృద్ధి గురించి వివరించారు.

# ఏమనుకుంటే మాకేంటి?

## మొన్న అప్పలరాజు, నేడు ఉషశ్రీ తిరుమలలో దర్శనాల వివాదం

**తిరుమల,ఆగస్టు 15ప్రభాతవార్తప్రతినిధి:** వరుససెలవులు నేపథ్యంలో కలియుగవైకుంఠం తిరుమలలో విపరీతమైన భక్తుల రద్దీ నెలకొన్న సమయంలో సామాన్యభక్తులను తిరుమలయాత్ర వాయిదా వేసుకోవాలని టిటిడి పేర్కొన్న సమయంలో ఏకంగా రాష్ట్రమంత్రి,చిత్తూరుజిల్లా ఇన్‌ఛార్జిమంత్రి ఉషశ్రీ చరణ్ 50మందితో విఐపి బ్రేక్ దర్శనాలకు రావడం వివాదాస్పదంగా మారింది, కొండపై పోటెత్తిన భక్తులతో సామాన్యభక్తులు సర్వదర్శనానికి 30గంటలు క్యూలైన్లలో నిరీక్షిస్తుండగా, ఈనెల 21వతేదీ వరకు విఐపి బ్రేక్ సిపార్సులేఖలు రద్దుచేసిన సమయంలో, ఏకంగా రాష్ట్రమంత్రి ఉషశ్రీచరణ్ తన అనుచరులతో రద్దీ సమయంలో తిరుమలకు చేరుకుని సోమవారం ఉదయం 50మందికి విఐపి బ్రేక్ దర్శనాలు, 10మందికి సుప్రభాతం సేవ టిక్కెట్లు పొందడం వివాదాస్పదంగా మారింది. ఈ దర్శనాలకు మంత్రి బారీగా అనుచరులతో రావడంతో వీరి దర్శనాలకు టిటిడి అధికారులు మడుగులొత్తారు.

టిటిడి అధికారులు సామాన్యభక్తుల పట్ల ఒక నిబంధన, మంత్రులకు మరో నిబంధనలా అంటూ భక్తులు మండిపడుతున్నారు. ఓవైపు రద్దీ పెరిగిందని, సామాన్యభక్తులు దర్శనాలకు రావద్దని చెప్పి మంత్రులకు ఇన్నేసి దర్శన టిక్కెట్లు ఎలా జారీచేస్తారని భక్తులు ప్రశ్నిస్తున్నారు. సోమవారం ఉదయం చిత్తూరుజిల్లా ఇన్‌ఛార్జిమంత్రి హోదాలో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలకు హాజరుకావడానికి తిరుమలకు వచ్చిన ఆమె విఐపి బ్రేక్‌లో ఇలా వ్యవహరించడం వివాదంగా మారింది. ఇదిలా ఉండగా మొన్నటికిమొన్న మరో మంత్రి సీదిరి అప్పలరాజు సైతం 150మంది తన నియోజకవర్గ ప్రజలతో అనుచరులతో కలసి ఏకంగా ఇదే విధంగా భక్తుల రద్దీ సమయంలో విఐపి బ్రేక్‌లో దర్శనాలకు రావడం పెద్ద దుమారం రేపింది. ఇలా మంత్రులు నిబంధనలను తుంగలోతొక్కి అనుచరులతో దర్శనాలకు రావడం పట్ల టిటిడి అధికారులు, పాలకమండలి నోరుమెదిపే ప్రసక్తేలేకపోతోంది.

# భక్తులే ఆరాధ్యదైవంగా అంకితభావ సేవలు

## జెండా ఆవిష్కరణలో టిటిడి ఇఓ ధర్మారెడ్డి

**తిరుమల,ఆగస్టు 15ప్రభాతవార్తప్రతినిధి:** భక్తులే ఆరాధ్యదైవంగా భావించి టిటిడి ఉద్యోగులు అంకిత భావంతో సేవలందించాలని ఇఓ ఏవి ధర్మారెడ్డి ఉద్ఘాటించారు. తిరుమలోని గోకులం విశ్రాంతి గృహ ఆవరణలో సోమవారం ఉదయం 75వ స్వాతంత్ర్య వేడుకల్లో జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా టిటిడి అధికారులు, ఉద్యోగులనుద్దేశించి ఇఓ ధర్మారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యభారతం కోసం ప్రాణత్యాగం చేసిన సమరయోధుల త్యాగాలను గుర్తుచేసుకోవాలని, భక్తులు పెరిగినా ఉద్యోగులు, సిబ్బంది సమన్వయంతో సేవలందించారని ప్రశంసించారు. తిరుమలలో భక్తులరద్దీ విపరీతంగా కొనసాగుతున్నా అన్ని విభాగాలు మెరుగైన సేవలందిస్తున్నారని, శ్రీవారి వైభవాన్ని, యాత్రికుల సౌకర్యార్థం టిటిడి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను దేశవ్యాప్తంగా ప్రచారం చేయడంలో మీడియా తనదైన పాత్ర పోషిస్తోందన్నారు. తిరుమలలో నూతనంగా బెంగుళూరుకు చెందిన దాత 23కోట్ల రూపాయల అంచనాతో నిర్మించిన పరకామణి భవనం, అంతర్జాతీయ ప్రమాణాలతో టాటాట్రస్ట్ ఆధ్వర్యంలో తీర్చిదిద్దిన ఎస్వీ మ్యూజియం సెప్టెంబర్ 28న ప్రారంభవుతున్నాయన్నారు. తిరుమల ఆలయంలోని ఆభరణాలు, కళాఖండాలు భక్తుల కోసం 3డి ఇమేజింగ్ టెక్నాలజీతో డిజిటలైజ్ చేసి ప్రదర్శనకు ఉంచుతామన్నారు. 75సంవత్సరాల స్వాతంత్ర్యసంబరాల్లో అజాదికా అమృత్‌మహోత్సవ్ వేడుకలను టిటిడి వైభవంగా జరుపుకుంటోందన్నారు. ఇదే స్ఫూర్తితో టిటిడి అధికారులు, ఉద్యోగులు తమ సేవలను మరింత ఉన్నతంగా అందించి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఇతోదిక సేవలందించాలని ఇఓ ధర్మారెడ్డి కోరారు.

# శివరాత్రిని మరిపిస్తున్న భక్తుల సందడి



**శ్రీకాళహస్తి,ఆగస్టు 15 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని శైవక్షేత్రం శ్రీకాళహస్తి,వైష్ణవాలయం తిరుమలేశుని సన్నిధి, తిరుచానూరులోని అమ్మవారి ఆలయం,శ్రీనివాసమంగాపురం దివ్యక్షేత్రాలు భక్తులతోకిట కిట లాడాయి. ముఖ్యంగా శ్రీకాళహస్తి దివ్యక్షేత్రంలో ఇసుకేస్తే రాలనంతరద్దీ ఏర్పడింది. సోమవారం వేకువజామునుంచి పూజలు జరిపించుకొనుటకు భక్తులు పడ్డ తిప్పలు వర్ణనాతీతం. ఆదివారం రాత్రికే భక్తులు శ్రీకాళహస్తి చేరారు. అయితే ఇక్కడ బస సదుపాయం కోసం పడ్డ పాట్లు వర్ణనాతీతం. కొందరు లాడ్జిల మేనేజర్లు రూంలు బ్లాక్ చేసి భక్తుల నుంచి గుంజుకున్నారు. ఇక అంచనాలకు మించి భక్తులు రావటంతో ఎక్కడా తినటానికి తిండి దొరక్క పస్తులు గడిపారు. సోమవారం ఉదయం నుంచి ఆలయంలో పూజల కోసం తిప్పలు పడ్డారు.పూజల మండపాలు చాలక పక్కన ఉన్న మండపాల్లో పూజలు జరిపించుటకు అధికారి వికె సాగర్‌బాబు నిర్ణయం తీసుకున్నారు. అధికారులు విఐపిల సేవల్లో తరిస్తుండగా మండుటెండల్లో భక్తులు పూజల కోసం శివయ్య దర్శనం కోసం గంటల కొద్ది నిరీక్షించారు.

**వరుస సెలవులతో రద్దీరద్దీరద్దీ**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి సామాన్య భక్తుల తాకిడి పెరుగుతుంది. దాంతో విఐపిల ఏర్పాటుకు అధికారులు సిబ్బందికి సంకట పరిస్థితి చోటు చేసుకుంది. ఇదే పరిస్థితి సోమవారం చోటు చేసుకుంది. శనివారం నుంచి వరుస సెలవులు కావటంతో ఆదివారం కర్నాటక,తమిళనాడు రాష్ట్రాల నుంచి జనం తరలి వచ్చారు. ఆదివారం వేకువ జాము నుంచి ఆలయం భక్త జనులతో కిట కిట లాడింది. మూడు రోజుల నుంచి సిబ్బంది,ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, వారి సహాచరులు ఇఓ సాగర్‌బాబు పర్యవేక్షించారు.

గతానుభవాల దృష్ట్యా మొదటి ప్రాధాన్యత నాగపడగల కొరత లేకుండా చూసుకోవటానికి కల్పించారు.తరువాత ప్రసాదాల కొరత లేకుండా పర్యవేక్షించారు.ఆయనే స్వయంగా మింట్, ప్రసాదాల తయారి పోటులో వెళ్లి పరిశీలించారు. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్త జన సందడి చోటు చేసుకుంది. అయితే అంచనాలకు మించి భక్తులు హాజరు కావటంతో పూజలకు ఆలస్యం జరిగింది. క్యూలైన్లలో గంటల తరబడి నిరీక్షించుటకు భక్తుల ఓర్పు నశించింది. సోమవారం ఒక్కరోజే సుమారు 40వేల మంది భక్తుల వరకు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నట్లు సమాచారం.

**దర్శనం కోసం గంటల కొద్ది నిరీక్షణ:**

దర్శనం కోసం సామాన్య భక్తులను సుమారు రెండు గంటల పాటు క్యూలైన్లలో నిరీక్షించారు.ఓ వైపు దర్శనం కోసం మరో వైపు రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్న భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది.అయితే భక్తులకు ఇబ్బంది లేకుండా ఇఓ సాగర్‌బాబుఆదేశాలతో వారి సిబ్బంది ఆలయ డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి,టెంపుల్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసులురెడ్డి, శ్రీనివాసులు రాజు వారి సహాచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు స్వయంగా సిబ్బందితో కలసి కంచుగడప వద్ద, రాహుకేతుదోష నివారణ పూజలు జరిగే చోట ప్రత్యేకంగా తిరుగుతూ పర్యవేక్షించగా గేట్ల వద్ద సిబ్బంది అప్రమత్తమయ్యారు.

**పార్కింగ్ వద్ద పోలీసుల తిప్పలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల వాహానాలు పార్కింగ్ చేయటానికి సరైన సదుపాయం లేదు. సన్నిధివీధిలో ఎక్కడ బడితే అక్కడ పార్కింగ్ సదుపాయం కల్గించారు. కానీ ఎక్కడా నిలువ నీడ లేదు. ఎండలైతే తల మాడు పగలాల్సిందే. ఇక వర్షకాలం అయితే తడవాల్సిందే.ఇలా భద్రత కరువై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దేవస్థానం ఒక చోట కార్‌పార్కింగ్ వసూలు చేయగా వీధిలో అనధికారికంగా సన్నిదివీధి అంతా కార్‌పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారు తప్ప వారికి కనీస సదుపాయాలే కల్పించాలనే ధ్యాస లేకపోవటం శోచనీయం. ఆదివారం ఉదయం నుంచి ఆలయానికి వచ్చిన ఇతర రాష్ట్రాల భక్తులు పడ్డ తిప్పలు వర్ణనాతీతం.ఒక దశలో ట్రాఫిక్‌ను క్రమబద్దీకరించుటకు ట్రాపిక్ ఎఎస్ఐ రియాజ్ స్వర్ణముఖి నదిలోకి కొన్ని వాహనాలను పంపారు. ట్రాపిక్ క్రమబద్దీకరణే లక్ష్యంగా పోలీసులను సిఐ అంజూయాదవ్ దిశ దెశ నిర్దేశం చేసారు.

# దేశంకోసం ప్రాణత్యాగాలు చేసిన మహాత్ముల బాటలో నడవండి : ఏలూరు మేయర్



**పభాతవార్త-ఏలూరు:** ఎందరో మహాత్ములు సుధీర్ఘ పోరాటాలు, ప్రాణ త్యాగాలు ఫలితంగా బ్రిటీష్ పాలన నుండి భారతీయులు విముక్తి పొందారని, దేశ స్వాతంత్ర్యం కోసం పాటుపడిన మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధికి పాటుపడాలని నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు అన్నారు. 75వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక నగర పాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నగర ప్రథమ పౌరురాలు షేక్ నూర్జహాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. నగర పాలక సంస్థ కమీషనర్ షేక్ షాహిద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో మేయర్ మాట్లాడుతూ స్వతంత్ర్యం వచ్చినప్పుడు దేశ అభివృద్ధి, రక్షణకు సంబంధించి ప్రతి వస్తువు ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకోవాల్సి వచ్చేదని, అయితే ప్రస్తుతం ఆస్థాయి నుండి ఎగుమతి చేసే స్థాయికి వచ్చామని, వ్యవసాయ, విద్యా, పారిశ్రామిక, సాంకేతిక, రక్షణ ఇలా అన్ని రంగాల్లో ప్రపంచంలోనే ముందుండాలని ఆ దిశగా అడుగులు వేస్తుందని, ముఖ్యంగా విద్యారంగం అభివృద్ధి చెందాలని అన్నారు.

వార్త

ఆయుధాల కంటే కోపం మిక్కిలి ప్రమాదకరమైనది.

-సిసిరో

# ఇంకా ఎన్నాళ్లీ కష్టాల 'సాగు'!

ఏడున్నర దశాబ్దకాలంలో స్వతంత్ర భారతదేశం ఎంతో అభివృద్ధి సాధించింది. పురోగాభివృద్ధివైపు అడుగులు వేస్తూనే ఉంది. డెబ్బైఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వతంత్ర భారతావనిలో ఎంతో ఘనంగా వజ్రోత్సవాలు జరుపుకుంటున్నాం. ఈ సందర్భంగా రాబోయే ఇరవై ఐదేళ్ల కాలం ఎంతో ప్రధానమైనది. వంద సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్నాం. ప్రజల ఆశల సాకారం లక్ష్యంగా పనిచేయాలి. ఇది అమృతోత్సవకాలం. సంపూర్ణ అభివృద్ధే మనముందున్న అదిపెద్ద సవాల్ అంటూ ప్రాధాన్యతల గూర్చి ప్రధానమంత్రి నరేంద్రమోడీ సోమవారం ఎర్రకోట నుంచి జాతిని ఉద్దేశిస్తూ ప్రసంగించారు. దేశంలోనిరాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా తమతమ ప్రాధాన్యతలు, ప్రణాళికల గూర్చి ఈ సందర్భంగా వివరించారు. వాస్తవంగా చూసినా, ఈ ఏడున్నర దశాబ్దంలో దాదాపు అన్నిరంగాల్లోనూ గణనీయమైన అభివృద్ధిసాధించాం. పురోగాభివృద్ధి వైపు నిరంతర అన్వేషణ జరుగుతూనే ఉన్నది. కార్యాచరణ అమలుకు కృషి చేస్తూనే ఉన్నాం. అయితే కొన్ని రంగాలు మాత్రం ఆశించిన మేరకు లక్ష్యాలను సాధించలేకపోయాయి. అందులో ఒకటి ప్రధానమైంది వ్యవసాయ రంగం. ఆ రంగానికి ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. ఏడున్నర దశాబ్దకాలంలో అన్నదాతల అభివృద్ధికి లక్షలాదికోట్లు ఖర్చుపెట్టారు, పెడుతూనే ఉన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని ప్రధానమంత్రిహామీ ఇచ్చారు. ఆదాయం సంగతి దేవుడెరుగు వ్యయం మాత్రం రెట్టింపు అయి వ్యవసాయం మరింత కుదేలవుతున్నది. భారతదేశంలో ఇప్పటికీ అధిక శాతం జనాభా వ్యవసాయం, దాని అనుబంధ పరిశ్రమలపై వ్యవసాయం మీదనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారనేది నిర్వివాదం. ప్రధానమంత్రి అన్నట్లు సంపూర్ణ అభివృద్ధి సాధించాలంటే వ్యవసాయరంగానికి ప్రాధాన్యత ఇవ్వకుండా అది సాధ్యంకాదు. ఇన్నేళ్లకాలంలో ఆ వ్యవసాయరంగాన్ని సంక్షోభం నుంచి గట్టెక్కించడానికి చేసిన ప్రయత్నాలు అంతగా సఫలీకృతం కావడం లేదు. రైతుల జీవన విధానంలో ఆశించిన మార్పు రావడం లేదు. ఎవరెన్ని మాట్లాడినా, ఎంత చేశామని చెప్పుకుంటున్నా రైతుల పరిస్థితి నానాటికీ దిగజారిపోతున్నది. కారకులు ఎవరైనా, కారణాలు ఏమైనా రైతులు ఎంతోకాలంగా బలైపోతున్నారు. ఈ డెబ్బైఐదేళ్ల కాలంలో దేశవ్యాప్తంగా ఎన్ని లక్షలమంది రైతులు బలవన్మరణాలకు పాల్పడ్డారో, ఆ కుటుంబాల పరిస్థితి ఆలోచిస్తే ఆవేదన కలగక తప్పదు. 'నీ చేతన్ నా చేతన్ వరమడిగిన కుంతి చేత, వాసవ్ చేతన్.... అరయంగా కర్ణుడీల్గె ఆర్వురి చేతన్.' అన్నట్లు రైతుల ఈ దుస్థితికి ఎంతోమంది, మరెన్నో విభాగాలతోపాటు ప్రకృతి చేస్తున్న విన్యాసాలు కూడా కారణాలవుతున్నాయి. వీటిని అధిగమించాల్సిన అవసరం ఉంది. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రభుత్వాలు అంతోఇంతో చేయూతనిస్తున్నాయి. తోటి మానవులుగా ఎందరో వ్యక్తులు ఎన్నో స్వచ్ఛంద సంస్థలు చేతనైనా సహాయం చేస్తున్నాయి. కానీ వరదల్లో సర్వం కోల్పోయినవారు ఈ సహాయాలు ఎన్ని అయినా తాత్కాలిక ఉపశమనమే తప్ప వారిని నష్టాల ఊబినుండి బయటకు తీసుకురాలేం. ఇలాంటి ఉపద్రవాలు వచ్చినప్పుడు పాలకులు వాగ్దానాలకు కరవు ఉండదు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగాఉంది. జూన్ నెల మధ్యలో ఆరంభమైన ముసుర్లు, వానలు, కుంభవృష్టిలు ఇంకా వదిలిపెట్టడం లేదు. కుంటలు, చెరువులు అన్నీ నిండిపోయాయి. కృష్ణా,గోదావరి, వాటి ఉపనదులు పొంగిపొర్లుతున్నాయి. కృష్ణాపరివాహక ప్రాంతంలో ఆల్మట్టి, నారాయణపూర్, జూరాల, తుంగభద్ర, శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల అన్నీ ప్రాజెక్టులు దాదాపుపూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకున్నాయి. దాదాపు రెండులక్షల ఎనభైవేల క్యూసెక్కుల నీరు పులిచింతల నుండి ప్రకాశం బ్యారేజ్ ద్వారా సముద్రం పాలవుతున్నది. ఇక గోదావరి పరివాహక ప్రాంతంలో ప్రధానంగా భద్రాచలం వద్ద గోదావరి పొంగి పొర్లుతున్నది. కరకట్టలు దాటుకొని గ్రామాలకుగ్రామాలనే ముంచివేసింది. ఈ సీజన్‌లోనే రెండుసార్లు గోదావరి పొంగి పొర్లడంతో దానిపరివాహక ప్రాంతాల్లోని గ్రామాలపరిస్థితి దారుణంగా ఉంది. ఇప్పటికీ అనేక గ్రామాలు నీళ్లలోనే మునిగితేలుతున్నాయి. ఆ గ్రామాల ప్రజలు ఎత్తు ప్రదేశాలకు వెళ్లి భయభయంగా ప్రాణాలను కాపాడుకుంటున్నారు. ఈ వర్షాలు ఇంకా తగ్గే అవకాశాలు లేవని, మరో నాలుగైదురోజుల పాటు భారీవర్షాలు ఉండవచ్చునని వాతావరణ శాఖ అంచనాలతో వారు ఆందోళన చెందుతున్నారు. అంతేకాదు వర్షాకాలం మరో మూడు నెలలు ఉంది. ఇక ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో మెట్ట పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈసారి తెలంగాణలో వరికిప్రత్యామ్నాయంగా పత్తి, మొక్క జొన్న, మిర్చి లాంటి పంటలు పెద్దఎత్తున సాగు చేశారు. వరితోపాటు పత్తి లాంటి వాణిజ్యపంటలు నీటమునిగిపోయాయి. మళ్లీ సాగుచేసి విత్తనం వేయాలంటే తలకుమించిన భారంగా తయారైందని రైతులు వాపోతున్నారు. ఈ పరిస్థితుల్లో ఏంచేయాలో వారికి దిక్కుతోచడం లేదు. అన్నింటికంటే ముఖ్యంగా పశుగ్రాసం కొరత తీవ్రంగాఉంది. కేంద్రప్రభుత్వ బృందాలు, ప్రజాప్రతినిధులు ఎందరో ఆయా ప్రాంతాల్లో పర్యటించారు. కానీ ఇప్పటివరకు వారికి అందిన సహాయం అంతంత మాత్రమే. ఇంకా ఎన్నాళ్లీ కష్టాలసాగు అంటూ అర్ధాకలితో అల్లాడుతున్న అన్నదాతలు కూడా మనవారేనని గుర్తుంచుకోవాలి. ఇంతపెద్ద జనాభాకు కావలసిన ఆహారోత్పత్తులు వారి 'చెమట' పుణ్యమేననే విషయాన్ని విస్మరించరాదు. వజ్రోత్సవాలు సందర్భంగా నైనా వ్యవసాయరంగాన్ని సంక్షోభం నుంచి శాశ్వతంగా గట్టెక్కించేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నాలు జరగాలి.

అధికారం నిలుపుకోలేనివారు వేరొకరిపై అధికారం చూపడం భావ్యంకాదు.



ఆస్కార్‌వైల్డ్

ఒక సమాజం దాని నైతిక విలువలు కోల్పోతే అది సర్వస్వం కోల్పోయినట్లే.



కె.స్టానిస్లావిస్కి

# ప్రజావాక్కు



### రోడ్ల నిర్మాణం చేపట్టాలి

రహదారి ప్రమాదాలలో మనదేశం ప్రపంచవ్యాప్తంగా 13వ స్థానంలో నిలిచి బోలెడంత అప్రతిష్ట మూటగట్టుకుంటోంది. ట్రాఫిక్ విపరీతంగా పెరుగుతున్నప్పటికీ, రోజూ కొత్తవాహనాలు కూడా అదనంగా రోడ్లపైకి చేరి ట్రాఫిక్ కిక్కిరిసిపోతున్నా రోడ్ల నిర్మాణం, నిర్వహణలో మాత్రం ఏం మార్పు ఉండటం లేదు. రహదారి ప్రమాదాలను నియంత్రించేందుకు అభివృద్ధి చెందిన దేశాలైన అమెరికా,ఇటలీ,బ్రిటన్,ఫ్రాన్స్, జర్మనీ వంటి దేశాలు ఎన్నోవిస్తృత పరిశోధనలను చేపట్టి రహదారుల నిర్మాణంలో కొత్త పోకడలను అనుసరిస్తుంటే, మనదేశంలో మాత్రం పాతచింతకాయ పచ్చడిపద్ధతులనే పట్టుకొని వేలాడుతున్నాం. ప్రస్తుత ట్రాఫిక్ అవసరాలతోపాటు వచ్చే 20 సంవత్సరాలకు కావాల్సిన వసతులు అనుగుణంగా నిర్మాణాలను చేపట్టాల్సి ఉండగా మన దేశంలో రహదారుల నిర్మాణం ప్రస్తుత అవసరాలకు కూడా సరిపోకపోవడం దురదృష్టకరం. ప్రమాదాలలో తీవ్రంగా గాయపడిన వారికి కూడా అత్యవసర వైద్యం అందించడంలో ప్రభుత్వాల వైఫల్యం ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. మనదేశంలో రోడ్డు ప్రమాదాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ఇప్పటికైనా ప్రభుత్వాలు రోడ్లపై శ్రద్ధ పెట్టి రాకపోకలకు అనుకూలంగా తీర్చిదిద్దాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఉదారంగా ఆదుకోవాలి

గోదావరి వరదలతో కోనసీమ రైతాంగం తీవ్రంగా నష్టపోయింది. పెట్టుబడి ఖర్చులు పెరిగి రైతులు రుణాల ఊబిలో కూరుకుపోతున్నారు. ఇప్పుడు మరల పంటలు వేసుకోవాలంటే రైతుల వద్ద చిల్లిగవ్వ లేదు. ప్రభుత్వంపై ప్రతి రైతుకు కనీసం ఎకరాకు పదివేల రూపాయలు పెట్టుబడి సహాయం అందించాలి. లేకుంటే రైతులు కాడి పారేసే దుస్థితి నెలకొంది. రైతులను సకాలంలో ఆదుకుంటేనే మనిషికి బుక్కెడు అన్నం దొరుకుతుంది. లేదంటే ఆకలిలో అలమటించాల్సిందే.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### వీరు నాయకులేంటి?

సంక్షోభాలు, కష్టాల కడలిలో పడి ఊగిసలాడుతున్న కాంగ్రెస్ పార్టీని వీడి చాలా మంది బిజెపి తీర్థం పుచ్చుకుంటున్నారు. తల్లి పాలుతాగి మాతృద్రోహానికి ఒడిగడుతున్నారు. తమ స్వార్థంకోసం ఏ ఎండకాగొడుగు పడుతున్నారు. ఆశలకు ప్రలోభాలకు లొంగకుండా ఎలాంటి పరిస్థితులనైనా నమ్ముకున్న వారిని అంటిపెట్టుకుని ఉన్నవారే నాయకులనిపించుకుంటారు.

-మిథునం, హైదరాబాద్

### పెరిగిన ఫోన్‌కాల్ దోపిడీలు

ఒకప్పుడు నేరుగా దొంగతనాలు, దోపిడీలు జరిగేవి. సాంకేతికత అభివృద్ధి చెందాక సైబర్ నేరాలు జరుగుతున్నాయి. ఇప్పుడు నేరుగా ఫోన్లో మాట్లాడుతూ సులువుగా దోపిడీ చేసేస్తున్నారు. ఫోన్‌చేసి మాయమాటలు చెప్పిడబ్బులు కాజేసే కేసులు ఇటీవలకాలంలో ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఈరకమైన కేసులు పోలీసులకు కూడా తలనొప్పి తెప్పిస్తున్నాయి. ఫోన్ చేసి నమ్మకంగా మాట్లాడి పరిచయాలు పెంచుకొని తర్వాత మోసగించడం చేస్తున్నారు. స్వయానా నగదుఅందచేసి తర్వాత లబో దిబో మనడం బాధితుల వంతు అవుతుంది. ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, విద్యార్థులు కూడా ఈ రకమైన దోపిడీకి గురవుతున్నారు. కనుక అపరిచిత వ్యక్తులతో సంభాషించడం చేయరాదు. ఫోన్‌కాల్స్ విషయంలో అప్రమత్తంగా ఉంటూ అనుమానం కలిగితే పోలీసులకు తెలియచేయాలి. ఫోన్‌కాల్స్ వచ్చినప్పుడు కాలర్‌ట్యూన్‌లో చూసుకోవాలి. ఏ నెంబర్ పడితే ఆ నెంబర్ ఫోన్‌కాల్స్ వచ్చినప్పుడు జాగ్రత్త వహించాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### కులానికేం సంబంధం?

అభ్యంతరకర, అసహ్యకరమైన వీడియోతో దొరికిపోయిన పార్లమెంట్ సభ్యుడు గోరంట్ల మాధవ్ దిక్కుతోచక కమ్మ కులాన్ని నిందించడం సరికాదు. సమాజంలో కుల విద్వేషాలు రెచ్చగొట్టడం చట్ట వ్యతిరేకం. పార్లమెంట్ సభ్యుడై ఉండి ఇలా కుల భావజాలంతో మీడియా ముందుకు రావడంసిగ్గుచేటు. ఆయన గారికి ఏదైనా అవమానం జరిగినా, ఇబ్బంది కలిగినా చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చు. కానీ ఇలా వ్యర్థ ప్రేలాపనలతో ప్రజల మధ్య ద్వేషభావం పెంచడం ప్రతి ఒక్కరు ఖండించాలి. ఆయన చేసిన తప్పును ఆయన బంధుమిత్రులే అసహ్యించుకుంటున్నారు. కులాలను గొడవలోకి తీసుకురావొద్దు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### స్థానిక సంస్థలపై దృష్టి సారించాలి

మునుగోడు ఉపఎన్నికపై దృష్టిపెట్టిన అధికార ప్రతిపక్ష పార్టీలు మూడు సంవత్సరాల నుండి రాష్ట్రవ్యాప్తంగా అనివార్య కారణాల వల్ల ఖాళీలు ఏర్పడిన సర్పంచ్, జెడ్పిటిసి, ఎంపిటిసి, వార్డుమెంబర్ స్థానాలకు ఎన్నికలపై ఎందుకు దృష్టిపెట్టడం లేదు. అన్ని రాజకీయ పార్టీలకు స్థానిక సంస్థలపై చిన్నచూపు ఉంది అనడానికి ఇదే నిదర్శనం. మునుగోడు ఉప ఎన్నికలతోపాటే ఖాళీలు ఏర్పడిన స్థానిక సంస్థల ఎన్నికలు కూడా నిర్వహించాలని ప్రజలు చర్చించుకుంటున్నారు.

-బూర్గుపల్లి కృష్ణయాదవ్, జడ్చర్ల

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పేదవాడి 'ఉచిత ముద్ద'ను లాగేస్తారా?

**సంక్షేమ సామాజిక భద్రతా పథకాలకి ఉచితాలు అనే పేరుపెట్టి వాటిని రద్దుచేయాలని వాదించడంకాదు ఆయా పథకాలలో ఉన్న లోటుపాట్లను సరిచేసి అవినీతికి,పక్షపాతానికి తావులేకుండా నిజమైన లబ్ధిదారులకు పథకాలు అందే విధంగా చర్యలు చేపట్టినప్పుడే వాస్తవిక ఫలితాలు రాబట్టగలం. పాలకులు చేసేతప్పులకి పేదలను శిక్షిస్తారా అనే ప్రశ్నఉదయిస్తుంది. పేదలకి భద్రత కల్పించే సంక్షేమ పథకాలకి ఉచితాలనే ముద్రవేసి రద్దుచేసే ఆలోచనచేయకుండా కిందివర్గాలను కాపాడాల్సినబాధ్యత ప్రభుత్వాలదే. దాశరధి కృష్ణమాచార్య ఆశించినట్లు కరువంటూ కాటకమంటూ కనిపించని కాలాలు వచ్చినప్పుడు ఉచితాలు అడిగేవారు, కావాలనే వారేఉండరు. అసమానతలు కొనసాగినంతకాలం బాధితులకు భద్రత కల్పించడమే సహజ సామాజిక న్యాయం. దానికి ప్రభుత్వాలు కట్టుబడి పని చేయాల్సిందే.**



డాక్టర్ తిరునహరి శేషు

ఎన్నికల సమయంలో ఓటర్లను ఆకర్షించడానికి రాజకీయపార్టీలు, ప్రభుత్వాలు ఇచ్చే హామీలు, ఉచితాల వలన దేశ, రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలపై ప్రతికూల ప్రభావం పడి ఉచితాలు భారంగా మారుతున్నాయి కాబట్టి ఎన్నికలలో ఉచితంగా ఇస్తామనే హామీలు ఇవ్వకుండా పార్టీలను నియంత్రించడంతోపాటు పార్టీల గుర్తింపును, వాటి ఎన్నికల గుర్తుని రద్దు చేయాలని అశ్విని ఉపాధ్యాయ దాఖలు చేసిన పిల్ విచారించిన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఎన్వీరమణ,కృష్ణమూరారి, హిమాకోహ్లీతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం నీతి ఆయోగ్, రిజర్వు బ్యాంకు, ఆర్థిక సంఘం లాంటి సంస్థలతో విపక్షాలతో సంప్రదింపులు జరిపి కేంద్ర ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవాలనిసూచన చేసింది. గతంలో కూడా అనేక సందర్భాలలో ప్రభుత్వాలు ఇస్తున్న ఉచితాలు రద్దు చేయాలి. ఉచితాలు ఆర్థిక వ్యవస్థలను సంక్షోభంలోకి నెడుతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమైనాయి. ఉచితాల వలన ప్రభుత్వాలపై ఆర్థికభారం పడి ఆర్థిక వ్యవస్థలు సంక్షోభంలోకి నెట్టబడతాయనే పిడివాదం, అసందర్భమైన, అనాలోచితమైన వాదనను ముందుకు తెస్తున్న వారు ఏవి ఉచితాలు వేటిని ఉచితాలుగా పరిగణించాలనే విషయంలో స్పష్టత ఇవ్వలేకపోతున్నారు. భారత పాలకులు అవలంబించిన ట్రికిల్ డౌన్ థియరీ వలన పేదరికం మొక్కై వంగనిది మానై వంగుతుందా అన్న చందంగా అంతకంతకు పెరిగిపోయిన పేదరికంతో మగ్గిపోతున్న వారిని ఆదుకోటానికి ప్రభుత్వాలు సామాజిక భద్రతా పథకాలు, పేదరిక నిర్మూలన,స్వయం ఉపాధి, ఉపాధి కల్పనా కార్యక్రమాలను ఐదవ ప్రణాళిక నుండి ప్రారంభించాయి. వీటి ద్వారానే దేశంలోని కింది వర్గాలకి ఆర్థిక, సామాజిక భద్రత కల్పించబడుతుందనేది వాస్తవం. ఇందిరాగాంధీ గరీబీ హఠావో కార్యక్రమాలు, పేదలకు ఆహార భద్రత కోసం ఎన్టీరామారావు రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం, పేదల ఆరోగ్య సంరక్షణ కోసం వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకం, రైతులకు ఉచిత విద్యుత్ పథకం, పేద పిల్లలను బడిబాట పట్టించడానికి జగన్‌మోహన్ రెడ్డి అమ్మఒడి పథకం, సన్నచిన్నకారు రైతులకు పెట్టుబడి సహాయం కోసం కెసిఆర్ రైతుబంధు పథకం, కరోనా కష్టకాలంలో పనులు కోల్పోయి దిక్కుతోచని పేదలకి ఉచితంగా ఐదు కిలోల బియ్యం పంపిణీ చేయడానికి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్నా యోజన పథకాలతోపాటు వృద్ధాప్యపు పెన్షన్లు, నిరుద్యోగ భృతి, ఫీజురీయింబర్స్‌మెంట్ లాంటి సామాజిక భద్రతా సంక్షేమ పథకాలకు ఉచితాలని ముద్రవేసి ఆర్థికభారంగా పరిగణించి రద్దు చేయాలనే వాదన సహేతుకమైనదేనా? పేద ప్రజల పక్షాన ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను ఉచితాలుగా భావిద్దామా? సామాజిక భద్రతను కల్పించే పథకాలుగా భావిద్దామా అనే విషయాన్ని తెలుసుకున్నప్పుడే సమాజంలో సమానత్వాన్ని ఐక్యతను ఆశించగలం. సంక్షేమ పథకాలను ఆర్థికకోణంలో కాకుండా భద్రత, సామాజిక న్యాయకోణంలో చూడాల్సిన బాధ్యతుందనేది గమనించాలి. ఉచితాలకు సరైన నిర్వచనం ఇవ్వకుండా ఉచితాలను రద్దు చేయాలనే వాదన సరైందికాదు. కొవిడ్ సంక్షోభ కాలంలో ఆత్మనిర్భర భారత అభియాన్‌లో భాగంగా పారిశ్రామికవేత్తలకి, కార్పొరేట్ సంస్థలకి ఇచ్చిన ఉద్దీపన ప్యాకేజీల కంటే పేదలకి ఉపాధి కోల్పోయిన వారికి చేసిన సహాయం తక్కువనే చెప్పాలి. పేదలకి



సామాజిక భద్రతా పథకాలు సంక్షేమ పథకాలు ప్రకటిస్తే ఆర్థిక భారం పడుతుందా రోజుకి వెయ్యికోట్ల రూపాయలు సంపాదించే ప్రపంచ కుబేరులలోనాలుగోస్థానంలో ఉన్న గౌతమ్ అదాని లాంటి పారిశ్రామిక కార్పొరేట్ సంస్థలకు రాయితీలు ఇస్తే అధికభారం పడదా, పేదలకి ఇచ్చేవి ఉచితాలైనప్పుడు పెట్టుబడి సంస్థలకు, కార్పొరేట్ సంస్థలకు ఇచ్చే వాటిని కూడా ఉచితాలుగానే భావిస్తారా ? పేదల కోసం అమలు చేసే సంక్షేమ పథకాలే ఉచితాలవుతాయా? కార్పొరేట్ సంస్థలకు ఇచ్చేవి ఉచితాలు కావా? ఉచితాలతోటే ఆర్థిక వ్యవస్థలు పతనం అవుతాయనే వాదనలో కూడా పస లేదు. ఎందుకంటే ఇప్పటివరకు ప్రపంచంలో ఉచితాలు ఇవ్వటం వలన పతనమైన ఆర్థిక వ్యవస్థ లేదు. ప్రభుత్వ నిర్ణయాలు సమర్థవంతంగా లేకపోవడం, పాలకుల అనాలోచిత నిర్ణయాలు, అవినీతి వలన పతనమైన దేశాలను చూశాం కానీ ఉచితాలతో పతనమైన ఆర్థిక వ్యవస్థలను ఎక్కడా చూడలేదు. శ్రీలంక పతనానికి సంక్షోభానికి కారణం ఆ దేశ పాలకుల అనాలోచిత నిర్ణయాలు, పర్యాటక, వ్యవసాయ, విదేశీ వ్యాపార రంగంలో సంక్షోభం, రష్యా, ఉక్రెయిన్ యుద్ధ ప్రభావం,ఆ దేశం చేసిన అప్పులు అని గమనించాలి. శ్రీలంక పాలకులు ఉచితాలు ఇవ్వటానికి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడానికి అప్పులు చేయలేదనే విషయాన్ని కూడా గమనించాలి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకే అప్పులు చేస్తున్నాయనే వాదన కూడా తప్పు. లక్షలకోట్ల రూపాయల అప్పులు చేస్తున్న ప్రభుత్వాలు పాలన నిర్వహణపై చేసే ఖర్చుకంటే సంక్షేమ కార్యక్రమాలపై చేసే ఖర్చు చాలా తక్కువనే చెప్పాలి. గడిచిన ఐదేళ్ల కాలంలో బ్యాంకులు 10 లక్షల కోట్ల రూపాయల మొండిబకాయిలను రద్దు చేశాయి. పారిశ్రామిక, పెట్టుబడిదారీ, కార్పొరేట్ రంగ సంస్థలు లక్షల కోట్లరూపాయల అవినీతికి పాల్పడుతున్నాయి. వేల కోట్ల రూపాయల పన్ను బకాయిలు ఎగవేతకు పాల్పడుతున్నాయి. ఇవి అన్ని ఆర్థికభారం కానప్పుడు సంక్షేమ కార్యక్రమాలపై ప్రభుత్వం చేస్తున్న ఖర్చుని భారంగా ఎలా భావిస్తారు. వాటిని ఉచితాలుగా ప్రకటించి రద్దుచేయాలనే వాదనను తీసుకురావడం అంటే దేశంలోని పేదలపై విషం కక్కటమే అవుతుంది. అమెరికా చైనాల తర్వాత అత్యంత ఎక్కువ కుబేరులు ఉన్న మూడవ దేశం భారతదేశమే అయినప్పుడు సంక్షేమ పథకాలు అమలు చేయడం భారం ఎలా అవుతుంది. పేదరికం, నిరుద్యోగం, అసమానతలు ఉన్నంత కాలం పేదలను కిందివర్గాలను ఆదుకోవడానికి సంక్షేమ,సామాజిక, భద్రతా కార్యక్రమాలు కొనసాగించాల్సిందే. ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు ప్రమాదకరం కాదు. ఎన్నికలలో ఓట్లు సంపాదించడానికి ఓటర్లకి పంచే డబ్బు ప్రమాదకరం. రాజకీయాలలో, పాలనలో, వ్యాపారంలో వివిధ స్థాయిలలో పెద్దఎత్తున జరుగుతున్న అవినీతి దేశ ఆర్థికవ్యవస్థకు గొడ్డలిపెట్టు. వాటిని నియంత్రించడానికి చట్టాలు, వ్యవస్థలు ముందుకురావాలి. కానీ పేదలకి సామాజిక, ఆర్థిక, భద్రత కల్పించడానికి తీసుకువచ్చిన పథకాలను ఉచితాలుగా పేర్కొంటూ అది ఆర్థికవ్యవస్థపై భారం ప్రజలను సోమరులుగా తయారు చేస్తున్నాయి. కాబట్టి వాటిని రద్దు చేయాలని వాదించడం సహేతుకం కాదు. ప్రభుత్వాల, పాలకుల, పార్టీల ఆలోచన దృక్పథం కూడా మారాలి. ఏదైనా ఒకసంక్షేమ పథకాన్ని ప్రవేశపెట్టేటప్పుడు అది ఓటర్లను ఆకర్షించేవిధంగా కాకుండా కింది వర్గాల సాధికారతను సాధించే మహత్తరమైన లక్ష్యంతో రూపొందించాలి. అప్పుడే ఆయా సంక్షేమ పథకాలు వాస్తవ ఫలితాలను ప్రతిబింబిస్తాయి. సంక్షేమ సామాజిక భద్రతా పథకాలకి ఉచితాలు అనే పేరు పెట్టి వాటిని రద్దుచేయాలని వాదించడం కాదు ఆయా పథకాలలో ఉన్న లోటుపాట్లను సరిచేసి అవినీతికి, పక్షపాతానికి తావులేకుండా నిజమైన లబ్ధిదారులకు పథకాలు అందే విధంగా చర్యలు చేపట్టినప్పుడే వాస్తవిక ఫలితాలు రాబట్టగలం. పాలకులు చేసేతప్పులకి పేదలను శిక్షిస్తారా అనే ప్రశ్నఉదయిస్తుంది. పేదలకి భద్రత కల్పించే సంక్షేమ పథకాలకి ఉచితాలనే ముద్ర వేసి రద్దు చేసే ఆలోచన చేయకుండా కిందివర్గాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. దాశరధి కృష్ణమాచార్య ఆశించినట్లు కరువంటూ కాటకమంటూ కనిపించని కాలాలు వచ్చినప్పుడు ఉచితాలు అడిగే వారు, కావాలనే వారే ఉండరు. అసమానతలు కొనసాగినంత కాలం బాధితులకు భద్రత కల్పించడమే సహజ సామాజిక న్యాయం. దానికి ప్రభుత్వాలు కట్టుబడి పని చేయాల్సిందే. ●

# చైతన్యం పొందిన అఫ్ఘానిస్థాన్ మహిళలు

కనుమ ఎల్లారెడ్డి

విశ్వంలో అఫ్ఘానిస్థాన్ మహిళలు ఏ పనిచేయక కొన్ని కట్టుబాట్లుకు లోనుకావడం దురదృష్టకరం. అయితే ఆ కట్టుబాట్లు తెంచుకొని బహిరంగంగా ఉద్యమించడం శుభపరిణామం. అఫ్ఘానిస్థాన్‌లో మహిళల పరిస్థితి కడుదుర్భరం. ముఖ్యంగా తాలిబన్లు మహిళలపై ఉక్కుపాదం మోపారు. వారు చదువుకోకూడదు. ఒంటరిగా తిరగరాదు. పూర్తిగా శరీరం కప్పుకోవాలి. ఇలా కొన్నిఆంక్షలు వారిపైఉన్నాయి. ఇది వారి హుకుం. దీనికి అఫ్ఘానిస్థాన్ మహిళల్లో తీవ్ర నిరసన మొదలయింది. అందరి మహిళలు లాగే తాము చదువుకొని, ఉద్యోగాలు చేస్తూ కుటుంబాలకు అండగా ఉండాలని, తమ కుటుంబాలను పోషించుకోవడానికి మేము కూడా మమేకం అవుతామని, ఇక తాలిబన్ల చర్యలు సహించమని మహిళలు నినదించారు. ఎన్నో రంగాల్లో మహిళలు ముందడుగు వేస్తుంటే తాలిబన్ల పాలనలో అఫ్ఘానిస్థాన్ మహిళలు తిరోగమన స్థాయిలో పయనిస్తున్నారు. అందుకే అఫ్ఘానిస్థాన్ మహిళలు కట్టుబాట్లు తెంపుకొని ఉద్యమిస్తున్నారు. అఫ్ఘానిస్థాన్‌ను తాలిబన్లు హస్తగతం చేసుకున్నప్పటి నుంచి అక్కడ మహిళలు అణచివేయబడ్డారు. గత ఏడాది ఆగస్టు 15న తాలిబన్లు అధికారం చేపట్టినప్పటి నుంచి అఫ్ఘాన్‌లో అమెరికా జోక్యం చేసుకొన్న దాదాపు రెండు దశాబ్దాల కాలంలో మహిళల హక్కులు కాలరాశారు. వారు ఎక్కడా పని చేయకూడదని, వారి అభివృద్ధిని అణగదొక్కుతున్నారని అంతర్జాతీయసంస్థలు ఆరోపించాయి. పొరుగు దేశాలు, మిగతా దేశాలు అన్ని రంగాలలో చురుకుగా పాల్గొంటూ దూసుకుపోతుంటే అఫ్ఘాన్ మహిళలు మేము కూడా దేశ ఔన్నత్యానికి పాటుపడతాం,మేము క్రీడలలో, వివిధ ప్రక్రియలలో పాల్గొంటాం, మా హక్కులు, మా స్వేచ్ఛ మాకు ఇవ్వండి, నిరంకుశంగా ప్రవర్తించకండి అని అఫ్ఘాన్ మహిళలు ప్రభుత్వాన్ని నిలదీశారు. దాదాపు నలభై మందికి పైగా మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి నినదించారు. అయిన అఫ్ఘాన్ ప్రభుత్వం, తాలిబన్లు చీఫ్ అయిన హిబతుల్లా స్పందించలేదు. వీటికి దూరంగా ఉండాల్సిందే అని వితండ వాదం చేశారు. వీరి ఉద్యమం చెదరగొట్టుటకు తాలిబన్లు, మహిళలపై చేయి చేసుకున్నారు. దానికి మహిళలు ఆగస్టు 15 'బ్లాక్ డే' అనే బ్యానర్ పట్టుకుని మీ అజ్ఞానం, మూర్ఖత్వంతో విసిగి వేసారిపోయాం. మాకు స్వేచ్ఛ కావాలి. న్యాయం కావాలిఅంటూ ఓ సమూహంగా ఏర్పడి ర్యాలీచేపట్టారు. అయినా తాలి బన్లలో చైతన్యంలేదు. మహిళలపై దాడులకు దిగారు. అయినా అఫ్ఘాన్ మహిళలు వెరవక ముందుకు సాగారు. వీరిలో చాలామంది మహిళలు ముఖానికి ముసుగులు ధరించలేదు. తాలిబన్ల చర్యతో మహిళలకు ఎన్నో ఇక్కట్లు మొదలైనాయి. దాదాపు పది వేలకు పైగా సెకండరీ విద్యకు దూరమయ్యారు. వారు పాఠశాలలకు రాకుండా అడ్డుకున్నారు. అందునిమిత్తమే మహిళలు కూడా తాము చేస్తున్న ఉద్యోగాలు వదిలిపెట్టారు. ఇలా మహిళలను తాలిబన్లు తీవ్రంగా అడ్డుకుని, వారిప్రగతి, పురోగతి, చైతన్యం గ్రహించకవారిపై హింసాత్మక దాడికి దిగటం మూర్ఖమైన చర్య. తాలిబన్ల చర్యలు మహిళా ప్రగతికి ఆటంకం, దీనివల్ల అభివృద్ధి కుంటుపడుతుంది. దేశాలు సహకరించవు అప్పుడు అఫ్ఘాన్ ఒంటరై తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడాలి. కనుక తాలిబన్లు ఇప్పటికైనా కళ్లుతెరచి మహిళలకు స్వేచ్ఛ కల్పించి, వారి హక్కులు కాపాడతారని, తద్వారా అఫ్ఘాన్ మహిళలు ఏదేశానికి తీసిపోకుండా అన్ని రంగాలలో ప్రగతిని సాధిస్తారు. ●

# అభ్యసన సాధనకు పూర్వ ప్రాథమిక విద్యే పునాది!

మల్లాడి శ్రీనగేష్

విద్యకు, విద్యార్థికి ప్రాథమిక విద్యయే పునాది. పునాది లేని చదువులవల్ల పై తరగతులలో విద్యార్థులు తరగతి లేదా వయసువారీ అభ్యసనా సామర్థ్యాలను సాధించలేరనేది నిర్వివాదాంశం. కొవిడ్ వలన బడులు మూతపడడం లేదా పిల్లలు పాఠశాలలకు దూరం కావడం వల్లనేకాదు, కరోనా ముందు కూడా విద్యార్థుల విద్యాసామర్థ్యాల గురించి ఎన్నో కథనాలు వచ్చాయి. అసరు నివేదిక, రాష్ట్రస్థాయి, నాస్ వంటిజాతీయ అధ్యయనాలు పిల్లల అభ్యసనాస్థాయి పెరగాలని అందుకు పాఠశాల యాజమాన్యాలు స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు సాగాలని హెచ్చరికలు చేస్తూనే ఉన్నాయి. ఉపాధ్యాయుల శిక్షణ, కొత్త బోధనావ్యూహాలు తగిన ప్రణాళికల అవశ్యకతను నిపుణులు సూచిస్తూనే ఉన్నారు. ఈ పరిస్థితులను చక్కదిద్దేలోపు కరోనా లాంటి ఉపద్రవం విద్యార్థులకు మరిత భారాన్ని చేర్చింది. ఆన్‌లైన్ విద్య అందుబాటులోకి వచ్చినప్పటికీ సుమారు 60 శాతం మంది విద్యార్థులకు అందని ద్రాక్షలా పరిణమించింది. దీనికితోడు ఒకేసారి బడులు తెరిచేనాటికి పిల్లలు బడిమానేయడం, బడిపట్ల విముఖత వంటి సమస్యలు తలెత్తుతున్నాయని ఎన్నో అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. దానికి తోడు రెండు సంవత్సరాలు బడులు తెరవలేదు గనుక పిల్లల అభ్యసనను అనుకున్న స్థాయిలో పునరుద్ధరించడానికి ముందస్తు ప్రణాళికలు లేకపోవడం, దానికి కావలసిన నిధులు, సిబ్బంది, ప్రత్యేక శిక్షణ కూడా కొరవడటం వలన అభ్యసనాల అంతరం పెరిగిందని చెప్పకతప్పదు. ప్రణాళికాబద్ధమైన పఠన కొరవడితే కోల్పోయిన సామర్థ్యాలను తిరిగి పొందడం పిల్లలకు కష్టతరం. ఉపాధ్యాయులకు ఒక పెద్ద సవాలు కూడా. అంతేకాదు ఆర్థికస్తోమత లేని కుటుంబాలు, నిరక్షరాస్యతలో ఉన్న కుటుంబాల పిల్లలు ఇటు చదువు రాక, ఉత్తీర్ణత పొందిన తరగతికి సరితూగక తీరని మానసిక ఒత్తిడితో పాఠశాల, చదువు పట్ల భయం, నిర్లక్ష్యం దానికితోడు పరుగులు పెట్టించే అకడమిక్ కాలెండర్ వంటి అంశాలు ఆతృతను కలిగించాయే తప్ప పిల్లలకు ప్రశాంతతను అందించలేకపోయాయి. అభ్యసన అంచెలంచెలుగా ఆకళింపు చేసుకునేలా జరగాలి తప్ప బట్టీ విధానంతో మార్కులే ప్రామాణికంగా చదివితే విద్యార్థికి ఎంతమాత్రం పరిణతి లభించదు. అందుకే నూతన విద్యావిధానం విద్యార్థులకు పటిష్ట పునాది దిశగా పూర్వ ప్రాథమిక విద్య ప్రాధాన్యతను చాటిచెప్పింది. ఎందుకనగా ఐదు సంవత్సరాలు పూర్తి అయిన బాలలు ఎటువంటి పునాది లేకుండా 1వ తరగతిలో ప్రవేశించడం వలన ఇప్పుడున్న విద్యాసరళి సరితూగడం, తద్వారా తరగతి వారీ సామర్థ్యాలను సులభంగా సాధించడం ఎంతో జటిలమని ఎంతో మంది నిపుణులు ఎన్నడో విశదీకరించారు. నిజానికి శిశు విద్యకు వెచ్చించే నిధుల వల్ల బహుళ ప్రయోజనాలు కలుగుతాయని, దీనివల్ల బాలల అభ్యసనలో పటిష్టమైన పునాది ఏర్పడుతుందని తద్వారా బాలలు 1వ తరగతిలో ప్రవేశించే నాటికి పాఠశాలకు సమాయత్తం మాత్రమే కాదు అభ్యసనలో కూడా ముందుంటారనేది ప్రధాన నమ్మకం. ఎందుకంటే 90 శాతం మానసిక పరివర్తన



బాలల్లో ఐదు సంవత్సరాల వయసులోపు ఎక్కువ జరుగుతుందని అనేక అధ్యయనాలు కూడా తెలియపరిచాయి. బాలలకు బాల్య దశలోనే ఒక సుస్థిరమైన అభ్యసనా పునాదిని వేయడానికితద్వారా ప్రాథమిక దశలో ఇప్పుడు ఎదుర్కొంటున్న అభ్యసనాపరమైన సమస్యలు రాకుండా ఆది నుండి ఒక ప్రణాళికబద్ధమైన ప్రక్రియతో విద్యార్థి విద్యాసామర్థ్యాలు సాధించడానికి పూర్వ ప్రాథమిక విద్య ఒక ప్రధాన భూమికయని నొక్కి వక్కాణించింది. ఏది ఏమైనా ఈ విద్యావిధానంలో పూర్వ ప్రాథమిక విద్యకు ఒక ప్రధాన భూమికి ద్వారా ఐదు సంవత్సరాలు ఫౌండేషన్ కోర్సును ప్రవేశపెట్టింది. అనగా వయసు 3–8 వరకు ఉన్నపిల్లలు మూడు సంవత్సరాల శిశువిద్యతో 1వ తరగతి, 2వ తరగతులను శిశువిద్యతో జోడించింది. అనగా ఈ విద్యాస్థాయిని ఒక ప్రత్యేక పూర్వ ప్రాథమిక స్థాయి విద్య కేంద్రంగా పరిగణించి పాఠశాల విద్యాశాఖతో పూర్వ ప్రాథమిక విద్యాభ్యాస బాధ్యతను అనుసంధానం చేసింది. దీని ద్వారా ప్రతి విద్యార్థికి పూర్వ ప్రాథమిక విద్య సమపాళ్లలో లభిస్తే ప్రాథమిక పాఠశాల స్థాయి చేరేసరికి తరగతి, వయసు వారీ సామర్థ్యాలను సాధించడం సులభం. అంతేకాదు ఆర్థికస్తోమత లేని కుటుంబాలు పూర్వ ప్రాథమిక విద్యావసతిని తమ పిల్లలకు కల్పించలేకోవడం వలన సబ్జెక్టువారీ సామర్థ్యాల్లో వెనుకంజ వేయడం తద్వారా బడిపట్ల ఆసక్తి లేకపోవడం, బడిమానేయడం వంటి ప్రమాదాలు ఉన్నాయి అనేది నిర్వివాదాంశం. ఇవన్నీ పరిగణనలోనికి తీసుకొని నూతన విద్యావిధానం సాంకేతిక విద్య, మాతృభాషలో విద్యవంటి సూక్ష్మ అంశాలను కూడా పరిగణనలోకి తీసుకున్నది. విద్యార్థులు నిపుణుల అంచనాల మేర సమగ్రాభివృద్ధిని సాధించాలంటే పాఠశాల విద్యాశాఖ, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ కలసి సమన్వయంతో బాలల సమగ్రాభివృద్ధికి కృషిచేయాలి. పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేయడం ద్వారా ప్రాథమిక విద్యలో ఎదురవుతున్న అభ్యసనా సామర్థ్యాల సమస్య ఎగువ తరగతులకు వెళ్లేకొలది వయసు, తరగతివారీ విద్యాసామర్థ్యాలను సాధించడం అనేది పూర్వ ప్రాథమిక విద్య ప్రధాన భూమికయని ప్రభుత్వం, తల్లిదండ్రులు బోధనా సిబ్బంది గ్రహించి తగు ప్రణాళికలను రూపొందించాలి. అప్పుడే నూతన విద్యావిధానంలో పూర్వ ప్రాథమిక విద్య అనగా ఐదు సంవత్సరాల ఫౌండేషన్ కోర్సు ఫలితం విద్యార్థి ప్రగతి ప్రత్యక్షంగా కనిపిస్తుంది. దీనికి తల్లిదండ్రులు, సమాజం, పాఠశాల యాజమాన్య కమిటీలు తమ వంతు భాగస్వామ్యాన్ని తప్పక కనబరచాలి. తమ పిల్లలు అనుకున్న స్థాయిలో చదువుతున్నారా, క్రమం తప్పక పాఠశాలకు వెళుతున్నారా అనే పర్యవేక్షణతోబాటు మానసిక ఒత్తిడి లేని వాతావరణాన్ని కల్పించాలి. ఆటలు, పాటలు, డ్రాయింగ్, పెయింటింగ్, కథలు వినడం, రచించడం, లైబ్రరీ,పుస్తక పఠనం,రీడింగ్, తోటి విద్యార్థులతో కలిసిమెలిసి మెలగడం, నూతన విషయాల వైపు దృష్టి సారించడం వంటి జీవన నైపుణ్యాల తర్ఫీదు కూడా ప్రతి పాఠశాలలో జరగాలి. ప్రతి విద్యార్థికి మౌలిక భాష, గణిత శాస్త్ర నైపుణ్యాలు చిన్నప్పటి నుంచి అనగా మూడు సంవత్సరాల నుండి చిన్న పిల్లల్లో పునాదిగా ఉండేలా తల్లిదండ్రులు విద్యావ్యవస్థ సంసిద్ధంగా ఉండాలి. దీనివలన పాఠశాల ప్రవేశానికి సంసిద్ధత, ప్రాథమిక స్థాయి నుండి అభ్యసనలో ముందంజలో ఉండడం తద్వారా విద్యార్థులు తాను కొనసాగించాల్సిన ప్రయాణాన్ని తమకు తామే నిర్ణయించుకునే స్వతంత్రతను పొందుతారు. జీవన నైపుణ్యాలతో విజేయులై నిలుస్తారు. ●



గుంటూరు వార్త



# సిఎం జగన్ పాలనలో సర్వతోముఖాభివృద్ధి

**గుంటూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త ప్రతినిధి:** పరిపాలన సౌలభ్యం, సుపరిపాలన వ్యవహారంలోప్రజలకుజిల్లా కేంద్రం చేరువ చేయుట కోసం , ప్రజల సంతృప్తి స్థాయి కొరకు పార్లమెంట్ నియోజకవర్గ ప్రాతిపదికన జిల్లా పునర్విభజన చేయటం జరిగిందని రాష్ట్రరెవెన్యూ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. సోమవారంస్థానిక పోలీసు కవాతు మైదానంలో జరిగిన 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో మంత్రి ధర్మాన జాతీయ పతాకావిష్కర చేసి, పోలీసు దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి , జడ్పీ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా, స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్న శుభసందర్భంగా జిల్లా ప్రజలకు , ప్రజాప్రతినిధులకు, న్యాయాధీశులకు, అధికారులకు, స్వచ్ఛంద సంస్థలకు, మహిళలకు, యువతీ యువకులకు, చిన్నారులకు, స్వాంత్ర్య సమరయోధులకు, పత్రికా ప్రతినిధులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు.. జిల్లాలో పెందనందిపాడులో జరిగిన సహాయ నిరాకరణోద్యమం, సైమన్ కమీషన్ వ్యతిరేకంగా గుంటూరు, తెనాలి పట్టణాల్లో జరిగిన ఆందోళనలు, క్విట్ ఇండియా ఉద్యమకాలంలో 7 మంది తెనాలి ప్రజలు ప్రాణత్యాగాలు చేయటం ద్వారా దేశ స్వాంత్ర్యఉద్యమంలో గుంటూరుజిల్లా ఒక ప్రముఖ పాత్రను పోషించి ప్రత్యేక కల్పించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని , జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు సక్రమంగా అమలుచేయటానికి కృషిచేస్తామన్నారు. భారత జాతి పిత మహాత్మా గాంధీ కలలు గన్న గ్రామస్వరాజ్యంలో భాగంగా ప్రభుత్వ సేవలు , సంక్షేమ పథకాలు ప్రతి ఇంటి

## గ్రామస్వరాజ్యంలో భాగంగా ప్రతిఇంటి ముంగిటకే సంక్షేమ ఫలాలు
## పరిపాలనా సౌలభ్యం కోసమే జిల్లాల పునర్విభజన
## స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో ఇన్‌చార్జి మంత్రి 'ధర్మాన'





ఎమ్మెల్యేలు మద్దాళి గిరిధర్, షేక్ మహమ్మద్ ముస్తఫా, డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి, జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, గుంటూరు నగరపాలకసంస్థ కమీషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్‌కలెక్టర్ నిధి మీనా పాల్గొన్నారు.. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంత్రి ధర్మాన సందేశమిస్తూ స్వాతంత్ర్యం సాధించుకుని 75 సంవత్సరాలు పూర్తిచేసుకుని 76వ స్థానంలో నిలిచిందన్నారు.. ఈ వజ్రోత్సవ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సమరయోధులకు మరియు అమరవీరులకు నివాళులు అర్పిస్తున్నానని అన్నారు.. ఎందరోమహానుభావుల పోరాటం త్యాగం, కృషిఫలితంగా 1947 ఆగస్టు 15వ తేదీన మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. జిల్లా అభివృద్ధి కోసం రాష్ట్ర సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా నాకు అవకాశం



ముంగిటకే పారదర్శకంగా, వేగవంతంగా అందించటం కోసం సచివాలయంవాలంటీర్ వ్యవస్థను ప్రవేశ పెట్టటం జరిగిందన్నారు.. జిల్లాలో 262 గ్రామ సచివాలయాలు, 306 వార్డు సచివాలయాలు ఏర్పాటు చేసిన 5 వేల 33 మంది సచివాలయ సిబ్బందిని, 11 వేల 87 మంది వాలంటీర్లను నియమించి, తద్వారా ప్రజల అవసరాలను తక్షణమే నెరవేర్చటానికి 334 సవేలు ఒకే చోట లభించే విధంగా చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు.. జిల్లాలోకరోనా వ్యాప్తి నివారణలో తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పగలు, రాత్రి, కష్టపడి పనిచేసిన జిల్లా యంత్రాంగానికి మెడికల్ పోలీసుల, రెవెన్యూ, పారిశుద్ధ్య, సిబ్బంది ఇతర జిల్లా అధికారులకు వారి సిబ్బందికి వాలంటీర్లకు దాతృత్వంతో సహాయపడిన దాతలకు అభినందనలు తెలుపుతున్నానన్నారు. జిల్లాలో వివిధ శాఖలకు సంబంధించి ప్రగతి నివేదికను మంత్రి వివరించారు..

**దేశభక్తిని చాటేలా సాగిన సాంస్కృతిక ప్రదర్శనలు:**

జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమంలు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను కీర్తిస్తూ,, దేశభక్తిని చాటేలా కొనసాగాయి.. పెదకాకాని జిల్లా పరిషిత్ పాఠశాల, గుంటూరు భాష్యం హైస్కూల్, శ్రీ వెంకటేశ్వర బాలకుటీర్, సెయింట్ జోసఫ్ హైస్కూల్, సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, లిటిల్‌ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు దేశభక్తి గీతాలకు నృత్యాలు చేశారు. ప్రభుత్వం శాఖల్లో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, ఉదోయగులు, సిబ్బందికి రాష్ట్ర రెవెన్యూ , రిజిస్ట్రేషనర్లు మరియు స్టాంప్స్ శాఖ మంత్రి , జిల్లా ఇన్‌చార్జి మంత్రి ధర్మాన, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి,జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్, సంయుక్త కలెకల్టర్ జి.రాజకుమారి, తెనాలి సబ్‌కలెక్టర్ డాక్టర్ నిధి మీనా, గుంటూరు నగరపాలక సంస్థ కమిసనర్ కీర్తి చేకూరిలతో కలిసి ప్రశంసా పత్రాలు అందించారు. శకటాల ప్రదర్శనలో జిల్లా పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శకటానికి మొదటి బహుమతి, జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష శకటంకు ద్వితీయ బహుమతి, జిల్లా వ్యవసాయ శాఖ శకటానికి మూడవ బహుమతిని మంత్రి అందించారు.. సాంస్కృతిక ప్రదర్శనలో సెయిట్ జోసఫ్ హైస్కూల్ విద్యార్థులకు మొదటి బహుమతి, శ్రీ వెంకటేశ్వర బాలకుటీర్ విద్యార్థులకు ద్వితీయ బహుమతి, సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు విద్యార్థులకు తృతీయ బహుమతులను అందించారు.. అనంతరం ప్రభుత్వ పథకాలపై స్టాల్స్‌ను ఏర్పాటుచేశారు.. కార్యక్రమంలో గ్రంథాలయ పరిషత్ సంస్థ చైర్మన్‌మందపాటి శేషగిరిరావు, మార్కెట్ యార్డు చైర్మన్ చంద్రగిరి ఏసురత్నం, రాష్ట్రకుమ్మరి శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ పురుషోత్తం, జిల్లా అడిషనల్ ఎస్పీ అనిల్,జిల్లా రెవెన్యూ అధికారి కె.,చంద్రశేఖరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లలిత, డిప్యూటీ కలెక్టర్ భాస్కర్‌నాయుడు, గుంటూరు ఆర్డీఒ ప్రభాకరరెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పూర్ణచంద్రరావు, గుంటూరు పశ్చిమ మండల తహశీల్దార్ సాంబశివరావు, గుంటూరు తూర్పు మండల తహశీల్దార్ రిజ్వాన్, జిల్లా అధికారులు, జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యులు, పోలీసు అధికారులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు. వ్యవసాయశాఖ నివేదికను వివరిస్తూ ఈ ఏడాది నైఋతి ఋతుపవనాల ద్వారా 362.9 మీమీ వర్షపాతం నమోదు కాబటి, ఖరీఫ్ సీజనులో సాధారణ విస్తీర్ణమైన ఒక లక్ష 40వేల 192 హెక్టార్లకు గాను 70వేల 302 హెక్టార్ల విస్తర్ణంలో పంటలు, ఇప్పటికే సాగుచేయటం జరిగింద న్నారు. నవరాత్నాల్లో భాగంగా వైఎస్ఆర్ రైతుభరోసా పథకం ద్వారా జిల్లాలోని ఒక లక్ష 12వేల మంది అర్హత కలిగిన రైతు కుటుంబాలకు ఈ ఏడాదిలో తొలివిడతగా, 7,500 చొప్పు 84కట్లో 63 లక్షల రూపాయలు రైతుల ఖతాలకు జమచేయటం జరిగిందన్నార. గడిచిన 3 సంవత్సరాల్లో ఒక్కరైతు భరోసా-పి,. ఎం.కిసాన్ పథకం ద్వారా 479 కోట్ల 41 లక్షల రూపాయల మొత్తాన్ని రైతులకు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయటమైనదన్నారు..249 రైతు భరోసా కంద్రాలు ఏర్పాటు చేసి వాటి ద్వారా ఈ ఏడాది 2వేల 214 క్వింటాళ్ల పచ్చిరొట్ట వరి విత్తనాలు మరియు 24 వేల 422 క్వింటాళ్ల పత్తి, మిరప విత్తనాలను రైతులకు పంపిణీ చేయటం జరిగిందన్నారు. ఇప్పటివరకు 46వేల 260 మెట్రిక్ టన్నుల ఎరువులున రైతులకు అందుబాటులో ఉంచి, 14వేల 554 మెట్రిక్ టన్నుల ఎరువులను రైతులకు అందించటం జరిగిందన్నారు.. జిల్లాఒ 2021-22 ఏడాదికి 87 కోట్ల 37 లక్షల విలువైన 42వేల 34 టన్నుల వరిధాన్యం, 2కోట్ల 21 లక్షలు విలువైన 432.3 టన్నుల అపరాలు, 7వేల 587 మంది రైతుల వద్ద నుంచి రైతు భరోసా కేంద్రాల ద్వారా సేకరించటం జరిగిందన్నారు.



## ఆకట్టుకున్న ఛాయాచిత్ర ప్రదర్శన

గుంటూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త డెస్క్: స్థానిక పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భారతదేశ స్వాతంత్ర్య సమరం, స్వాతంత్ర్య సమరయోధులు, ఆజాదీకా అమృత్ మహోత్సవ్ హర్‌ఘర్ తిరంగా కార్యక్రమలో భాగంగా జిల్లాయంత్రాంగం చేపట్టిన కార్యక్రమాలపై జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ, పర్యాటక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో







ఏర్పాటు చేసిన ఛాయా చిత్ర ప్రదర్శనను జిల్లా కలెక్టర్ ఎం. వేణగోపాల్‌రెడ్డి, జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్, సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి, తెనాలి సబ్‌కలెక్టర్ నిధి మీనా, నగరపాలక సంస్థ కమీషనర్ కీర్తిచేకూరి తిలకించారు.. స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, అధికారులు, ప్రజలు ఛాయా చిత్ర ప్రదర్శనలో పెట్టిన ఫొటోలను చాలా ఆసక్తిగా తిలకించారు.

**ప్రశంసాపత్రాలు అందుకున్న సమాచార శాఖ ఉద్యోగులు**

విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ ఉపసంచాలకులు అబ్దుల్ రఫీక్, పబ్లిక్ రిలేషన్ అధికారి వై.వెంకటేశ్వర్లు, ఆడియో విజువల్ సూపర్‌వైజర్ ఏవి కృష్ణయ్య, ఫొటోగ్రాఫర్ కె.విజయరాజు, వీడియోగ్రాఫర్ బి.రాజశేఖర్, ఓఎస్ షేక్, దరియావలి మంత్రి ధర్మాన చేతులమీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

## రోడ్డు ప్రమాదంలో నలుగురి మృతి

గుంటూరు క్రైం, ఆగస్టు 15, ప్రభాతవార్తః గుంటూరు శివారు 16వ నెంబరు జాతీయ రహదారిపై ప్రత్తిపాడు మండలం తుమ్మలపాలెం సమీపంలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రోడ్డుపై నిలిపిన లారీని వెనుక నుంచి వస్తున్న కారు ఢీకొట్టింది. సంఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురిలో ముగ్గురు అక్కడే మృతి చెందారు. మరొక యువతి గుంటూరు ప్రభుత్వ వైద్యశాల్లో చికిత్స



పొందుతూ మృతి చెందినది. కారు గుంటూరు నుంచి చిలకలూరిపేట వైపుకు వెళుతుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకొంది. కారులో ఇద్దరు యువకులు, ఇద్దరు యువతులు ఉన్నారు. ప్రమాదంలో కారులో ఉన్న నలుగురు వ్యక్తులు చనిపోవడంతో మృతులను గుర్తుపట్టడం పోలీసులకు కష్టతరమైనది. కారు నెంబరు ఆధారంగా కొంత మేర దర్యాప్తుచేపట్టారు. మృతులు విజయవాడకు చెందిన గౌతమ్‌రెడ్డి, కాకినాడకు చెందిన చైతన్య పవన్, విశాఖపట్నంకు చెందిన పావని, సౌమికలుగా గుర్తించారు. మరొక యువతి ఆచూకీ గుర్తించాల్సి ఉంది. వీరంతా 2019 వరకు విశాఖపట్నంలోని ఆర్కిటెక్ కళాశాలలో చదువు పూర్తిచేసినట్లు సమాచారం. విహార యాత్రకు చెన్నై తదితర ప్రాంతాలకు వెళ్లాలని గౌతమ్‌రెడ్డి తన తండ్రి కారు తీసుకొని బయలుదేరినట్లు సమాచారం. విషయం తెలిసిన వెంటనే సౌత్ డీఎస్పీ ప్రశాంతి, ప్రత్తిపాడు సీఐ సుబ్బారావు తదితరులు హుటాహుటిన సంఘటనాస్థలానికి వెళ్లారు. కారు అధిక వేగంతో వెళ్లడం వల్ల అదుపుతప్పి లారీని ఢీకొట్టినట్లుగా పోలీసులు గుర్తించారు. ప్రత్తిపాడు పోలీసులు పూర్తి వివరాలు సేకరించేపనిలో నిమగ్నమైనారు. సంఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు సౌత్ డీఎస్పీ ప్రశాంతి తెలిపారు.









## కలెక్టరేట్‌లో ఘనంగా జాతీయ పతాకావిష్కరణ

**గుంటూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త ప్రతినిధి:** 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆవిష్కరించారు.



తొలుత మహాత్మాగాంధీ చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు..సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భాస్కర్‌నాయుడు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లలిత, కలెక్టరేట్ ఎఒ పూర్ణచంద్రరావు, సెక్షన్ పర్యవేక్షకులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈసందర్భంగా పాఠశాల విద్యార్థులు మిఠాయిలు పంచిపెట్టారు.

**స్వాతంత్ర్య వేడుకల్లో ప్రశంసాపత్రం అందుకుంటున్న అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది**













## శానిటరీ ఇన్స్పెక్టర్ రామచంద్రరావుకు ఉత్తమ సేవా పురస్కారం

**తెనాలి, ఆగస్టు 15, ప్రభాతవార్త:** విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకుగాను స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో తెనాలి మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావుకు ఉత్తమ సేవా పురస్కారం లభించింది. ఈ సందర్భంగా పోలీస్‌పేరెడ్ గ్రౌండ్‌లో సోమవారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రెవెన్యూ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ధర్మాన ప్రసాదరావు, కలెక్టర్ ఎం వేణుగోపాలరెడ్డి జాయింట్ కలెక్టర్ జి రాజకుమారి చేతుల మీదుగా ఆయన సేవా పురస్కారం అందుకున్నారు. అంకిత భావంతో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించినందుకుగాను ఈ పురస్కారం లభించిందని రామచంద్రరావు తెలియజేశారు.



# బాపట్ల జిల్లా వార్త

● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

## కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా 76వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు

**తెనాలి, ఆగస్టు 15, ప్రభాతవార్త :** దేశానికి స్వాతంత్ర్యం సముపార్జించిన మహనీయుల జీవితాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్‌పార్టీ తెనాలి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చందు సాంబశివుడు పేర్కొన్నారు. స్థానిక మారీస్‌పేటలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని జెండా వందనం చేశారు. అనంతరం దేశ స్వాతంత్ర్యం కోసం కాంగ్రెస్‌పార్టీ చేసిన కృషిని గుర్తు చేశారు. కార్యక్రమంలో పి నాగసూర్య శశిధరరావు, పెనుగొండ శివకుమార్, ఎన్ మల్లికార్జునరావు పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కిలారిపై ఇన్‌చార్జి మంత్రికి ఫిర్యాదు

**-ఎమ్మెల్యే చర్యల వల్ల పార్టీ భూస్థాపితం- టిడిపి, జనసేనకు కొమ్ము కాస్తున్న ఎమ్మెల్యే- ఎమ్మెల్యే కిలారి రోశయ్య అవినీతిపై విచారణ చేపట్టాలి**

**పొన్నూరు, ఆగస్టు 15,ప్రభాతవార్త:** ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ఆగడాలు, నియంతృత్వ పోకడలపై అధిష్టానం దృష్టి సారించకపోతే పొన్నూరు నియోజకవర్గంలో పార్టీ భ్రష్టు పట్టిపోతుందంటూ వైకాపా నాయకులు, కార్యకర్తలు జిల్లా ఇన్‌చార్జి మంత్రి ధర్మాన ప్రసాదరావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఇప్పటికై ఈ విషయంపై సజ్జల రామృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షురాలు మేకతోటి సుచరితకు విన్నవించడం జరిగిందని అర్జీలో పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన దగ్గర నుంచి కిలారి వెంకట రోశయ్య పార్టీ వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నారన్నారు. వైకాపా క్యాడర్ అంతా కిలారికి దూరంగా ఉందన్నారు. పార్టీ కోసం పనిచేసిన వైసీపి క్యాడర్‌ను దూరం చేస్తూ, టిడిపి, జనసేన నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తూ తన స్వార్ధం కోసం, స్వలాభం కోసం, డబ్బే పరమావధిగా పనిచేస్తూ పార్టీలో ప్రతిచోట గ్రూపులు తెచ్చి గొడవలకు కారణమవుతున్నారన్నారు. పదవులు, ఉద్యోగాలు అన్ని కూడా స్థానిక నాయకులను సంప్రదించకుండా, ఇష్టారాజ్యంగా టిడిపి, జనసేన వారికి అమ్ముకొంటున్నారని, స్థానిక ఎన్నికల్లో కూడా బేరాలుపెట్టి, వైసీపి టిడిపి అని లేకుండా ఎవరు డబ్బులు ఎక్కువ ఇస్తే వారికి సర్పంచి, ఎంపిటిసి, జడ్పీటీసీ తదితర పదవులను కట్టబెట్టారన్నారు. కొన్ని చోట్ల క్యాడర్ అడ్డం తిరగడంతో రెబల్స్‌గా పోటీ చేసి గెలిచారన్నారు. గోళ్ళమూడిపాడు గ్రామంలో టిడిపి నాయకుల వద్ద రూ.20లక్షలు తీసుకొని పంచాయితీ ఎన్నికల్లో పోటీ కూడా పెట్టలేదన్నారు. దీనిని వ్యతిరేకించి నామినేషన్ వేసిన వైసీపి నాయకులపై అక్రమ కేసులు పెట్టి, భయపెట్టి నామినేషన్ విత్‌డ్రా చేయించి, టిడిపి సర్పంచిని ఏకగ్రీవం చేశాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి కృషి చేసిన వారికి కూడా విలువలు ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో వైకాపా నాయకులు వస్తే పనులు చేయవద్దని, తనకు తెలియకుండా ఏ పనిచేసినా అధికారులు ఇబ్బందుల్లో పడాల్సి వస్తుందని భయపెట్టారని చెప్పారు. వైకాపా నాయకులు అందరి ముందు దుర్భాషలాడుతూ అవమానపరుస్తున్నాడన్నారు. మహిళలను కూడా అసభ్యపదజాలంతో ధూషిస్తున్నాడని, కొంత మంది నాయకులను కొట్టడం కూడా చేశాడని వినతిలో తెలిపారు. టిడిపి నాయకుల ఆధ్వర్యంలో గ్రావెల్ తవ్వకాలు ప్రోత్సహించడం, రేషన్ మాఫియాకు సహకరించడం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే అవినీతి, అక్రమాల కారణంగా ప్రజల్లో పార్టీపై, ప్రభుత్వంపై తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తం అవుతుందన్నారు. పొన్నూరు నియోజకవర్గంలో ముస్లీం ఓట్లు 30వేలు, దళితుల ఓట్లు 50వేలు, సుమారుగా ఉన్నాయన్నారు. వీరంతా వైకాపాకు ప్రధాన ఓటు బ్యాంకుగా ఉనా న్నరని పేర్కొన్నారు. కిలారి ఈ వర్గాలపై అక్రమ కేసులు బనాయించడం, రౌడీషీట్లు ఓపెన్ చేయించడం వంటి వాటికి పూనుకొంటున్నాడన్నారు. ఎమ్మెల్యే కిలారి అవినీతి అక్రమాలపై విచారణ చేయించి నిజాలు తెలుసుకొని పార్టీని కాపాడాలని ఇన్‌చార్జి మంత్రి ధర్మాన ప్రసాదరావుకు విన్నవించారు. ఫిర్యాదు చేసినవారిలో పెదకాకాని అధ్యక్షుడు గొట్టిముక్కల పూర్ణచంద్రరావు, రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం ప్రసాదరావు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి దక్కుమళ్ళ రవి, మైనార్టీసెల్ మాజీ అద్యక్షుడు షేక్ నాజర్, పక్షుల కేంద్రం ఛైర్మన్ పి.అనీల్‌కుమార్, మండల యూత్ అద్యక్షుడు అన్నవరపు కృష్ణచైతన్య, కె.హరిబాబు, అబ్దుల్లా తదితరులున్నారు.



ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య చర్యలపై జిల్లా ఇన్‌చార్జి మంత్రికి ఫిర్యాదు చేస్తున్న వైకాపా నాయకులు

# బాపట్ల జిల్లాలో అత్యంత వైభవంగా 76వ గణతంత్ర వేడుకలు

**బాపట్ల, ఆగస్టు15, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో పాలనను ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి నూతన జిల్లాలను ఏర్పాటు చేశారని. జగనన్న పాలన దేశానికే అదర్శవంతమని జిల్లా ఇన్‌చార్జ్‌మంత్రి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. స్వాతంత్ర ధినోత్సవ వజ్రోత్సవాలను పురస్కరించుకుని నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో కన్నుల పండుగగా సోమవారం నిర్వహించారు. ఎస్పీ కార్యాలయంలోని పోలీసు కవాతు మైదానంలో నిర్వహించిన వేడుకలు అంబరాన్ని తాకాయి. తొలుత నూతన జిల్లా లో ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ జాతీయ పతాకాన్ని తొలిసారిగా అవిష్కరించి గౌరవ వందనం చేశారు. మువ్వన్నెల పుష్పాలతో ప్రత్యేకంగా అలరించిన వాహనంలో మంత్రి పోలీసు కవాతు మైదానంలో పర్యటించి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లా అభివృద్దిలో పౌరులంతా భాగస్వాములు కావాలన్నారు. బాపట్ల సర్వోతోముఖాభివృద్ధికి అందరూ కలిసి రావాలన్నారు. జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమర్ధవంతంగా అమలు చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. స్వాతంత్రోధ్యమంలో బాపట్ల జిల్లా వాసుల శ్రమని ఆయన ప్రశంసించారు. ఇంటివద్దకే పాలన తేచ్చే విధంగా గ్రామ, వార్డు సచివాలయాలను సిఎం సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారన్నారు. సోంత ఇళ్లులేని నిరుపేదలందరికి ఇంటి పట్టాలు ఇచ్చి గృహనిర్మాణ పదకం ద్వారా పక్కా గృహాలను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. మత్స్యకారుల అభివృద్ధి కొసం రూ.902 కోట్లతో నిజాంపట్నం షిపింగ్ హార్బర్ మంజూరు చేసిందన్నారు. జలజీవన్ మిషన్ నిధులతో 960 అవాసాలలో ఇంటింటికి మంచినీటి కుళాయిలతో సురక్షిత నీటిని పంపిణి చేయడానికి అభివృద్ధి కార్యక్రమాలుజరుగు తున్నాయన్నారు. నాడు-నేడు రెండవ విడతలో 550 పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామాల్లో ప్రభుత్వ భవనాలు నిరి ్మస్తూ నిరుపేదలకు ఉపాధి కల్పిస్తున్నామన్నారు. సీజనల్ వ్యాదుల నియ ంత్రణకు అన్ని ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. కోవిడ్ వైరస్‌ను నియంత్రించడంలో యంత్రాంగం చేసిన కృషిని ఆయన అభినందించారు. కోవిడ్ ముందస్తు టీకాతో ప్రజలు ఆరోగ్యం సుభీక్షంగా ఉంటుందన్నారు .వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పదకం ఉచితంగా నాణ్యమైన వైద్యం అందిస్తున్నామన్నారు. అనంతరం బాపట్లకు చెందిన స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులను ఆయన దుశ్శాలువాలతో ఘనంగాసత్కరిఒచారు. అధికారులు బారీస్థాయిలో వేడుకలను నిర్వహించడంతో తిలకించెందుకు ప్రజలు అధిక సంఖ్యలో మైదానానికి చేరుకున్నారు. చిన్నారుల కేరింతలతో మైదానం అంతా త్రివర్ణ పతకాలు రెపరెపలాడాయి. శాంతిని కోరుతూ మంత్రి కోట్టు సత్యనారాయణ, శాసన సభ ఉపసభాపతి కోనా రఘుపతి, రాజ్యసబ సభ్యులు మెపిదేవి వెంకటరమణ, ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్. ఎస్పీ వకుల్‌జిందాల్ శాంతి కపోతాలను ఏగురవేశారు. ఈ కార్యక్రమంలో ఉప సభాపతి కోనా రఘుపతి, రాజ్యసభ సభ్యులు మెపిదేవి వెంకటరమణ, శాసనమండలి చీఫ్‌విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ వకుల్ జిందాల్, జెసి కె.శ్రీనివాసులు, , డిఆర్ఓ పెద్దిరోజా, బాపట్ల, చీరాల ఆర్‌డివోలు రవీంధర్.పి సరోజిని, జిల్లా అధికారులు, అనదికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



స్వాతంత్ర్య వేడుకల దృశ్యాలు

## ఆర్మీ జవాన్ల సేవలు నిరుపమాణం

### - జనసేన జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు

**పొన్నూరు, ఆగస్టు 15,ప్రభాతవార్త:** సరిహద్దుల్లో ఆర్మీ జవాన్లు నిర్వహిస్తున్న సేవలు నిరుపమాణమని జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు అన్నారు. జనసేన కార్యాలయం వద్ద జరిగిన ఆర్మీ జవాన్ల సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశ ప్రజలంతా నింపాదిగా ఉన్నారంటే అది సరిహద్దుల్లో పహరా కాస్తున్న జవాన్ల చలవేనన్నారు. ఈ విషయాలను ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. పదవీవిరమణ పొందిన జవాన్లను సత్కరించడం ఎంతో అభినందనీయమన్నారు. తొలుత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీర సైనికులకు రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో యరసాని నాగభూషణరావు, షేక్ కరీముల్లా, షేక్ నూరి, శ్రీధర్, షేక్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రణతికి ఉత్తమ ప్రశంసాపత్రం

**పొన్నూరు, ఆగస్టు 15,ప్రభాతవార్త:** తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ప్రణతి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ ప్రశంసాపత్రాన్ని అందుకొన్నారు. తహశీల్దార్



కార్యాలయంలో ఉత్తమ సేవలు అందించిన నేపథ్యంలో ఈ ప్రశంసాపత్రం అందుకొన్నట్లు తెలిసింది. కార్యాలయానికి నిత్యం వివిధ పనులపై వచ్చే అర్జీదారులకు అందుబాటులో ఉంటూ సామరస్యంగా సమాధానాలు చెప్పడం, తదితర కారణాలతో అవార్డుకు ఎంపికైనట్లు అధికారులు చెప్పారు. గుంటూరులో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి ధర్మానప్రసాదరావు, జిల్లా కలెక్టర్ ఎస్.వేణుగోపాల్‌రెడ్డి చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకొన్నారు. ఈ సందర్భంగా ప్రణతిని తహశీల్దార్ శ్రీకాంత్ కేదార్నాధ్, కార్యాలయ సిబ్బంది అభినందించారు.

## ప్రధాని పిలుపు విశేష స్పందన

### - లయన్స్‌క్లబ్ స్వర్ణపురి మహిళ అధ్యక్షురాలు రంగవల్లి

**పొన్నూరు, ఆగస్టు 15,ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడి పిలుపుతో దేశం యావత్తు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడం అభినందనీయమని లయన్స్‌క్లబ్ స్వర్ణపురి మహిళ అధ్యక్షురాలు పరాశరం రంగవల్లి అన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో లిటిల్‌జెమ్స్ విద్యాశ్రమంలో స్వాతంత్ర్య దినోత్సవ



వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా రంగవల్లి మాట్లాడుతూ మోడి పిలుపు మేరకు ఆజాదికా అమృత మహోత్సవ్ కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా ప్రజలు పాల్గొనా న్నరన్నారు. స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు స్వచ్ఛందంగా ఉత్సవాలను నిర్వహించి దేశభక్తిని చాటాయన్నారు. తొలుత జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మొవ్వా లక్ష్మీ సుభాషిణి, టి.మాధవి, బి.నాగమంజరి మన్నవ అనసూయాదేవి, జి.కృష్ణకుమారి, యన్‌వి పద్మావతి, సరిత, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

**లయన్స్‌క్లబ్‌లో........**

లయన్స్‌క్లబ్‌లో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో జాతీయ పతాకాన్ని క్లబ్ అధ్యక్షుడు కోట శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందర భ్ంగా స్వాతంత్ర్యం సిద్ధించిన విధానాన్ని, నాటి పరిస్థితులను వివరించారు. చిన్నారులచే నిర్వహించిన వివిధ ప్రదర్శనలు విశేషంగా ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో మేళం కృపానందం, బియల్‌యన్‌రెడ్డి, కొల్లేరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను ఆకర్షించిన అతిపెద్ద జాతీయ జెండా

**చేబ్రోలు(పొన్నూరు), ఆగస్టు 15,ప్రభాతవార్త:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చేబ్రోలు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు 100అడుగుల పొడవున తయారు చేసిన జాతీయ జెండాతో చేబ్రోలు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. చేబ్రోలు ఇంజనీరింగ్ కళాశాల నుండి బయలుదేరిన ర్యాలీ చేబ్రోలు గ్రామ శివారున ఉన్న సినిమాహాలు సెంటర్ వరకు సాగింది. ర్యాలీలో విద్యార్థులు భారత్



మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. ర్యాలీ నుద్దేశించి కళాశాల డైరెక్టర్ మాలెపాటి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.జనార్ధన్‌లు మాట్లాడుతూ భారతదేశం అభివృద్ధిలో అగ్ర దేశాలతో పోటీ పడుతుందన్నారు. విద్యార్థులు అంకితభావంతో దేశాభివృద్ధికి తమ వంతుగా సహకరించాలన్నారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను నివాళులు అర్పించారు. ర్యాలీ ప్రారంభానికి ముందు కళాశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రెసిండెంట్ గొట్టిపాటి మస్తాన్ చౌదరి, డిప్లమో ప్రిన్సిపాల్ డి.శ్రీధర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పూరీమెట్లకు డాక్టరేట్ ప్రదానం



**పొన్నూరు, ఆగస్టు 15,ప్రభాతవార్త:** పట్టణంలోని పాత పొన్నూరుకు చెందిన పూరీమెట్ల నాగమల్లేశ్వర రావుకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌లో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. నాగమల్లేశ్వరరావు సెక్యూరిటీ అప్రోచ్చస్ ఫర్ పోర్టబుల్ డివైసెస్ త్రూ ఎంక్రిప్షన్-డెక్రిప్షన్ ఫర్ హెల్త్ డోమైన్ అంశంపై పరిశీలన చేశారు. విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ వేముల జయ రామకృష్ణయ్య పర్య వేక్షణలో పరిశోధన చేసినట్లు నాగమల్లేశ్వరరావు చెప్పారు. ఈ సందర్భంగా పలువురు స్నేహతులు, బంధువులు, ఆప్తులు నాగమల్లేశ్వరరావుకు అభినందనలు తెలిపారు.

## వీఐపీ కల్చర్‌ను డెవలప్ చేసుకోవాలి

**చేబ్రోలు(పొన్నూరు), ఆగస్టు 15,ప్రభాతవార్త:** విద్యార్థులు వీఐపి(విజన్, ఇన్నోవేషన్, పర్‌ఫెక్షన్) కల్చర్‌ను డెవలప్ చేసుకోవాలని జూపూడి హైమావతి అన్నారు. మండల పరిధి వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఆజాదికా అమృత మహోత్సవాలలో భాగంగా జరిగిన కార్యక్రమంలో జూపూడి హైమావతి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. హైమావతి మాట్లాడుతూ విద్యార్థులు యంగ్ ఇండియాను నిర్మించాలని కోరారు. ప్రతి విద్యార్థి నేషనలిజంను పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థుల వినూత్నంగా ఆలోచిస్తే సరికొత్త ఆవిష్కరణలను సృష్టించవచ్చునన్నారు మదర్ ఇండియా ఈ స్థాయిక ఎదగడానికి 75సంవత్సరాల పాటు కష్టపడాల్సి వచ్చిందన్నారు. దేశాభివృద్ధికి మీరేం చేయగలరో ఆలోచించండని, మనం అభివృద్ధి చెందితే దేశం కూడా అభివృద్ధి చెందినట్లేనన్నారు. విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడూ మహాత్ముడు పాటించిన సత్యం, అహింసను ప్రతి ఒక్కరూ పాటించినప్పుడే నిజమైన ప్రగతి సాధ్యమవుతుందన్నారు. విద్యార్థుల అందరూ ఎప్పుడూ పాజిటివ్ మైండ్‌తో ఉండాలని సూచించారు. ఏదైనా ఒక పనిచేసేటప్పుడు ఒకటికి రెండుసార్లు ఆలోచించి....శాంతియుత మార్గంలోనే నడవాలన్నారు. ఈ సందర్భంగా పలు యుద్ధాలలో వీర మరణం పొందిన సైనికులకు నివాళిగా ఏర్పాటు చేసిన అమర్ జవాన్ స్థూపానికి నివాళులర్పించి జ్యోతి వెలిగించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్. డిబేట్ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.





## ప్రసంసా పత్రాలను అందుకుంటున్న వివిధ శాఖల అధికారులు

**బాపట్ల, ఆగస్టు15, ప్రభాతవార్త:**

భారత జాతీయ స్వాతంత్రోత్సవ వజ్రోత్సవాలను పురస్కరించుకుని బాపట్ల జిల్లా అభివృద్ధిలో భాగస్వామలైన వివిధ శాఖల అధికారులకు సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ప్రశంసా పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లా రాష్ట్రంలోనే అదర్శవంతమైన జిల్లాగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. నూతన జిల్లా బాపట్లను అభివృద్ధి పదంలో నడిపిస్తున్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్‌ను ఆయన ప్రత్యేకంగా అబినందించారు. అదే విధంగా ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రసంసా పత్రాలను జిల్లా జెసి కె.శ్రీనివాసులు , ఆర్‌డివో రవీందర్, చీరాల ఆర్‌డివో పి.సరోజిని, బాపట్ల డిఎస్పీ ఆతిన శ్రీనివాసరావు, పట్టణ సిఐ పి.కృష్ణయ్య, రూరల్ సిఐ కడప శ్రీనివాసరెడ్డి, ఎంపిడివో రాధాకృష్ణ, మున్సిపల్ కమీషనర్ బానుప్రతాప్, మున్సిపల్ డీఈ శ్రీనివాసరావు, కర్లపాలెం ఎంపిడివో ఏలిషాబాబు, వివిధ శాఖల నుంచి పలువురు అధికారులు అందుకున్నారు.

## వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల

**రేపల్లె ,అగస్ట్ 15, ప్రభాతవార్త;** దేశ ప్రజలు స్వేచ్ఛగా బ్రతుకుతున్నారంటే 75 సంవత్సరాల క్రితం ఎందరో త్యాగదనుల స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించి సాధించిన స్వాతంత్ర దినోత్సవం అని వైయస్‌అర్‌సిపి పట్టణ కన్వీనర్ గడ్డ రాధాక్రిష్ణమూర్తి అన్నారు. సోమవారం స్ధానిక వైయస్‌సిపి కార్యలయం అవరణలో రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు సూచనలు మేరకు జాతయ జెండాను ఎగురవేసి ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవం యొక్క విశిష్ఠతను తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. పోలీస్‌స్టేషన్ వద్ద పట్టణ సిఐ సూర్యనారయణ జాతీయ జెండాను ఎగురవేసి జెండా గొప్పతనం గురించి సిబ్బందికి తెలిపారు. ఎందరో త్యాగదనుల ఫలితమే మనం ఈనాడు స్వేచ్ఛమైన జీవితాన్ని గడుపుతున్నామని ఐఅర్‌ఇఎఫ్ డైరెక్టర్ బిషప్ డాక్టర్ ఇమ్మానుయేల్ రెబ్బా అన్నారు. ఈ సందర్భంగా ఈఅర్‌ఏయఫ్ విద్యాసంస్థల వద్ద జాతీయ జెండా ఎగురవేసి విద్యార్ధులకు శుభాకాంక్షలు అందజేశారు. త్యాగదనుల బాటలో నడవాలని వారి జీవితాలు అదర్శంగా తీసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగ అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బి విజయశారధి, ఏఈ శ్రీకాంత్ వైఎస్‌అర్‌సిపి నాయకులు , కార్యకర్తలు సచివాలయ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**నగరం......** స్వతంత్ర్య సమరయోధుల త్యాగలఫలితమే మనము ఈనాడు స్వేచ్ఛగా జీవితాలను గడుపుతున్నామని ఎంపిపి చింతల శ్రీకృష్ణయ్య అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవితారాల వారు నాటి స్వతంత్ర్య సమరయోధుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. తహశీల్దర కార్యలయం వద్ద తహశీల్దర్ స్వర్ణరతమ్మ జెండాను ఎగువేసి మాట్లాడుతూ యువత తమ జీవితాలను ఆనాటి యోధుల తీరుతెన్నులను తెలుసుకుని సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని సూచించారు. శ్రీ వెలగపూడి రామక్రిష్ణ కళశాలలో ప్రిన్సిపాల్ గోగినేని హనుమంతరావు మాట్లాడుతూ విద్యార్ధులు సమాజ శ్రేయస్సుకు చేయగలిగినంత సేవను చేయాలని సూచించారు. ప్రతి విద్యార్ధి తమ జీవితాలను ...యే తరం వారికి స్ఫూర్తి కావాలన్నారు. అన్ని పాఠశాలల వద్ద జెండాలను ఎగురవేసి విద్యార్ధులకు స్వీట్లు పంచినారు. ప్రతి గ్రామంలోను పండుగ వాతవరణాన్ని తలపించెలా 75 వ స్వతంత్ర వేడుకలు ఘనంగా నిర వ్హించారు.



స్వాతంత్ర్య వేడుకల దృశ్యాలు

## వాడవాడలా ఘనంగా 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**తెనాలి, ఆగస్టు 15, ప్రభాతవార్త:** వాడవాడలా 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక వాహబ్ చౌక్‌లో వైసిపి నాయకులు కుర్రా శ్రీను ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, మున్సిపల్‌ఛైర్‌పర్సన్ సయ్యద్ కాలేదా నశీం విచ్చేసి జెండావందనంగావించారు. దేశ స్వాతంత్ర్యం కోసం అమరులైన వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో సబ్‌కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో సబ్‌కలెక్టర్ నిధి మీనా పాల్గొని జెండా వందనం చేశారు. డిఎసీ ్ప స్రవంతిరాయ్ పాల్గొని జెండావందనంగావించారు. స్థానిక తహశీల్ధార్ కార్యాలయం నిర్వహించిన వేడుకల్లో తహశీల్ధార్ కె రవిబాబు, సూపరింటెండెంట్ హెనా ప్రియ పాల్గొని జెండావందనంగావించారు.





పల్నాడు జిల్లా వార్త

పెదకూరపాడు, గురజాల, మాచర్ల, చిలకలూరిపేట, నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి.



# ఉచిత వైద్య శిబిరం



**నరసరావుపేట, ఆగస్టు 15 ప్రభాతవార్త :** కొండవీడు ఇ.యన్.టి.వైద్యశాల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జెండా వందనం చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి జాతీయ పర్వదినాలైన ఆగస్టు 15, అక్టోబర్ 2, జనవరి 26 తేదీలలో ఉచిత మెగా వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. 170 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి రూ.1.50 లక్షల ఖరీదైన మందులను ఉచితంగా అందించడం జరిగిందన్నారు. లాటరీ పద్ధతిలో 30 మందికి ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. వైద్య సేవలను డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి, డాక్టర్ ప్రణీత్, డాక్టర్ అజయ్, డాక్టర్ సంజూష, డాక్టర్ శ్రీవర్షిణి, ఆడియాలజిస్ట్ రవికుమార్, మణికంఠ, భూలక్ష్మి, సిఇఓ మస్తాన్‌రెడ్డి, మేనేజర్ మహేష్, డైరెక్టర్ కోటిరెడ్డి లు వైద్యసేవలను అందించారు.

చిలకలూరిపేట నియోజకవర్గంలో

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



















**చిలకలూరిపేట, ఆగస్టు15,ప్రభాతవార్త:** చిలకలూరిపేట నియోజకవర్గంలోని చిలకలూరిపేట పట్టణం, మండలం, నాదెండ్ల మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు, స్వచ్ఛందసేవాసంస్థలు, పలు రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో సోమవారం 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని 76వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా అన్ని చోట్ల జాతీయ జెండాలను ప్రభుత్వ కార్యాలయాలపై, నివాసాలపై ఎగురవేసి జాతీయతను ప్రజలు చాటుకున్నారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా ఎగురవేసారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పఠాన్ సమద్‌ఖాన్, ఇనగంటి జగదీష్‌బాబు, టిడిపి కౌన్సిలర్లు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు పాల్గొనా న్నరు. వైయస్ఆర్‌సిపి కార్యాలయంలో జాతీయ జెండాను వైసిపి నాయకులు విడదల గోపినాధ్ ఎగురవేసారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డు ఛైర్మన్ మద్దిరాల విశ్వనాధం, వైసిపి కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. కళామందిర్‌సెంటర్ మసీదువద్ద జాతీయ జెండాను మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని ఎగురవేసారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, అంజుమన్ కమిటి అధ్యక్షుడు పఠాన్ హసన్‌ఖాన్, అబ్బాస్‌ఖాన్, జాన్‌పీర్‌సాహెబ్, సయ్యద్ బషీర్ తదితరులు పాల్గొన్నారు. పట్టణ పోలీస్ స్టేషన్‌లో జాతీయ జెండాను పట్టణ సిఐ జి రాజేశ్వరరావు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ యస్ఐలు మోహన్, పిరోజ్, సిబ్బంది పాల్గొన్నారు. మార్కెట్ యార్డు ఆవరణలో యార్డు అధ్యక్షుడు మద్దిరాల విశ్వనాధం జాతీయజెండాను ఎగురవేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, చిలకలూరిపేట జడ్‌పిటిసి కోడె సుధారాణి, యంపిపి దేవినేని శంకర్రావు, యార్డు డైరక్టర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. తహసిల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను తహసిల్దార్ జి సుజాత ఎగురవేశారు. మాజీ శాసన సభ్యుడు, కృష్ణ, యన్‌టిఆర్ జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ నివాసం వద్ద జాతీయ జెండాను రాజశేఖర్ ఎగురవేశారు. రాజశేఖర్ పుట్టినరోజు కూడా కావటంతో నియోజకవర్గ పరిధిలోని పార్టీ నాయకులు మర్రి రాజశేఖర్‌కు పూలమాలు వేసి శుభాకాంక్షలు తెలియచేశారు. రోటరిక్లబ్ ఆధ్వర్యంలో రోటరీ కార్యాలయం వద్ద, చాణుక్య పాఠశాల వద్ద, లక్కి రోడ్ లైన్స్‌వద్ద జాతీయ జెండాలను క్లబ్ అధ్యక్షులు తాళ్ల అంజిరెడ్డి ఎగురవేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుడు ఫరీద్‌సాహెబ్, కుంగుఫూ మాష్టర్ దరియావలిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరి సభ్యులు జాష్టి రంగారావు, హరిదాసుల శ్రీనివాసరావు, గోగినేని నాగేశ్వరరావు, కాపు వెంకట్రావు, షేక్ మహ్మద్ యూసఫ్, డి లక్ష్మీనారాయణ, టి వెంకటనారాయణ, పొత్రు పూర్ణచంద్రరావు, యంపిపి దేవినేని శంకర్రావు తదితరులు పాల్గొన్నారు. ఎయంజి పాఠశాలలో జాతీయ జెండాను ఎయంజి డైరక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ కె మహంతి ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎయంజి సిఎఒ మాశిలామణి, ఎయంజి విద్యాసంస్థల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. డైరక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ కె మహంతి పుట్టినరోజు వేడుకలను విద్యార్ధుల మధ్యన ఘనంగా నిర్వహించారు. ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో పండరీపురంలోని మున్సిపల్ పాఠశాలలో జాతీయజెండాను క్లబ్ అధ్యక్షురాలు యన్ రాజేశ్వరి ఎగురవేశారు. ఈ సందర్భంగా విద్యార్ధులకు ఆట వస్తువులను రాజ్యలక్ష్మి పంపిణీ చేశారు. ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జాతీయ జెండాను కళ్యాణమండపం కార్యదర్శి పొట్టి శ్రీరాములు ఎగురవేశారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద జాతీయ జెండాను సంఘం అధ్యక్షుడు కొప్పురావూరి నాగేశ్వరరావు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆవొపా నాయకులు పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో జాతీయ జెండాను రాష్ట్ర ఓబిసి ప్రోగ్రాం కన్వీనర్ అన్నం శ్రీనివాసరావు ఎగురవేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు. సాధినేని చౌదరయ్య పాఠశాలలో కమిటి కార్యదర్శి పేర్ని వీరనారాయణ జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరక్టర్ సి ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపల్ భాష పాల్గొన్నారు. జనసేన ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను జిల్లా కార్యదర్శి తోట రాజారమేష్ ఎగురవేశారు. మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, మున్సిపల్ డిఈ తోట వెంకటరమణ పాల్గొనారు. ఈ సందర్భంగా పలువురికి ఉత్తమ సేవా పురస్కారాలను ఛైర్మన్, కమీషనర్లు అందచేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ ఎగురవేశారు. అనంతరం పట్టణంలో జాతీయజెండాలతో ప్రదర్శన నిర్వహించారు. చైతన్య లిటిల్స్ ఆవరణలో జాతీయ జెండాను లక్కి రోడ్ లైన్స్ అధినేత యహ్మద్ యూసఫ్ ఆలి ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్ ఈవి గిరిష్‌బాబు, ప్రిన్సిపల్ డివి లక్ష్మి పాల్గొన్నారు. శారదా మున్సిపల్ ప్రాధమిక పాఠశాలలో జాతీయ జెండాను పాఠశాల ప్రదానోపాద్యాయురాలు నార్నె విజయశ్రీ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో 18వ వార్డు కౌన్సిలర్ నాయబ్ సైదాబి, మాజీ కౌన్సిలర్ సాపా సైదావలి పాల్గొన్నారు. మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో జాతీయజెండాను మున్సిపల్ ఛైర్మన్ రఫాని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో తొట బ్రహ్మాస్వాములు, కమిటి ఛైర్మన్ సుజాత, ఉపాద్యాయులు పాల్గొన్నారు. గాంధి పార్క్ ఎదుట తాపీమేస్త్రీల యూనియన్ ఆధ్వర్యంలో ఎర్పాటుచేసిన జాతీయ జెండాను మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని ఎగురవేశారు. యంపిడిఒ కార్యాలయంలో జాతీయ జెండాను యంపిపి దేవినేని శంకర్రావు ఎగురవేశారు. కార్యక్రమంలో యంపిడిఒ హేమలత, యంపిటిసి సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు. లోక్‌సత్తా పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను రాష్ట్ర నాయకుడు మాదాసు భానుప్రసాద్ ఎగురవేశారు.

**నాదెండ్ల,మండలంలో......**

ప్రభుత్వ కార్యాలయాలలో, జిలా్ల పరిషత్ పాఠశాలలు, సచివాలయాల వద్ద స్వాతం త్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గణపవరం గ్రామంలోని సచివాలయం వద్ద జాతీయ జెండాను మున్సిపల్ వైస్ ఛైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు ఎగురవేశారు. ఈ కార ్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు. నాదెండ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జాతీయ జెండాను నాదెండ్ల జడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్‌రావు ఎగురవేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్ధులకు నిర్వహించిన పలుపోటీలలో విజేతలకు బహుమతులను జడ్‌పిటిసి అందచేశారు. నాదెండ్ల యంపిపి కార్యాలయంలో యంపిపి తలతోటి రాణి జాతీయ జెండాను ఎగురవేశారు. నాదెండ్ల పోలీస్ స్టేషన్‌లో యస్ఐ సతీష్ జాతీయ జెండాను ఎగురవేశారు. గణపవరం హైస్కూల్‌లో జాతీయజెండాను పాఠశాల ప్రధానోపాద్యాయుడు సత్యనారాయణ, విద్యాకమిటి ఛైర్మన్ జాతీయ జెండాను ఎగురవేశారు.

# పట్టణ సిఐ రాజేశ్వరరావు, రూరల్ సిఐ వై అచ్చయ్య, తహసిల్దార్ సుజాతలకు ఉత్తమ సేవా అవార్డులు

**చిలకలూరిపేట, ఆగస్టు15,ప్రభాతవార్త:**

చిలకలూరిపేట పట్టణంలో విధినిర్వహణలో చక్కని ప్రతిభ కనపరిచిన పట్టణ సిఐ జి రాజేశ్వరరావుకు 75వ స్వాతంత్ర్య దినోత్సవ ముగింపు వేడుకల సందర్భంగా పల్నాడు జిల్లా నరసరావుపేటలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సభలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, జిల్లా యస్‌పి





శివశంకర్‌రెడ్డి చేతులమీదుగా ఉత్తమసేవా అవార్డును అందుకున్నారు. అదేవిధంగా చిలకలూరిపేట రూరల్ పరిధిలోని చిలకలూరిపేట, నాదెండ్ల, యడ్లపాడు మండలాలలో విధి నిర్వహణలో ప్రతిభ కనపరిచిన రూరల్ సిఐ వై అచ్చయ్య ఉత్తమ సేవా అవార్డును ఇంచార్జి మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, జిల్లా యస్‌పి శివశంకర్‌రెడ్డి చేతులమీదుగా అందుకున్నారు. అదేవిధంగా చిలకలూరిపేట మండలంలో, పట్టణంలో ఉత్తమ సేవలు అందించినందుకు తహసిల్దార్ జి సుజాత ఇంచార్జి మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ చేతులమీదుగా ఉత్తమ సేవా అవార్డు అందుకున్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందజేయటమే లక్ష్యం

**యడ్లపాడు, అగస్టు 15, ప్రభాతవార్త :** ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన వైద్యసేవలు అందజేయాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన రెడ్డి నేడు ప్రారంబించారని, ఈ కార్యక్రమాన్ని మండల పరిధిలోని బోయపాలెం గ్రామంలో ప్రధమంగా ప్రారంభం చేయటం జరిగిందని, దీని వలన గ్రామీణ ప్రాంత వాసులకు ఎంతగానో ఉపయోగ పడుతుందని, కావున ప్రతి ఒక్కరూ ఈ అకాశాన్ని



సద్వినియోగ పర్చుకోవాలన్నారు. అనంతరం నియోజక వర్గ నోడల్ మరియు స్థానిక వైద్యాధికారి గోపినాయక్ మాట్లాడుతూ ఫ్లామిలీ డాక్టర్ మెడికల్ క్యాంపు నేడు ప్రధమంగా మండలంలో ప్రారంభమైనదని, రోజు వారీ ప్రభుత్వం అందజేసిన షెడ్యూల్ ప్రకారం నిర్వహించటం జరుగుతుందని, ఇందులో 70రకాల మందులు, 14రకాల వివిధ రక్త పరీక్షలు నిర్వహించటం జరుగుతుందని, వయస్సుతో సంబంధం లేకుండా అందరికీ వైద్యం అందజేయటం జరుగుతుందని, ఇంకా మెరుగైన వైద్యం కావల్సి వస్తే వెంటనే సంబంధిత వ్యాధిని బట్టి మెరుగైన వైద్యం కోసం పంపటం జరుగుతుందన్నారు. కావున ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంత వాసులు సద్వినియోగ పర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మల్లిఖార్జునరావు, ఎంపీడివో హనుమారెడ్డి, పిఎస్ సాంబశివరావు, వైద్యశాల సిబ్బంది మరియు నాయకులు సాంబశివరావు, సుబ్బారావు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- హాజరైన ఇన్‌ఛార్జి మంత్రి, కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలు గోపిరెడ్డి, కాసు మహేష్‌రెడ్డి**

**నరసరావుపేట, ఆగస్టు 15 ప్రభాతవార్త :**

అంగరంగ వైభవంగా పల్నాడు జిల్లా ఏర్పడిన తర్వాత ప్రథమ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను స్టేడియంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డిలు వేడుకలను పర్యవేక్షించారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలు డాక్టర్ గోపిరెడ్డి, కాసు మహేష్‌రెడ్డిలు పాల్గొన్నారు. ప్రత్యేక వాహనంపై మంత్రి నాగేశ్వరరావు, కలెక్టర్ శివశంకర్, ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డిలు గౌరవ వందనం స్వీకరించారు. జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలను తన సందేశంలో మంత్రి వివరించారు. స్వాతంత్ర్యం కోసం జిల్లాలో పోరాటం చేసిన సమరయోధుల కుటుంబసభ్యులకు, దేశ రక్షణలో ప్రాణాలు అర్పించిన డిపాయిల కుటుంబసభ్యులను ఘనంగా సత్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల శకటాల ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. వ్యవసాయ అనుబంధశాఖలు, వైఎస్సార్ సంచార పశు ఆరోగ్యసేవ, పౌరసరఫరాలు, ఉపాధిహామీ పథకం, గ్రామీణ నీటి సరఫరా, విద్యాశాఖ, గృహ నిర్మాణ సంస్థ, సచివాలయ వ్యవస్థ, వైద్య ఆరోగ్యశాఖ, పరిశ్రమలు, వాణిజ్యం వంటి వాటిని వివరించారు. నరసరావుపేట సెయింట్‌జోసఫ్, వినుకొండ గీతమ్స్ స్కూల్, లింగంగుంట్ల శంకరభారతీపురం స్కూల్ విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. జిల్లాలో విశేషమైన సేవలు అందించిన వివిధశాఖల అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలను జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డిలు అందజేశారు.







స్వాతంత్ర్య వేడుకల దృశ్యాలు

# రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**నరసరావుపేట, ఆగస్టు 15 ప్రభాతవార్త :**

**ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ఆధ్వర్యంలో...**ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ఆధ్వర్యంలో పట్టణ, పరిసర ప్రాంతాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక ఆర్డీవో కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయం, ఏరియా ఆసుపత్రి, అంబేద్కర్ విగ్రహం, మార్కెట్‌యార్డు, కొండవీడు ఇ.యన్.టి.హాస్పటల్, కోట సెంటర్‌లలో జాతీయ పతాకాలను ఎమ్మెల్యే గోపిరెడ్డి ఆవిష్కరించారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం సిఎం వై.ఎస్.జగన్ నాయకత్వంలోని ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

**టిడిపి ఆధ్వర్యంలో...**తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆధ్వర్యంలో నియోజకవర్గ పార్టీ కార్యాలయంలోనూ, పల్నాడు జిల్లా పార్టీ కార్యాలయంలోనూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడారు. లక్షలాది మంది ప్రాణాల త్యాగఫలితమే దేశ స్వాతంత్ర్యం అని ఆయన తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల జీవిత గాధలను ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, వేల్పుల సింహాద్రియాదవ్, నల్లపాటి రాము, పులిమి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**జనసేన పార్టీ ఆధ్వర్యంలో...**జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో నియోజకవర్గ ఇన్‌ఛార్జి సయ్యద్ జిలానీ, పార్టీ నాయకులు జి.వి.ఎస్.ప్రసాద్, అద్దేపల్లి ఆనంద్, షేక్.అష్రూఫ్, గుప్తా శ్రీకాంత్, ఆర్.కె.యాదవ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. స్వాతంత్ర్య పోరాట యోధుల వివరాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు.

**సిపిఐ ఆధ్వర్యంలో...**సిపిఐ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. కార ్యక్రమంలో నాయకులు మారుతీవరప్రసాద్, కాసా రాంబాబు, సత్యనారాయణరాజు, ఉప్పలపాటి రంగయ్య, పవన్‌కుమార్, జాన్‌సైదా, చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు.

**బిజెపి ఆధ్వర్యంలో...**బిజెపి పట్టణ అధ్యక్షులు రంగిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక సరస్వతీ శిశుమందిర్ నందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జాతీయ పతాకాన్ని రామకృష్ణ ఆవిష్కరించారు. డాక్టర్ బొల్లు సాయిరాం కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. దేశభక్తిని ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, కోటేశ్వరరావు, నరసింహారావు, గుప్తా, రామరాజు, రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి

**యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో...**యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అట్లూరి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా కేంద్ర పాలకులు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను అట్లూరి విజయ్‌కుమార్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సునీల్, కాళీ పాల్గొన్నారు.

# విద్యాసంస్థలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**నరసరావుపేట, ఆగస్టు 15 ప్రభాతవార్త :** పట్టణ, పరిసర ప్రాంతాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. స్థానిక ఎస్ఎస్ఎన్ కళాశాలలో ఎన్‌సిసి విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఎన్‌సిసి విద్యార్థుల గౌరవ వందనాన్ని కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తాలు స్వీకరించారు. ప్రత్యేక కార్యక్రమాలను కెప్టెన్ బిఎస్ఆర్‌కె రాజు పర్యవేక్షించారు. అదే విధంగా ఈశ్వర్ కళాశాలలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కళాశాల ఛైర్మన్ షేక్.మీరావలి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి కరీమ్, డైరెక్టర్ మస్తాన్‌షరీఫ్, ప్రిన్సిపాల్ జి.నాగమల్లేశ్వరరావులు పాల్గొన్నారు. ఎన్ఇసి కళాశాలలో జరిగిన వేడుకల్లో ఛైర్మన్ ఎం.వి.కోటేశ్వరరావు పతాకావిష్కరణ చేసి విద్యార్ధులకు సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి మిట్టపల్లి రమేష్, వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, అధ్యాపకులు, విద్యార్ధులు పాల్గొన్నారు. ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో ఆగస్టు 15 వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎం.శేషగిరిరావు, ప్రిన్సిపాల్ ఎం.ప్రసాదరావులు పాల్గొని కళాశాల ఆవరణలో మొక్కలు నాటి తమ సందేశాలను విద్యార్ధులకు అందించారు. తిలక్ పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎస్.ఐ.రాజా, కోరమండల్ డిప్యూటీ మేనేజర్ కోటేశ్వరరావు, పాఠశాల హెచ్ఎం నరసింహారావులు పాల్గొని విద్యార్ధులకు సందేశాలను ఇచ్చారు. ఆటలలో గెలుపొందిన విద్యార్ధులకు బహుమతులను అందజేశారు. శారదా జూనియర్ కళాశాలలో జరిగిన వేడుకల్లో డైరెక్టర్లు, అధ్యాపకులు, విద్యార్ధులు పాల్గొన్నారు. ఏఎంరెడ్డి విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం 3.50 లక్షల మంది ప్రాణత్యాగం చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్ధులు పాల్గొన్నారు.

**ఎన్‌జిఒ హోంలో.**ఎన్‌జిఒ హోంలో నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షులు ఎం.రామకృష్ణ జాతాయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో నాయకులు రవికుమార్, కోటేశ్వరరావు, నారాయణ, ప్రసాద్, శ్యామలా, మూర్తి, మాణిక్యమ్మ, జానీబాషా, రామాంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఎస్ఎన్ కళాశాలలో గౌరవ వందనం స్వీకరిస్తున్న కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నాగసరపు సుబ్బరాయగుప్తా

**ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో...**ఆంధ్రా ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాల్వ రవి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్యం వచ్చేందుకు దేశం కోసం పోరాటం చేసిన నాయకుల త్యాగాలను కాల్వ రవి వివరించారు.

**10వ వార్డు సచివాలయంలో...**

స్థానిక 10వ వార్డు సచివాలయంలో కౌన్సిలర్ మాగులూరి రమణారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# నిరంతరంగా అన్న క్యాంటిన్ సేవలు

**తెనాలి, ఆగస్టు 15, ప్రభాతవార్తః** పేదల ఆకలి తీర్చటమే లక్ష్యంగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో అన్న క్యాంటిన్ సేవలు నిరంతరాయంగా కొనసాగుతున్నట్లు టిడిపి నాయకులు పాలడుగు ప్రణీత్ తెలిపారు. మార్కెట్ సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన అన్న క్యాంటిన్‌నందు సోమవారం పేదలకు మధ్యాహ్న భోజనం అందజేశారు. కార్యక్రమంలో మహ్మద్ ఖుద్దూష్, డి రమాదేవి, ఎం కోటేశ్వరరావు, సుంకర హరికృష్ణ, కొల్లూరు శ్రీధర్, కొసరాజు సత్యనారాయణ, తాడిబోయిన హరిప్రసాద్, మల్లవరపు విజయ్,పలువురు టిడిపి నేతలు ఉన్నారు.

# మండలంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**నకరికల్లు, ఆగస్టు 15 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నకరికల్లులోని వంగా వెంకటరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల హెచ్ఎం రంగాదేవి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రధానంగా బెల్లంకొండ పావని దుర్గా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అదే విధంగా విద్యార్థినులకు ఉపాధ్యాయులు బహుమతులను అందజేశారు.

# రెపరెప లాడిన మువ్వన్నెల పతాకం..

**యడ్లపాడు, అగస్టు 15, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలు, గృహాలపై మరియు పాఠశాలల



స్వాతంత్ర్య వేడుకల దృశ్యాలు

వద్ద 76వ స్వాతంత్ర్య వేడుకలు 75సంవత్సరాల అజాదిక అమృతోత్సవాలలో భాగంగా సోమవారం మువ్వన్నెల పతాకం రెపరెపలాడింది. స్దానిక పెద్దలు ముఖ్య అతిధులు, అధికారులు హాజరై మువ్వన్నెల జండాను సగర్వంగా ఎగురవేశారు. విద్యార్దులు జాతీయ గీతాన్ని అలపించారు. అందరూ గౌరవ వందనాన్ని చేసి భారత్ మాతాకు జై అంటూ నినాదాలు చేశారు. అనంతరం నాడు జాతి సమైక్యత కోసం పోరాడి ప్రాణాలు అర్పించిన వారి జీవిత విషయాలను తెలియజేసారు. అనంతరం మిఠాయిలతోపాటు అనందోత్సవాలను పంచుకున్నారు.

..తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఎన్ నాగమల్లేశ్వరరావు పతాకావిష్కరణ గావించారు. తదుపరి అయన ప్రసంగిస్తూ నాడు ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమేనని అన్నారు. కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

..మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ పిడతల ఝాన్సీ సాగర్ పతాకావిష్కరణ గావించి ప్రసంగించారు. స్వాతంత్ర్య ఫలాలు ఏవిధంగా సాధించుకున్నామో విద్యార్దులకు వివరించారు. పోరాట యోధులను ఎన్నటికి మరువ రాదని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడివో హనుమారెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

..స్దానిక పోలీస్ స్టేషన్ వద్ద స్టేషన్ హౌస్ అధికారి పి రాంబాబు సిబ్బంది పతాకావిష్కరణ గావించారు. అనంతరం అయన ప్రసంగిస్తూ 75సంవత్సరాలు పూర్తిఅయిన సందర్భంగా అజాది అమృతోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకుంటున్నామని, ఎందరో మహానుభావుల త్యాగాన్ని ఎన్నడికి మరువరాదని అన్నారు. కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్దులు పాల్గొన్నారు.

..ఉన్నవ గ్రామంలోని జెడ్పీ పాఠశాలలో పాఠశాల కమిటీ చైర్మన్ కిషోర్ పతాకావిష్కరణ గావించారు. అనంతరం విద్యార్దులను ఉద్దేశించి ప్రసంగిస్తూ నాడు ఎందరో మహాత్ముల త్యాగఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందని, వారి త్యాగాలను మరువకూడదని అన్నారు. అనంతరం 2021-22 పదవ తరగతిలో అధిక మార్కులు సాదించిన పాఠశాల విద్యార్దులకు ఉన్నవ డాట్ కామ్ వారు విద్యార్దులకు ఐదు వేల రూపాయల చొప్పున పది మంది విద్యార్దులకు అందజేసారు. కార్యక్రమంలో జె రామారావు, జి కోటేశ్వరరావు, సామినేని ఫణికుమార్, సర్పంచ్ దంటు సరళ, ఉపసర్పంచ్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

..లింగారావుపాలెం, సందెపూడి జెడ్పీ పాఠశాలలో విద్యార్దులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. మహనీయుల వేషధారణలలో చిన్నారులు అలరించారు. అహుతులను అకట్టుకున్నారు. అనంతరం పాఠశాలలో పతాకావిష్కరణ గావించారు.

..నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సా వ్రతంత్ర్య వేడుకలను విశ్రాంత ఎండోమెంట్ కమీషనర్ పోపూరి గంగయ్య చౌదరి పతాకావిష్కరణ గావించారు. అయన ప్రసంగిస్తూ ఎందరో త్యాగమూర్తుల త్యాగఫలమే ఈ వేడుకలన్నారు. అనంతరం విద్యార్దులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం పాఠశాల నిర్వాహకులు విద్యార్దులకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పి సృజన, నిర్వాహకులు పి బ్రహ్మానందం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**వినుకొండ, ఆగస్టు15, ప్రభాతవార్త:** భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు చేసిన త్యాగం సాగించిన పోరాటం ప్రతి భారతీయుడికి సూ ఫ్రర్తిదాయకమని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని వినుకొండ పట్టణ ం, నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లోని ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాల్లో, విద్యాసంస్థల్లో జాతీయ జెండాలు ఎగురవేశారు. పట ్టణంలోని తహశీల్ధార్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ దేశం కోసం, స్వాతంత్ర్యం కోసం ఆనాడు బ్రిటిషర్లతో జరిగిన పోరాటంలో భారతీయులు ఎందరో అమరులైనారని వారిని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. స్వాతంత్ర్యద్యోమ స్ఫూర్తితో సమాజ శ్రేయస్సుకు అందరూ కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రవేశపెట్టిందని తెలిపారు. విద్యార్ధులు ఉన్నత సా ్ధయికి చేరుకొని దేశానికి వన్నె తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.






**గీతమ్స్ గ్లోబల్ మైండ్ స్కూల్ నందు......** స్థానిక ఆగాబావి బజారులోని గీతమ్స్ గ్లోబల్‌మైండ్ స్కూల్ నందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎన్. సూర్యనారాయణ జాతీయ జెండా ఆవిష్కరించారు. విద్యార్థులకు స్వాతంత్ర్య సమర యోధులు జీవిత విశేషాలు తెలియజేశారు. క్రమశిక్షణతో మెలగి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. 75 సంఖ్య ఆకృతిలో విద్యార్థులు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. నర్సరావుపేట కోడెల మున్సిపల్ స్టేడియంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ సాంస్కృతిక కార్యక్రమాల్లో గీతమ్ ్స విద్యార్థులు ప్రదర్శించిన విన్యాసాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. జిల్లా కలెక్టర్ శివశంకర్, విద్యాశాఖాధికారి తదితరులు గీతమ్స్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## ఘనంగా కొల్లిపరలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కొల్లిపర, అగస్టు 15 ప్రభాతవార్త:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మండల గ్రామాలలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి భీమవరపు పద్మావతి జెండా ఎగురవేసి జెండా వందనం నిర్వహించారు. తహశీల్ధార్ కార్యాలయం వద్ద తహశీల్ధార్ నాంచారయ్య జెండా ఎగురవేసి విద్యార్ధులకు



జెండా ఎగురవేస్తున్న ఎంపిపి భీమవరపు పద్మావతి

మిఠాయిలు పంచిపెట్టారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రవీంద్రరెడ్డి జాతీయజెండా ఎగురవేసి, విద్యార్ధులకు గ్రామస్తులకు స్వీట్లు పంపిణీ చేసారు. ఇదే విధంగా కొల్లిపర జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ జెండాను ప్రధానోపాధ్యాయుడు గణేష్ ఎగుర వేసారు. విద్యార్ధులు జాతీయగీతాలు పాడారు. కొల్లిపర గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ పిల్లి రాధిక, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ వెంకట్రావు, గుదిబండివారిపాలెం గ్రంధాలయం వద్ద లైబ్రరీయన్ సుబ్బారావు జెండాలను ఎగురవేసి మిఠాయిలు పంచిపెట్టారు. మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాలలో జాతీయ జెండాలను ఎగురవేసారు. ఆయా కార్యక్రమాలలో డిప్యూటి తహశీల్ధార్ బాలకృష్ణారెడ్డి, ప్రవేటు పాఠశాలల నిర్వాహకులు రమాదేవి, బొంతు పోతిరెడ్డి, ఎంఇఓ శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి భార్గవ. నాయకులు భీమవరపు సంజీవరెడ్డి, వంగా భూషిరెడ్డి, విద్యార్ధులు పాల్గొన్నారు.

## జనసేన తీర్థం పుచ్చుకున్న సినీ నిర్మాత రామిరెడ్డి

**కొల్లిపర, అగస్టు 15 ప్రభాతవార్త:** గుంటూరు జిల్లా తెనాలి నియోకవర్గం కొల్లిపర మండలానికి చెందిన వైసీపీ నాయకుడు..సినీ నిర్మాత వివిఎస్. రామిరెడ్డి జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సోమవారం మంగళగిరి పార్టీ కార్యాలయంలో జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ ను కలిసి పుష్ప గుచ్ఛం అంద జేసారు. పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్ సమక్షంతో రామిరెడ్డి పార్టీలో చేరడంతో సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రామిరెడ్డి గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో 3 సంవత్సరాలు మండ అద్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించారు. తదుపరి ప్రజారాజ్యంలో చేరి జిల్లా ఉపాద్యక్షుడిగా పనిచేసారు. 2012 నుంచి వైసీపీలో కొనసాగుతున్నారు.



## కొల్లిపర మండలంలో పలువురుకి అవార్డులు

**కొల్లిపర, అగస్టు 15 ప్రభాతవార్త:** జిల్లా ఉత్తమ ఎంపిడిఓగా కొల్లిపర ఎంపిడి శ్రీనివాసులు, ఉత్తమ ఎస్ఐగా రవీంద్రారెడ్డి, ఉత్తమ ఏఓగా వెంకట్రావు, ఉత్తమ కార్యదర్శిగా అలకనంద, ఉత్తమ విఆర్ఓగా సాయి, ఉద్యాణవనశాఖ నుంచి లక్ష్మీకి అవార్డులు రావటంతో సోమవారం మంత్రి ధర్మాన ప్రసాద్ నుంచి అవార్డులు



అందుకున్నారు. అవార్డులు అందుకున్న వారిని ఎంపిపి భీమవరపు పద్మావతి, తహశీల్ధార్ నాంచారయ్య, డిప్యూటి తహశీల్ధార్ బాలకృష్ణారెడ్డి, ఇఓపిఆర్‌డి సమతావాణి, పరిపాలనా అధికారి చంద్రమోహన్, సీనియర్ అసిస్టెంట్ భీమవరపు మధుసూధనరెడ్డి, నాయకులు భీమవరపు సంజీవరెడ్డి, బొమ్ము శ్రీనివాసురెడ్డి, వంగా బూషిరెడ్డి, మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు అభినందించారు.

## కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**కొల్లిపర, అగస్టు 15 ప్రభాతవార్త:** కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యను అందిస్తున్నట్లు ఎంపిపి భీమవరపు పద్మావతి అన్నారు. సోమవారం మండల కేంద్రం కొల్లిపర హైస్కూల్‌లో 1976 వ సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్ధులు కంప్యూటర్‌లను బహుకరించటంతో ఎంపిపి పద్మావతి ప్రధానోపాధ్యాయుడు గణేష్‌కు అందజేసారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్ధుల కోసం అనేక మౌళికవసతులు కల్పిసుందన్నారు. విద్యార్ధులు ధాతల సహకారాన్ని సద్వినియోగించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. కంప్యూటర్లు అందజేసిన పూర్వ విద్యార్ధులను ఆమె అభినందించారు. అదేవిధంగా మున్నంగి హైస్కూల్‌లో అత్యధిక మార్కులు సాధించిన సోమిశెట్టి ఫణీంద్రరామకృష్ణకు మెగా ఇంజనీరింగ్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి లక్ష రూపాయలను అందజేసారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిల్లి రాధిక, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ ఆరిమండ మాధవి, విశ్రాంత ఎంఇఓ ఆరిమండ బసవకుటుంబరెడ్డి, పూర్వ విద్యార్ధులు భీమవరపు వేణుగోపాలరెడ్డి, కూరపాటి రవిశేఖర్‌రెడ్డి, గుంటక వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

## ప్రశంసాపత్రాలు అందుకున్న పట్టణ, రూరల్ సీఐలు

**వినుకొండ, ఆగస్టు15, ప్రభాతవార్త:** 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడకల్లో భాగంగా వినుకొండ పట్టణ, రూరల్ సీఐలు బి. అశోక్‌కుమార్, రూరల్ సీఐ రమేష్‌బాబులు జిల్లా ఇచార్జి మంత్రి, పౌరసరఫరా శాఖామాత్యులు కారుమూరి నాగేశ్వరరావు చేతులు మీదుగా ఉత్తమ సేవా పురస్కార ప్రశంసాపత్రాలు అందుకున్నారు. అలాగే జిల్లా కలెక్టర్ శివశంకర్, జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డిలు కూడా ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా పట్టణ, రూరల్ సీఐలను పలువురు అభినందించారు.



## నూజెండ్లలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**నూజెండ్ల, ఆగస్టు15, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన నూజెండ్ల మండల పరిషత్ కార్యాలయంలో 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎంపిపి మేడం జయరామిరెడ్డి జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. జాతీయోద్యమ స్ఫూర్తితో ప్రజా సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చాయని చెపా ్వరు. ప్రతి ఒక్కరు దేశభక్తి కలిగి ఉండాలని సామాజిక స్పృహతో మెలగాలని అన్నారు. కార్యక్రమంలో మండల సా ్ధయి అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొనారు. మండల తహశీల్ధార్ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘరంగా జరిగాయి. అలాగే పాతనాగిరెడ్డిపాలెం గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వేడుకలు ఘనంగా జరిగాయి.



## ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

**నూజెండ్ల, ఆగస్టు15, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీతోనే ఎస్సీ, ఎస్టీ, బీసీల అభివృద్ధి సాధ్యమని పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు అన్నారు. మండలంలోని టి. అన్నారం గ్రామంలో పోలేరమ్మతల్లి తిరునాళ్ళ వేడుకల్లో జీ.వీ ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. మూడేళ్ళ వైకాపా పాలన ఎంతో విధ్వంసాన్ని సృష్టించిందన్నారు. నిత్యవసర ధరలు, విద్యుత్ ఛార్జీలు, పన్నుల పెంపు సామాన్యులకు భారంగా మారిందన్నారు. అసమర్ధ పాలన వల్ల అన్ని రంగాల్లో రాష్ట్రం వెనుకబడిందని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అధికారాన్ని అడ్డుపెట్టుకొని టీడీపీ నాయకులు, కార్యకర్తలను తప్పుడు కేసులతో బెదిరింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు. పేదలకు వైకాపా ఏం మేలు చేసిందో తెలపాలన్నారు. టీడీపీకి దన్నుగా ఉన్న బీసీ వర్గాల్లో వైకాపా విభేదాలు తీసుకువచ్చేందుకు ప్రయత్నించడం సిగ్గు చేటన్నారు. అనంతరం పలువురు జీ.వీ సమక్షంలో టీడీపీలో చేశారు. కార్యక్రమంలో మీసాల మురళీయాదవ్, శ్రీను, సుబ్బారావు, గంగినేని ఆంజనేయులు పాల్గొన్నారు.



## మహనీయుల త్యాగఫలం స్వేచ్ఛా స్వాతంత్ర్యం

**- డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి**

పొన్నూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త: నాటి మహనీయుల త్యాగ ఫలమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యమన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి అన్నారు. స్థానిక వైద్యశాల వద్ద సిబ్బందితో కలసి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాలను చేతబూని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతత్ర్యం సిద్దించడానికి మహనీయులు చేసిన త్యాగాలను స్ఫరించుకొంటూ పలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నీలం మోహనార్జున, తోట ఆదినారాయణ, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాలతో ధీటుగా భారత్ ఎదుగుతోంది

**పొన్నూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త:** ఎందరో మహనీయుల ప్రాణత్యాగాలతో సిద్ధించిన స్వాతంత్ర్యంతో భారత్ ప్రపంచ దేశాలతో ధీటుగా ఎదుగుతోందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావ్‌పూలే, తదితర మహనీయులను స్మరించుకొంటూ ముందుకు సాగాల్సిన అవసరం ప్రతి పౌరుడిపై ఉందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయం ఎదురు ఉన్నటువంటి గాంధీ మందిరం, మునిసిపల్ కార్యాలయం, ప్రభుత్వ వైద్యశాల, వ్యవసాయ మార్కెట్‌యార్డుల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే కిలారి మాట్లాడుతూ మహనీయుల త్యాగాలతో మనకు వచ్చి స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి పౌరులపై ఉందన్నారు. భారత్ అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తూ ప్రపంచంలోని ఇతర దేశాలతో పోటీ పడుతుందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్ర, దేశాభివృద్ధి సాధ్యమని నమ్మిన ముఖ్యమంత్రి ఆ వర్గాల అభ్యున్నతికి నవరత్నాలను ప్రవేశపెట్టి అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నారాన్నరు. మహాత్మాగాంధీ కలలు సాకారం చేసేందుకు గ్రామ స్థాయికి పాలన తీసుకొచ్చేందుకు సచివాలయ, వాలంటీర్ వ్యవస్థను తెచ్చారన్నారు. మహాత్ముని ఆశయ సాధనకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పనిచేస్తున్నారన్నారు. తహశీల్దార్ ఎస్. శ్రీకాంత్ కేదార్నాధ్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు అందుబాటులోకి వస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని సిబ్బంది ప్రజలకు మరింత సేవలను అందించాలని కోరారు. మునిసిపల్ కార్యాలయంలో మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కిలారి పతాకాన్ని ఆవిష్కరించి వివిధ విభాగాలలో ప్రతిభ చూపిన సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం గాంధీబొమ్మ సెంటర్‌లో జరిగిన వేడుకల్లో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భవనం పద్మలీల, దాసరి నారాయణరావు, ఆకుల వెంకటేశ్వరరావు, నాగసూరి ప్రతాప్ కుమార్, అంబటి వెంకటేశ్వరరావు, వట్టిప్రోలు రంగారావు, కోట శ్రీనివాసరావు పాల్గొన్నారు.



స్వాతంత్ర్య వేడుకల దృశ్యాలు

## మార్పు విద్యార్థులతోనే సాధ్యం

**- సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జాస్తి చలమేశ్వర్**

**చేబ్రోలు(పొన్నూరు), ఆగస్టు 15, ప్రభాతవార్త:** దేశం అభివృద్ధి చెందాలన్నా, సమాజంలో మార్పు మొదలవ్వాలన్నా విద్యార్థులతోనే సాధ్యమని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జాస్తి చలమేశ్వర్ అన్నారు. మండల పరిధి వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ, విజ్ఞాన్ లారా, ఫార్మసీ, జూనియర్ కళాశాలల ఆధ్వర్యంలో 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పంద్రాగస్టు వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. చలమేశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు



మాజీ న్యాయమూర్తి జాస్తి చలమేశ్వర్‌ను సత్కరిస్తున్న విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధికారులు, ఎంపి శ్రీకృష్ణదేవరాయలు

వారి జీవితాలను త్యాగం చేశారని, వారు ఆ రోజు త్యాగం చేయడం వల్లే నేడు మనం స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తున్నామని పేర్కొన్నారు. వారి త్యాగాలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుంటే మీలో కూడా జాతీయభావం పెంపొందుతుందన్నారు. విజ్ఞాన్స్ విద్యా సంస్థల వైస్ ఛైర్మన్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ నేటి యువత స్వేచ్ఛను విపరీత ధోరణికి వినియోగించకుండా బాధ్యతతో నిర్వహించాలన్నారు. దేశాభివృద్ధికి మీరేం చేయగలరో ఆలోచించండని, మనం సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎకానమీ పరంగా అభివృద్ధి చెందితే దేశం కూడా అభివృద్ధి చెందినట్లేనని తెలిపారు. వచ్చే 10నుంచి 20ఏళ్ళలో భారతదేశం ప్రపంచ దేశాలలో అత్యంత శక్తివంతమైన దేశంగా ఎదుగుతుందన్నారు. వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మాట్లాడుతూ విద్యార్థులు యంగ్ ఇండియాను నిర్మించాలని కోరారు. విద్యార్థులు వినూత్నంగా ఆలోచిస్తే సరికొత్త ఆవిష్కరణలను సృష్టించవచ్చునన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, లారా ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ ఫణీంద్రకుమార్, విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాసబాబు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జే.మోహనరావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.

## ర్యాలీకి విశేష స్పందన

**పొన్నూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త:** పట్టణంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని టిడిపి ఆధ్వర్యంలో జాతీయపతాకాలను చేతబట్టుకొని ఆజాదికా అమృత్ మహోత్సవ్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు భారత్





మాతాకీ జై...మహాత్మాగాంధీకి జై అంటూ నినాదాలు చేశారు. ఐలాండ్ సెంటర్ నుంచి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలో వివిధ ప్రధాన వీధుల్లో సాగింది. ఈ కార్యక్రమంలో టిడిపి వివిధ అనుబంధ కమిటీల సభ్యుల పాల్గొన్నారు. బండ్లమూడి బాబూరావు, మాదల వెంకటేశ్వరరావు, ఫైరోజ్‌ఖాన్, బొర్రు రామారావు, ఆకుల సాంబశివరావు, లక్ష్మీనారాయణచౌదరి, అనిశెట్టి వీరబాబు, మున్నంగి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బిజెపి ఆధ్వర్యంలో......**

బిజెపి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో నాయకులు పాల్గొన్నారు. భారతమాత, జాతిపిత మహాత్మాగాంధీ తదితర నాయకులు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కలపాల విజయలక్ష్మి, కలపాల శ్రీనివాసరావు, మొగిలిపువ్వు సాంబశివరావు, తోట జనార్ధనరావు, పాతూరి సోమేశ్వరరావు, జివి కృష్ణారావు, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇరువురు మృతి

**దుర్గి, ఆగస్టు 15, ప్రభాతవార్త,** గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇరువురు మృతి చెందిన సంఘటనఓబులేసుని పల్లె ,అడిగొప్పల మార్గ మధ్యంలో సోమవారం రాత్రి జరిగింది. కారంపూడి మండలం పేట సన్నేగండ్ల గ్రామానికి చెందినరామావత్ హనుమ నాయక్ (45), రామావత్ దిబ్బా నాయక్ (42) ఇరువురు సమీప బంధువులు వీ ఇరువురు 07 డిజడ్ 4399 ద్విచక్ర వాహనం పైమాచర్ల వెళ్ళి తిరిగి స్వగ్రామం వెళ్ళు తుండగా మార్గ మధ్యంలో ఓబులేసుని పల్లె ,అగిగొప్పల రహదారి మధ్య నున్న కుంట సమీపంలో గుర్తు తెలియనిద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ సంఘటనలో హనుమా నాయక్, బాబు నాయక్ అక్కడికక్కడే మృతి చెందారు.







సమాచారం తెలుసుకున్న దుర్గి ఎస్సైపాల్ రవీందర్ సంఘటన స్దలానికి చేరుకుని మృతదేహాలను మాచర్లకు తరలించి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి కారణం అయిన వాహనాన్ని గుర్తించినట్టుసమాచారం.

ప్రభాత వార్త

స్టాఫ్ రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పల్నాడు, గుంటూరు జిల్లాల్లో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తి గలవారికి స్టాఫ్‌రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

స్టాఫ్ రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు

మాచర్ల, పిడుగురాళ్ల, ప్రత్తిపాడు, సత్తెనపల్లి, పెదకూరపాడు, పెదకాకాని, ఆచార్య నాగార్జున వర్సిటీ

దుగ్గిరాల, నిజాంపట్నం, చెరుకుపల్లి, మేడికొండూరు, చేబ్రోలు

ఆసక్తిగల అభ్యర్థులు తమ బయోడేటాతో సంప్రదించగలరు

యూనిట్ కార్యాలయము

NH-5, చిలకలూరిపేట రోడ్, అంకిరెడ్డిపాలెం, గుంటూరు

ఫోన్: 9848171767

# ప్రపంచంలో 60 కోట్లకు చేరువవుతున్న కరోనా కేసులు

**64.55 లక్షలకు చేరుకున్న మృతులు**

**జెనీవా, ఆగస్టు 15:** ప్రపంచదేశాల్లో కరోనా వ్యాప్తి పెరుగుతోంది. వైరస్ మహమ్మారిలా విస్తరిస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థసైతం గుర్తించింది. ప్రతి పదిలక్షల జనాభాలో 76,387 మందికి కరోనాసోకుతుంటే వారిలో 828 మంది చనిపోతున్నారు. గడచిన ఒక్కరోజులోనే 3.26 లక్షలమందికి కరోనాసోకింది. ప్రపంచదేశాల్లో సోమవారం నాటికి 59.54 కోట్లమందికి కరోనాసోకి వారిలో 64.55 లక్షలమంది చనిపోయారు. మరో 45,624 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 56.84 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.01 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 21.86 కోట్లమందికి కరోనాసోకి 18.89 లక్షలమంది చనిపోయారు. మరో 9433 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.10 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 57.45 లక్షలమంది ఇప్పటికీ ఆందోళనగా ఉంది.ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.24 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.13 లక్షలమంది చనిపోయారు. మరో 9791 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.56 కోట్లకుపైగా నమోదుకాగా మరో 53.18 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియాదేశాల్లో మొత్తం 17.68 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 14.55 లక్షలమంది చనిపోయారు. మరో 14,693 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 16.81కోట్లకుపైగా ఉన్నాయి. మరో 72.46 లక్షలమంది ఇప్పటికీ ఆందోళనకరంగా ఉన్నట్లు తేలింది. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.30 కోట్లమందికి కరోనాసోకి 13.20 లక్షలమంది చనిపోయారు. మరో 10,576 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.06 కోట్లకుపైబడ్డాయి. మరో 10.71 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.25 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 2,57,121 మందిచనిపోయారు. రికవరీలు 1.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,06,458 మంది ఇప్పటికీ ఐసియుల్లోనే కొనసాగుతున్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాలవరంగాచూస్తే మొత్తం 1.18 కోట్లకుపైగా కేసులునమోదయ్యాయి. వారిలో 18,153 మంది చనిపోయారు. రికవరీలు 1.15 కోట్లవరక ఉన్నాయి. మరో 3.40 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.



### 2047 నాటికి అభివృద్ధి చెందిన

# దేశంగా భారత్

**ఐదు ప్రతిజ్ఞలు చెయ్యాలన్న ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** భారతదేశం 75యేళ్ల స్వాతంత్ర్య వేడుకలను జరుపుకుంటున్న 15 ఆగస్టు చారిత్రాత్మక ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించిన తర్వాత జాతిని ఉద్దేశించి ప్రసంగించిన ప్రధాని నరేంద్ర మోడీ, 2047నాటికి భారత దేశం కోసం స్వాతంత్ర్య సమరయోధుల కలలను నెరవేర్చేందుకు పౌరులు తీసుకోవాల్సిన ఐదు ప్రతిజ్ఞలను జాబితా చేశారు. ప్రధాని మోడీ పేర్కొన్న ముఖ్యమైన 5 ప్రతిజ్ఞలు పాటిస్తే వచ్చే 25 యేళ్లలో భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందన్నారు ప్రధాని నరేంద్ర మోడీ. ప్రస్తుతం 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న వేళా ప్రధాని నరేంద్ర మోడీ వచ్చే 25 యేళ్లలో భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలని ఆకాంక్షించారు. తాను యువతను రాబోయే 25 సంవత్సరాల జీవితాన్ని దేశాభివృద్ధికి అంకితం చేయాలని కోరుతున్నానని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. 2047 సంవత్సరం నాటికి భారతదేశ అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలని యువత ప్రతిజ్ఞ చేయాలన్నారు. భారతదేశ పౌరులు మానవాళి అభివృద్ధికి కృషి చేస్తారని ప్రధాని మోడీ అన్నారు. అలాగే మనం ఇతరులలాగా మారడానికి ప్రయత్నించకూడదు, మన ఆలోచనలో బానిసత్వం యొక్క జాడ ఉండకూడదని ప్రధాని మోడీ పేర్కొన్నారు. కొన్నిసార్లు మన ప్రతిభకు భాషా అవరోధాలు అడ్డుగా ఉంటాయని, మన దేశంలోని ప్రతి భాష గురించి గర్వపడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. మనం ప్రపంచం నుంచి ధృవీకరణను కోరుకోకూడదని పేర్కొన్న మోడీ, గర్వించదగిన దేశంగా మన గుర్తింపును కాపాడుకోవాలని తెలిపారు. ఇక మన వారసత్వం గురించి మనం గర్వపడాలి. మన మూలాలకు మనం కనెక్ట్ అయినప్పుడు మాత్రమే మనం ఎత్తుకు ఎగరగలమని ప్రధాని మోడీ పేర్కొన్నారు. మన వారసత్వ సంపదను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మనం ఎత్తుకు ఎదిగినప్పుడే మొత్తం ప్రపంచానికి పరిష్కారాలను అందిస్తాము అని ప్రధాన మంత్రి అన్నారు. సజాతి అభ్యున్నతికి పాటుపడేందుకు మనం ప్రజలుగా ఐక్యంగా ఉండాలని నాల్గవ ప్రతిజ్ఞ చేయాలన్నారు. భారతదేశ ప్రగతికి సమానత్వం మూలస్తంభం అని మోడీ పేర్కొన్నారు. భారతదేశమే మొదటి ప్రాధాన్యతగా మనం ఐక్యంగా ఉన్నామని నిర్ధారించుకోవాలని ప్రధాని మోడీ అన్నారు. మహిళలకు సమానత్వాన్ని ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ ప్రజల మధ్య సమానత్వం అవసరమని కూడా ఆయన అన్నారు. భారత దేశ వృద్ధికి మహిళల పట్ల గౌరవం ఒక ముఖ్యమైన మూలస్తంభమని, మన 'నారీ శక్తి'కి మనం మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఆడ, మగ ఇద్దరినీ సమానంగా చూడాల్సిన అవసరం ఉందని ప్రధాని నరేంద్రమోడీ గుర్తుచేశారు. వేధింపుల నుంచి మహిళలు బయటపడేలా సంకల్పం తీసుకోవాలని ప్రధాని నరేంద్రమోడీ కోరారు. ఐదవ ప్రతిజ్ఞపౌరుల కర్తవ్యంగా పేర్కొన్నారు ప్రధాని మోడీ, విద్యుత్తు, నీటిని పొదుపు చేయడం ప్రజల కర్తవ్యం అని ప్రధాని నరేంద్ర మోడీ వెల్ల డించారు. దీనిని అనుసరిస్తే, మనం అనుకున్న ఫలితాలను ముందుగానే చేరుకోగలమన్నారు.

## మోడీపై సోనియా గాంధీ ఫైర్

న్యూఢిల్లీ, ఆగస్టు 15: జాతిపిత మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, మౌలానా అబుల్‌కలామ్ ఆజాద్ లాంటి మహోన్నత నేతలను కించపరచడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ మండిపడ్డారు. రాజకీయంగా తమకు ఉపయోపడుతుందనే ఉద్దేశంతో వీరిపై చేస్తున్న ప్రచారాన్ని ఇకనైనా ఆపాలని కోరారు. దేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆమె ప్రజలకు శుభాకాంక్షలు తెలియచేశారు. 75 సంవత్సరాలుగా భారత బలగాలు దేశానికి చేసిన త్యాగాలను తక్కువ చేసి చూపించేందుకు కేంద్రం ప్రయత్నాస్తోందని, రాజకీయ ప్రయోజనాల కోసం చారిత్రక వాస్తవాలను తప్పుగా చిత్రీకరిస్తోందని, అటువంటి వాటిని కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోబోదని హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ అనుసరిస్తోన్న ఫాసిస్టు ధోరణిని తీవ్రంగా తప్పుపట్టారు. కర్ణాటకలో బిజెపి హర్ ఘర్ తిరంగాలో భాగంగా నెహ్రూ ఫోటోను తొలగించడంపై ఆమె తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దేశంలో గతం సాధించిన విజయాలను కేంద్రం చిన్నచూపు చూస్తోందని, వాటిని అణగదొక్కుతోందన్నారు. 75 సంవత్సరాలుగా అత్యంత ప్రతిభావంతులైన భారతీయులు అన్ని రంగాలలో దేశాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపించారని, స్వేచ్ఛ, న్యాయమైన, పారదర్శక ఎన్నికల వ్యవస్థకు మహానుభావులు పునాదులు వేశారని, ఇప్పుడు ఆ పునాదులను కూకటివేళ్లతో సహా పెకిలించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.




## అహింసావాదంతో సత్తాను చాటి చెప్పిన కాంగ్రెస్: రాహుల్

**కాంగ్రెస్ ఆఫీసునుంచి మహాత్మాగాంధీ స్మృతివనం వరకు 'ఆజాది గౌరవ్ యాత్ర'**

**న్యూఢిల్లీ, ఆగస్టు15:** భారత్ 75 ఏళ్ల క్రితం అహింసా సిద్ధాంతాన్ని అనుసరించి తన సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఆ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ త్యాగధనులైన స్వాతంత్ర్యపోరాటయోధులను గుర్తు చేసుకుంటూ 'ఆజాది గౌరవ్ మార్చ్' నిర్వహిస్తున్నదని రాహుల్ పేర్కొన్నారు. స్వాతంత్ర్యదినం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చేసిన ప్రసంగంలో వారసత్వం, బంధుప్రీతి గురించి మాట్లాడారని అందుకు మీ సమాధానమేమిటని ప్రశ్నించగా, ఆ విషయాలపై తాను ఎటువంటి వ్యాఖ్యలు చేయదలచుకోలేదని రాహుల్ స్పష్టం చేశారు. 76వ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా రాహుల్ గాంధీ ప్రతిఒక్కరికి అభినందనలు చెప్పారు. కాంగ్రెస్ నాయకులు పార్టీ ప్రధాన కార్యాలయం నుండి గాంధీ స్మృతివనం వరకు ఆజాది గౌరవ్ యాత్ర పేరుతో పాదయాత్ర చేశారు. ఈ మార్చ్‌లో రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీ వాద్రా, అంబికాసోని, గులాంనబీఆజాద్, ఆనంద్‌శర్మ, వేణుగోపాల్‌లతో పాటు ఇతరులు పాల్గొన్నారు. గాంధీ స్మృతివనం చేరుకున్న వీరంతా మహాత్మాగాంధీకి శ్రద్ధాంజలి ఘటించారు. స్వాతంత్ర్యదినం వంటి విశేషమైన సందర్భాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ ఆజాది గౌరవ్ యాత్ర చేపట్టిందని యాత్ర అనంతరం రాహుల్‌గాంధీ తన ట్విట్టర్‌లో పేర్కొన్నారు. భారత మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చేసిన ప్రసంగాన్ని పోస్టుచేసిన రాహుల్ గాంధీ మనదేశ సంస్కృతి సంప్రదాయాలకు సంబంధించిన ప్రధాన చిత్రాలను కూడా పెట్టారు. మన మాతృభూమిని మనమంతా ప్రేమించాలి. మన ప్రాచీన చరిత్రను గుర్తుచేసుకుంటూ కర్తవ్యదీక్షతో వినూత్నంగా ఉండాలి. హ్యాపి ఇండిపెండెన్స్ డే, జైహింద్ అంటూ రాహుల్ గాంధీ ట్విట్టర్‌లో వివరించారు.

## భూమికి 30 కిలోమీటర్ల పైన మువ్వన్నెల రెపరెపలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** స్వాతంత్ర్య వజ్రోత్సవాన దేశం మొతనం మువ్వన్నెల రంగులతో ధగధగమంటోంది. వాడవాడలా రెపరెపలాడుతున్న త్రివర్ణ పతాకాలు దేశానికి కొత్తందాలు తీసుకొచ్చాయి. ఈ పతాకాల రెపరెపలు ఒక్క భూమికే పరిమితం కాలేదు. ఈ నేలకు పైన 30 కిలోమీటర్ల ఎత్తులోనూ ఓ జాతీయ జెండా ఎగురుతూ నింగికే శోభను తీసుకొచ్చింది. స్వాతంత్ర్య వజ్రోత్స వాలను పురస్కరించుకుని స్పేస్ కిడ్జ్ ఇండియా అనే సంస్థ బెలూన్ సాయంతో 1,06,000 అడుగుల ఎత్తుకి జాతీయ జెండాను పంపి ఆవిష్కరించింది. స్పేస్ కిడ్జ్ ఇండియా అనేది దేశానికి యువ శాస్త్రవేత్తను అందించేందుకు కృషి చేస్తున్న సంస్థ. హద్దులు లేని ప్రపంచం కోంస చిన్నారుల్లో అవగాహన కల్పిస్తోంది. ఇటీవల లోఎర్త్ ఆర్బిటర్‌లోకి ఉపగ్రహం ఆజాదీశాట్‌ను ప్రయోగించింది. దేశవ్యాప్తంగా 750 మంది విద్యార్థినులతో ఈ ఉపగ్రహాన్ని అభివృద్ధి చేశారు. అయితే దీనిని మోసుకెళ్లిన స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ ఉపగ్రహాన్ని కక్ష్యలో పెట్టడంలో విఫలమైంది. దేశం స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్న వేళ అంతరిక్షం నుంచి కూడా సందేశాలు వెల్లు వెత్తుతున్నాయి. అంతర్జాయ అంతరిక్ష కేంద్రం నుంచి వ్యోమగామి స మంతా క్రిస్టో ఫోరెట్టి ఒక విడియో సందేశాన్ని పంపు తూ భారత్‌కు 75 వసంతాల స్వాతంత్ర్య శుభాకాంక్ష లు తెలిపారు. అలాగే భారతీయ అమెరికన్ వ్యోమగామి రాజాచారి కూడా ఆసక్తికర ఫోటోలు షేర్ చేశారు. భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తన తండ్రి నగరమైన హైదరాబాద్ ఎలా వెలిగి పోతోందో అంతరిక్షం నుంచి వీక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. భారతీయ అమెరికన్లు నిత్యం పురోగమిస్తున్న వాటిలో నాసా కూడా ఒకటన్నారు. ఈ సందర్భంగా అంతరిక్ష కేంద్రంలో భారత పతాకాన్ని ఆవిష్కరించిన ఫోటోలను షేర్ చేశారు.





## ఆంగ్‌శాన్‌సుకీకి ఆరేళ్ల జైలు

**నిధుల దుర్వినియోగం ఆరోపణలపై శిక్ష ఖరారు**

**మయన్మార్, ఆగస్టు15:** మయన్మార్ కీలకనేత, నోబెల్ బహుమతి విజేత ఆంగ్‌సాన్‌సూకీకి అక్కడి కోర్టు ఆరేళ్ల జైలు శిక్ష విధించినట్లు సమాచారం. నాలుగు అవినీతి కేసులతో సూకీకి సంబంధం ఉన్నట్లు పేర్కొంటూ కోర్టు ఆమెకు ఆరేళ్ల జైలు శిక్షను ఖరారు చేసినట్లు అనధికార వర్గాలు తెలిపాయి. దేశంలో ఆరోగ్యం, విద్యను ప్రోత్సహించేందుకు ఆమె స్థాపించిన 'డా ఎన్ క్యీ' ఫౌండేషన్ నిధులను దుర్వినియోగం చేశారంటూ కోర్టు ఆమెను దోషిగా తేల్చింది. సొంత ఇంటిని నిర్మించుకునేందుకు ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూమిని రాయితీ ధరకు లీజుకు తీసుకున్నట్లు తేల్చిన న్యాయస్థానం శిక్ష ఖరారు చేసినట్లు వర్గాలు పేర్కొన్నాయి. మయన్మార్‌లో సైన్యం తిరుగుబాటు చేసి అధికారాన్ని స్వాధీనం చేసుకున్న తర్వాత సూకీని గతేడాది ఫిబ్రవరి 1న అరెస్టు చేశారు. సాధారణ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలతో ఆమెను పదవి నుంచి తొలగించారు. ఆమెతో పాటు పలువురు నేతలను కూడా నిర్బంధంలోకి తీసుకున్నారు. అప్పటి నుంచి సూకీని నిర్బంధంలోనే ఉంచి ఆమెపై పలు కేసులు మోపుతున్నారు. ఇప్పటికే పలు కేసుల్లో ఆమెకు జైలు శిక్షలు కూడా విధించారు. 1989,2010మధ్యలో ఆంగ్ సాన్ సూకిని దాదాపు పదిహేనేళ్లపాటు సైన్యం గృహ నిర్బంధంలోనే ఉంచింది. ఇప్పుడు మరిన్ని అభి యోగాల్లో దోషిగా తేల్చింది. వాకీటాకీలను అక్రమంగా దిగుమతి చేసుకున్నారనని 6 లక్షల డాలర్ల నగదును, బంగారు కడ్డీలను లంచంగా తీసుకున్నారని 4,5 సంవత్సరాల జైలుశిక్ష విధించింది.

## జడ్జిలపై కాదు తీర్పులపైనే సద్విమర్శలుండాలి


**సుప్రీంకోర్టు కాబోయే సిజెఐ యుయులలిత్**



**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** కోర్టులు వెలువరించే తీర్పులను విమర్శిస్తే నష్టం లేదని కానీ వ్యక్తిగత కారణాలతో న్యాయమూర్తులను విమర్శించడం సరికాదని సుప్రీంకోర్టుకు కాబోయే ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యుయులలిత్ అన్నారు. ఆగస్టు 27న ప్రస్తుత సిజెఐ ఎన్వీరమణనుంచి లలిత్ బాధ్యతలు స్వీకరించబోతున్నారు. ఒక జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ జడ్జిలు కేవలం వారి తీర్పులు, ఆర్డర్ల ద్వారా మాత్రమే మాట్లాడతారని అన్నారు. కాబట్టి విమర్శలు కేవలం తీర్పులపై మాత్రమే ఉండాలన్నారు. ఎవరైనా సరే తీర్పులను మాత్రమే చూడాలని, వాటి వెనుక ఉన్న జడ్జిలను చూడకూడదని అన్నారు. న్యాయమూర్తులపై సోషల్ మీడియాలో వ్యతిరేకప్రచారంజరుగుతోందని, వీటిపై జడ్జిలు వెంటనేప్రతిస్పందించరని, దీన్ని బలహీనతగా కూడా చూడకూడదని ఆయన హితవు చెప్పారు.

## 10 లక్షల ఉద్యోగాలను భర్తీచేసి నిరుద్యోగం తరిమేస్తాం

**స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రజలకు సిఎం నితీష్ వరాలు**



**పాట్నా, ఆగస్టు 15:** 75వ స్వాతంత్ర్యదినోత్సవం రోజున ఎనిమిదోసారి ముఖ్యమంత్రి బాధ్యతలుచేపట్టిన సిఎం నితీష్‌కుమార్ బీహార్‌ప్రజలకు వరాలు కురిపించారు. తమ ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా 10 లక్షల ఉద్యోగాలను భర్తీచేస్తామని తన డిప్యూటి సిఎం తేజస్వియాదవ్ చెప్పినట్లుగా ఉపాధి కల్పనకు మరింతప్రాధాన్యతనిస్తామని చెప్పారు.మేమిద్దరం కలిసి పనిచేస్తున్నామని, ఇపుడు ఇద్దరం కలిసే పది లక్షల ఉద్యోగాల కల్పనకు కృషిచేస్తామని చెప్పారు. మేం వాస్తవానికి తమ హయాంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలని నిర్ణయించామని ఈ లక్ష్యాన్ని అటు ప్రభుత్వరంగం, ఇటు ప్రైవేటురంగంలోను సాధిస్తామని అన్నారు .బీహార్‌లో ఉపాధికల్పనకంటే పెద్ద సమస్య మరేమీలేదని, నేనుచేసిన వాగ్దానాలను ఏంచేసారని ప్రశ్నిస్తున్నవారికి ఇదే సమాధానంగా నిలిచిందని ఆర్‌జెడి నేత తేజస్వియాదవ్ పేర్కొన్నారు. 2020 ఎన్నికల హయాంలో తాము పదిలక్షల ఉద్యోగాలను కల్పిస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. పునరుత్పత్తి రేటును మెరుగుపరిచేందుకు మహిళల్లో చదువరులు పెరగాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. జనాభా చట్టం నిష్ప్రయోజనమని అన్నారు. ఈచట్టం అమలుచేసిన తర్వాత చైనా పరిస్థితి అందరికీ తెలుసునని, ఇపుడు రానురాను పిల్లల సంఖ్యను పెంచుతూ వస్తోందని, వాస్తవానికి మహిళల్లో పునరుత్పత్తిరేతు పడిపోతోందని, ఉన్నత విద్యకారణంగా సంతానం కోసం మహిళల ధ్యాస తగ్గిందని అన్నారు. ఈదిశగా కూడా కృషిచేస్తూ తమ లక్ష్యాన్ని సాధిస్తామని చెప్పారు. జెడియు మొదటినుంచి జనాభానియంత్రణను వ్యతిరేకిస్తోందని ఆయన చెప్పారు. 16వ సారి పాట్నాలో ఆయన జాతీయ పతాకిన్ని ఎగురవేసి సభలోప్రసంగించారు. సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి తమ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని అన్నారు.

## భారత్ బయోటెక్ నాసాల్‌స్ప్రే వ్యాక్సిన్ సక్సెస్

**హైదరాబాద్, ఆగస్టు 15:** భారత్ బయోటెక్ ముక్కుద్వారా వేసే కరోనా వ్యాక్సిన్ పరీక్షలు విజయవంతం అయ్యాయి. బిబివి154 వ్యాక్సిన్‌గా చెపుతున్న ఈ నాసాల్ వ్యాక్సిన్ మూడోదశ ఫలితాలు సానుకూలంగా వచ్చినట్లు భారత్ బయొటెక్ తన అధికారిక ట్వీట్‌లో వెల్లడించింది. బిబివి 154 ఇంట్రానాసల్‌టీకాను ఇచ్చేందుకు కావాల్సిన అన్ని పరీక్షలను పూర్తిచేసామని వివరించింది. ఇక ఈటీకా పూరిన తసురక్షితమైనదని, వ్యాధినిరోధక శక్తిని సమర్థంగా ప్రేరేపిస్తోందని తెలిపింది. కొన్ని మార్పులుచేసిన అడినోవైరస్ వెక్టార్‌సాయంతో ఈ టీకాను అభివృద్ధిచేసినట్లు వెల్లడించింది. వాషింగ్టన్ యూనివర్సిటీఇన్ సెయింట్‌లూయిస్ భాగసామ్యంతో ఈ టీకాను అభివృద్ధిచేసామని వివరించింది. ఇక బూస్టర్‌డోసుగాను బిబివి 154ను ఇవ్వవచ్చుని భారత్ బయోటెక్ వివరించింది. ఈ ప్రయోగాల ఫలితాలను ఔషధ నియంత్రణ ప్రాధికార సంస్థకు నివేదించామనికూడా సంస్థ యాజమాన్యం వెల్లడించింది.



## గోడకూలి ఒకే కుటుంబంలో ఐదుగురు మృతి

నయారాయ్‌పూర్, ఆగస్టు 15: ఇంటిగోడ కూలి ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు మృతి చెందారు. ఈ విషాద సంఘటన ఛత్తీస్‌ఘడ్‌లోని కాంకేర్‌జిల్లాలో సోమవారం జరిగింది. వివరాలను చూస్తే జిల్లాలో గడచిన రెండురోజులుగా కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలకు పఖం జోర్‌ప్రాంతంలోని ఇర్పనాం 'గ్రామంలో ఓ కుటుంబం వారింట్లో వర్షాలకు తలదాచుకుంటున్న సమయంలోనే మట్టిగోడ కూలిపోయింది. ఈప్రమాదంలో దంప తుల తోపాటు వారి ముగ్గురుపిల్లలుచనిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు అదికారులు ఘటనా స్థలానికి చేరుకుని మొత్తం వివరాలను సేకరించారు. కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు.

## మరాఠా, ధంగార్, ఒబిసిలకు రిజర్వేషన్లు

**మహారాష్ట్ర పంద్రాగస్టు ప్రసంగంలో సిఎం ఏక్‌నాథ్‌షిండే**



**ముంబయి, ఆగస్టు15:** మహారాష్ట్రలో ఇతర వెనుకబడిన తరగతులు,మరాఠా, ధంగార్ కులాలకు రిజర్వేషన్లు కల్పించేందుకు కృషిచేస్తామని తమ ప్రభుత్వం సామాన్యమానవుడినుంచి అన్ని వర్గాలకు సమున్నత సేవలందించేందుకే ఉందని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే తెలిపారు. 75వ స్వాతంత్ర్యదినోత్సవాల సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం షిండే మాట్లాడుతూ రాష్ట్రంలోని అనేక ప్రాంతాలు భారీ వర్షాల కారనంగా వరదలకు గురయి అపారనష్టం కలిగించాయని, బాధ్యతలు స్వీకరించిన మొట్ట మొదటిరోజునుంచే ప్రజలకు సుస్థిర పాలన అందించే దిశగా చర్యలుచేపట్టామని సామాన్యులు, రైతులు, ఉద్యోగుల సంక్షేమానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఒబిసిలు, మరాఠా, ధంగార్ కులాలకు రిజర్వేషన్‌ప్రయోజనాలు అందించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. 15 లక్షలహెక్టార్ల సాగుభూమి వరదలకు దెబ్బతిన్నదని, రాష్ట్రంలోని 28 జిల్లాలు భారీ వర్షాలు వరదలకు దెబ్బతిన్నాయన్నారు. నిరాశ్రయులయిన ప్రజలకు ఇందుకు సంబంధించి పూర్తి సాయం అందిస్తున్నట్లు తెలిపారు. భారీ వర్షాలు వరదలనుంచి రక్షణ చర్యలుచేపట్టేందుకు శాస్త్రీయపద్ధతిలోనే వ్యర్థాలను తొలగించాలనినిర్ణయించినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు.

## రేసులో వెనకబడ్డా ప్రధాని ఛాన్స్ లేకపోలేదు



**తాజా సర్వేలో విదేశాంగమంత్రి లిజ్‌ట్రస్‌కే ఎక్కువ ఛాన్స్**

**లండన్, ఆగస్టు15:** బ్రిటన్ ప్రధానమంత్రి రేసులో ఉన్న రిషి సునాక్, సొంతపార్టీకి చెందిన ప్రత్యర్థితో పోలిస్తే వెనుకంజలో కొనసాగుతున్నారు. కన్జర్వేటివ్ పార్టీ నేత పోటీలో లిజ్‌ట్రస్ ఆధిక్యంలో కొనసాగుతున్నట్లు తాజా సర్వే వెల్లడించింది. ది అబ్జర్వర్ వార్తాపత్రికలో వచ్చిన ఒపీనియమ్ సంస్థ చేపట్టిన సర్వేలో 570 మంది కన్జర్వేటివ్ సభ్యులు పాల్గొనగా లిజ్ ట్రస్‌కు 61 శాతం, రిషిసునాకు 39 శాతం మద్దతు లభించింది. దాదాపు 22 అంశాలపై టోరి మెంబర్లను ప్రశ్నించగా దాదాపు సగానికిపైగా ట్రస్‌కే తమ ఓటు వేశారు. ఇప్పటివరకు లిజ్‌ట్రస్ ముందంజలో ఉన్నప్పటికీ పార్టీ నేతగా గెలిచేందుకు రిషీకి ఇంకా అవకాశాలున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. ముఖ్యంగా ట్రస్‌కు సీనియర్ కన్జర్వేటివ్ సభ్యులు మద్దతు పలుకుతుండగా, సునాక్‌కు మాత్రం యువనేతు అండగా ఉన్నట్లు తాజా సర్వేలను బట్టి తెలుస్తోంది. అయితే బోరిస్ జాన్సన్‌ను రాజీనామా చేయాలని రిషి సునాక్ కోరడం ఆయనకు ప్రతికూలంగా మారుతున్నట్లు తెలుస్తోంది. జాన్సన్‌కి సన్నిహితురాలుగా పేరొందిన ట్రస్ మాత్రం బోరిస్ జాన్సన్‌ను రాజీమాన చేయాలని కోరకపోవడం ఆమెకు కలసివస్తుందని విశ్లేషకులు అంచనావేస్తున్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు14,917 మృతులు 32 దేశంలో మొత్తం కరోనాబాధితులు 4,42,68,381

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్ ఆగస్టు15:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 14,917కేసులు నమోదయ్యాయి.32 మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,42,68,381కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,36,23,804మంది కోలుకోగా 1,17,508మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు కరోనాతో మృతి చెందినవారు 5,27,069కు చేరినట్లు అంచనా.

## భారత్‌కు ప్రపంచం నలుమూలల నుంచి శుభాకాంక్షల వెల్లువ

**వాషింగ్టన్, ఆగస్టు 15:** ఆజాదీకా అమృత్ మహోత్సవ్ వేళ భారత్‌కు ప్రపంచం నలుమూలల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ భారత్‌కు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆదివారం రాత్రి భారత్-అమెరికన్ కమ్యూనిటీ, తమ దేశాన్ని మరింత సృజనాత్మకంగా, సమ్మిళితంగా, బలంగా నిలుపుతోందన్నారు. అమెరికాలోని నాలుగు మిలియన్ల ఇండో-అమెరికన్లు సహా ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకొంటున్నారు. గాంధీజీ మార్గదర్శకత్వంలోని అహింస, నిజాయతీ ఆధారంగా సాగుతున్న వారి ప్రజాస్వామ్య ప్రయాణాన్ని గౌరవించేందుకు అమెరికా కూడా వారితో కలుస్తుంది. ఇరు దేశాల ప్రజల మధ్య బంధంతో మా భాగస్వామ్యం భవిష్యత్తులో మరింత బలోపేతం అవుతుంది. అమెరికా తరపున భారత ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు అని పేర్కొన్నారు. అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకన్ కూడా భారత్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఇరు దేశాల భాగస్వామ్యం 75యేళ్లు పూర్తి చేసుకుందని ఆయన గుర్తుచేశారు. ప్రపంచ భద్రత, క్షేమం కోసం భవిష్యత్తులో మా రెండు ప్రజాస్వామ్య దేశాలు మరింత కృషి చేస్తాయి. ఈ విషయంలో నాకు నమ్మకం ఉంది అని పేర్కొన్నారు. ఆస్ట్రేలియా ప్రధాని అల్బానెస్ లౌడ్స్ సోమవారం ఉదయం భారత్‌కు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఆవిర్భవించిన



స్వతంత్ర భారత్ సాధించిన విజయాలు అపూర్వమైనవి. ఇరు దేశాల సంబంధాలను పరస్పర గౌరవం, స్నేహం, సహకారంతో మరింత బలోపేతం చేసుకొంటాం. నా తొలి పర్యటక నిమిత్తం క్వాడ్ భేటీ కోసం టోక్యో వెళ్లినప్పుడు ప్రధాని మోడీని కలిశాను. జపాన్ ప్రధాని, అమెరికా అధ్యక్షుడితో కలిసి ఇండో-పసిఫిక్‌లో మా ప్రణాళికను బలోపేతం చేసుకొన్నాం. భారత్- ఆస్ట్రేలియా సమగ్రమైన వ్యూహాత్మక భాగస్వాములు అని పేర్కొన్నారు.

## అసోంలో లక్షకుపైగా సోషల్ మీడియా కేసుల ఉపసంహరణ

**స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో సిఎం హిమంత్‌బిశ్వశర్మ**

**గువాహతి, ఆగస్టు 15:** అస్సాం ప్రభుత్వం న్యాయవ్యవస్థపై భారం తగ్గించేందుకు లక్షకుపైగా ఉన్న మైనర్‌కేసులను ఉపసంహరించాలని నిర్ణయించింది. సోషల్‌మీడియా పోస్టులపై నమోదయిన కేసులన్నింటినీ విత్‌డ్రా చేయాలని నిర్ణయించింది. దీనివల్ల న్యాయవ్యవస్థపై భారం తగ్గుతుందని ముఖ్యమంత్రి హిమంత్‌బిశ్వశర్మ పేర్కొన్నారు. ఫేస్‌బుక్, ట్విట్టర్‌పోస్టులపై నమోదయిన కేసులే వీటిలో ఎక్కువ ఉన్నాయని, ఇవన్నీ ప్రస్తుతం కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. ఈనెల 14వ తేదీ అర్ధరాత్రివరకూ పెండింగ్‌లో ఉన్న ఈమైనర్‌కేసులన్నింటినీ ఉపసంహరించాలనినిర్ణయించినట్లు తెలిపారు. దీనివల్ల ఇపుడు న్యాయవ్యవస్థ తీవ్రస్థాయి కేసులపై దృష్టిపెట్టే అవకాశం ఉంటుందన్నారు. ఇందుకోసం ప్రభుత్వం న్యాయవ్యవస్థకు ఈకేసులు ఉపసంహరించాలని పిటిషన్ దాఖలుచేస్తుందని అన్నారు. అలాగే రాష్ట్రంలో ఉన్నయుఎల్ఎఫ్ఎ(ఉల్ఫా) పరేష్‌బారువా వర్గం హింసను వీడి జనజీవన స్రవంతిలోకి రావాలని కోరారు. చర్చలద్వారానే అన్ని అంశాలు సమస్యలుపరిష్కారం అవుతాయని, అస్సాం ఉగ్రవాదాన్ని ప్రోత్స హించబోదని అన్నారు. రామాయణ, మహాభారత కాలం నుంచి అస్సాం భారత్‌లో అంతర్భాగంగా నిలిచిందని, గడచిన మూడేళ్లలో సార్వ భౌమ అస్సాంగా నిలిపేందుకు అవిరళ కృషిజరిగిందన్నారు.



ఉల్ఫాకు చెందిన అనేక మంది ఇపుడు స్వాతంత్ర్య దినోత్సవాల్లో పాల్గొనడం సంతోషకరమని పేర్కొన్నారు. అలాగే వచ్చేనెలలోనే పదివేల ప్రభుత్వ ఉద్యోగాలు ప్రనకటిస్తున్నట్లు తెలిపారు. పారదర్శ కంగానే లక్ష ఉద్యోగాలు భర్తీచేయాలని నిర్ణయిం చామని, ఇప్పటికే 30వేల కొలువులు ఇచ్చామని అన్నారు.

## మన పూర్వీకుల పుణ్యఫలాలు మనం అనుభవిస్తున్నాం
### దేవాలయాల్లో భక్తి భావం పెరగాలి: ఎమ్మెల్యే



**శ్రీకాళహస్తి,ఆగస్టు 15 ప్రభాతవార్త:** భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఎన్నో త్యాగాలను చేసిన మహానుభావుల పుణ్యఫలాలను మనం నేడు అనుభవిస్తున్నామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనంరెడ్డి అన్నారు. సోమవారం 76వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను శ్రీకాళహస్తీశ్వ రాలయంలో పాల్గొన్నారు. పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయంలోని పరిపాలనా భవనాల వద్ద జాతీయ జెండాను ఎగురవేసి వందన స్వీకారం చేసారు. ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజురు తారక శ్రీనివాసులు సారధ్యంలో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను ఏర్పాటు చేసారు. ఇఓ వికె సాగర్‌బాబు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి పూజలతో కార్యక్రమాల్ని ఏర్పాటు చేసారు. స్వాతంత్ర్యం సాధించి 75 సంవత్సరాలు పూర్తి అయిన సంబదర్భంగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రపంచానికి చాటిచెప్పటానికి హర్ ఘర్‌పే తిరంగా కార్యక్రమం రూపొందించంటం ఆయన దేశ భక్తికి నిదర్శనం అన్నారు. ఈ నేపధ్యంలో రాష్ట్రంలో కార్యక్రమాల నిర్వహణకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపు నివ్వటం మహానేతలకు ఇస్తున్న గౌరవం అన్నారు. నేడు దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందంటే మనం పరాయి పాలన నుంచి విముక్తి పొందటమే అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఉద్వేగభరిత ప్రసంగాన్ని చేసారు.

బాలికల ఉన్నత పాఠశాలలో: శ్రీకాళహస్తిలోని కొత్తపేటలో గల జిల్లా పరిషత్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో శాసనసభ్యుడు పాల్గొన్నారు. అలాగే పెండ్లిమండపం వద్ద జాతీయ జెండాను ఎగురవేసిన ఆయన బిక్షాల గాలిగోపురం వద్ద జెండా ఎగురవేసి వందన స్వీకారం స్వీకరించారు. కాగా తొట్టంబేడు మండలంలోని సాంబయ్యపాళెం చెరువు వద్దశాసనసభ్యుడు అమృత్ సరోవర్ కార్యక్రమాల్ని స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. శ్రీకాళహస్తి పాఠశాలల్లో కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన ఆయా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమాల్లో విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ర్యాలీలు నిర్వ హించారు. ఈ కార్యక్రమాల్లోసభ్యుడు బుల్లెట్ శ్యాం, సాధనమునస్వామి, సుమతి, సునీత, రమాప్రభ, లక్ష్మీపతి, నరసింహారాజు, రమణయ్యనాయుడు, ప్రత్యేకాహ్వానితులు జూలుగంటి సుబ్బారావు, వైకాపా నాయకులు సిరాజ్‌బాషా, కంఠా ఉదయ్, చింతామణి పాండు, నంద నరసింహులు, ఆలయ డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస రాజు తదితరులున్నారు.

# భవిష్యత్ భారతావనికి యువత బాటలు వేయాలి : మంత్రి విశ్వరూప్



## ఏలూరులో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**ప్రభాతవార్త-ఏలూరు:** భారతదేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనుల సేవలను స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్ భారతావని అభివృద్ధికి నేటి యువత బాటలు వేయాలని రాష్ట్ర రవాణా శాఖా మరియు ఏలూరు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పినిపే విశ్వరూప్ పిలుపునిచ్చారు. ఏలూరులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో సోమవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసులు గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం ప్రజలను ఉద్దేశించి మంత్రి విశ్వరూప్ ప్రసంగించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నాటి సమరయోధుల స్ఫూర్తితో జాతీయ సమైక్యత, సమగ్రతలకు కృషి చేసే దిశగా ఏడాది కాలం పాటు అమృత మహోత్సవాలు జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 15 రోజుల పాటు హర్ ఘర్ తిరంగ కార్యక్రమాన్ని నిర్వహించాన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావిస్తూ ప్రతి ఎపేద కుటుంబంలో సంతోషాన్ని నింపి వారి జీవన ప్రమాణ స్థాయిని పెంచేందుకు ప్రభుత్వం నవరత్నాల కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. పరిపాలనా సౌలభ్యం, ప్రజలకు మరింత సత్వర సేవలు అందించే దిశగా నూతన జిల్లాల ఏర్పాటు చేసిందన్నారు. దేశానికి వెన్నుముక రైతు అని, అటువంటి రైతుకు అన్ని విధాలుగా వెన్నుదన్నుగా తమ ప్రభుత్వం నిలుస్తుందన్నారు. జిల్లాలో రైతు బరోసా పథకం ద్వారా ప్రస్తుత సంవత్సరంలో లక్షా 80 వేల మంది రైతులకు రూ.100 కోట్ల ఆర్థిక సహాయం అందించామన్నారు. పంట రుణాలుగా రూ.5,423 వేల కోట్లు మంజూరు చేస్తున్నామని, ఉచిత విద్యుత్, ఉచిత పంటల బీమా పథకం, వైఎస్ఆర్ జలకళ, వైఎస్ఆర్ యంత్ర సేవ పథకం వంటి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నామన్నారు. సాగులో రైతులు ఎదుర్కొనే ప్రతీ సమస్యకు రైతు భరోసా కేంద్రాలు ద్వారా పరిష్కారం అందేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఆగస్టు నెలలో సంభవించే ప్రకృతి వైపరీత్యాల కారణంగా రైతులు పంటలు నష్టపోకుండా వుండేలా జూన్ 1వ తేదీ నాటికి నీటిని విడుదల చేసి ముందస్తు ఖరీఫ్‌కి రైతులను సమాయత్తం చేశామన్నారు. జిల్లాలో మూడవ పంటకు కూడా రైతులకు అవకాశం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, రైతేరాజు అన్న నినాదం మాటల్లో కాకుండా చేతల్లో చూపిస్తున్నామన్నారు. వైఎస్ఆర్ పింఛన్ కానుక క్రింద జిల్లాలోని 2 లక్షల 69,104 వేల మందికి ప్రతీ ఏటా రూ.830 కోట్లు సామాజిక పింఛన్లు అందిస్తున్నామన్నారు. మూడేళ్ళ కాలంలో లక్ష మందికి పైగా కొత్తగా పింఛన్లు మంజూరు చేసి సంక్షేమ ప్రభుత్వానికి నిదర్శనంగా నిలిచామన్నారు. పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 64 వేల మంది నిరుపేదలకు ఇళ్ళ స్థల పట్టాలు పంపిణీ చేశామని, 758 లే అవుట్ల్లో పేదలకు లక్షా 3,077 వేల పక్కా గృహాలను రూ.2,217 వేల కోట్లతో నిర్మిస్తున్నామన్నారు. పరిపాలనా సంస్కరణలో భాగంగా గ్రామ సచివాలయాల ద్వారా ప్రభుత్వ పాలనా వ్యవస్థను నిరుపేదల గుమ్మం వద్దకు తీసుకువెళ్ళామన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, గత ఏడాది 28 వేల డ్వాక్రా సంఘాలకు రూ.1,394 కోట్లు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రెండు వేల సంఘాలకు రూ.200 కోట్లు రుణాలు అందించామన్నారు. వైఎస్ఆర్ అసరా పథకం క్రింద రూ.330 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశామని, ఇళ్ళ స్థల పట్టాలు, డ్వాక్రా రుణాలు, అమ్మఒడి, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, వైఎస్ఆర్ అసరా, వైఎస్ఆర్ సున్నా వడ్డీ వంటి ఎన్నో పథకాలను మహిళల పేరుమీద మంజూరు చేస్తున్నామన్నారు.

విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని నమ్మిన ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమూల సంస్కరణలకు శ్రీకారం చుట్టిందన్నారు. అమ్మఒడి పథకం మూడవ విడతలో లక్షా 84 వేల 239 మంది తల్లుల ఖాతాలో రూ.276 కోట్లు 35 లక్షలు జమ చేశామన్నారు. మనబడి-నాడు నేడు కార్యక్రమం క్రింద జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. వివిధ శాఖల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను ఈ సందర్భంగా మంత్రి వివరించారు. గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపరిచేందుకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ అందించేందుకు చొరవ తీసుకుంటున్న జిల్లా కలెక్టర్ వై.ప్రసన్న వెంకటేష్‌ను మంత్రి ఈ సందర్భంగా అభినందించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కార్యక్రమం ఆద్యంతం చక్కని వ్యాఖ్యాతగా వ్యవహరించిన నరసింహంను మంత్రి విశ్వరూప్ దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎంపి కోటగిరి శ్రీధర్, జిల్లా జడ్జి సి.పురుషోత్తమకుమార్, టిఎండి కోర్ట్ జడ్జి దివాకర్, ఎక్సైజ్ కోర్టు జడ్జి సి.రమణారెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ కౌరు శ్రీనివాస్, ఎమ్మెల్సీ షేక్ సాబ్జి, జిల్లా కలెక్టర్ వై.ప్రసన్న వెంకటేష్, డిఐజి పాలరాజు, ఎస్పీ ఎం.రాహుల్‌దేవ్ శర్మ, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, ఏలూరు ఉడా చైర్మన్ మధ్యాహ్నపు ఈశ్వరి బలరాం, నగరపాలక సంస్థ కమీషనర్ షేక్ షాహిద్, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ బివి.కృష్ణారెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఎగురవేసిన చైర్మన్ కొయ్యే మోషన్‌రాజు, స్పీకర్ తమ్మినేని సీతారామ్

**సచివాలయం, ఆగస్టు 15, ప్రభాతవార్త:** భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75సంవత్సరాలు పూర్తయిన వ జ్రోత్సవ వేళ ఆజాదీ కా అమృత్ మహోత్సవాలన ఘనంగా జరుపుకుంటున్న సందర్భంగా నిర్వహిస్తున్న వేడుకలు రాష్ట్ర శాసనమండలి, రాష్ట్ర శాసనసభా ప్రాంగణాల్లో ఎంతో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర శాసన మండలి భవనంపై శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, రాష్ట్ర శాసనసభ భవనంపై శాసనసభా సీ ్వకర్ తమ్మినేని సీతారామ్ వరుసగా జాతీయ జెండాలను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. రాష్ట్ర ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ జెండాను ఎగురవేసిన చైర్మన్ కొయ్యే మోషన్‌రాజు, స్పీకర్ తమ్మినేని సీతారామ్ భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75సంవత్సరాలు పూర్తయిన వ జ్రోత్సవ వేళ ఆజాదీ కా అమృత్ మహోత్సవాలన ఘనంగా జరుపుకుంటున్న సందర్భంగా నిర్వహిస్తున్న వేడుకలు రాష్ట్ర శాసనమండలి, రాష్ట్ర శాసనసభా ప్రాంగణాల్లో ఎంతో ఘనంగా నిర్వహించారు.

## రామగిరి బంగారు గనుల అంశంలో మరో ముందడుగు
### - ఈ నెలాఖరులో ఖరారు కానున్న టెండర్లు

**అనంతపురం, ఆగస్టు 15 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరి బంగారు గనులను తెరిపించేలా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కల త్వరలోనే నెరవేరబోతోంది. ఈ గనుల పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాది మందికి ఉపాధి లభిస్తుంది. పరిటాల రవీంద్ర హయాంలో ఈ గనులు మూతపడ్డాయి. తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఎమ్మెల్యే కాగానే తెరిపించే అంశాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే నిర్విరామంగా చేసిన కృషితో స్పందించిన కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు ఈ ఏడాది మార్చిలో ఆన్‌లైన్ టెండర్లకు ఆహ్వానించింది. దేశంలో ఎక్కువగా బంగారం గనులు వున ్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ కూడా ఒకటి. అయితే తాజాగా ఇక్కడ వున్న 10 మైన్స్‌తో పాటు ఉత్తరప్రదేశ్‌లోని గోల్డ్‌మైన్స్ విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. రెండు రాష్ట్రాల్లో బంగారుగనులు, దేశ జిడిపికి మైనింగ్ రంగం సహకారం అందించడానికి చేస్తున్న ప్రయత్నాల మధ్య ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లోని 13 బంగారు గనులను వేలం ద్వారా ప్రైవేటు వక్తులకు ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లోని 10 బ్లాకుల్లో, ఐదు బ్లాకుల వేలం ఆగస్టు 26న జరగవచ్చని మిగిలిన ఐదు బ్లాకులను ఆగస్టు 29న వుండే అవకాశం వుందని ప్రభుత్వ తాజా సమాచారమని పిటిఐ వార్తా సంస్థ వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్‌లోని బంగారు గనుల్లో రామగిరి నార్త్‌బ్లాక్, బొక్సంపల్లి నార్త్ బ్లాక్, బొక్సంపల్లి సౌత్‌బ్లాక్, జవాకుల-ఎ బ్లాక్, జవాకుల.

# ప్రయాణికుల రక్షణకే తొలి ప్రాధాన్యత
## - డిఆర్ఎం కె.వెంకటరమణారెడ్డి

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 15 ప్రభాతవార్త:** ౦ైలు ప్రయాణికుల రక్షణ, భద్రతలకే తొలి ప్రాధాన్యత ఇస్తున్నట్లు గుంతకల్లు డివిజన్ రైల్వే మేనేజర్ కె.వెంకటరమణారెడ్డి తెలిపారు. భారత 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సోమవారం స్థానిక రైల్వే క్రీడా మైదానంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డిఆర్ఎం రమణారెడ్డి పతాకావిష్కరణ గావించి, రైల్వే రక్షక దళం, ఎన్‌సిసి భారత్ స్కౌట్స్, గైడ్స్‌లు సమర్పించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జులై తొలిసారి నాలుగు మాసాల్లో గుంతకల్లు డివిజన్ సాధిస్తున్న ప్రగతిని వివరించారు. డివిజన్ స్థూలాదాయం రూ.616.99 కోట్ల రూపాయల ఆదాయాన్ని ఆర్జించడం ద్వారా 73శాతం వృద్ధిని సాధించిందన్నారు. 4.335 మిలియన్ టన్నుల సరుకు రవాణా చేయడం ద్వారా రూ.285.71 కోట్లు, 11.03 మిలియన్ల ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడం ద్వారా రూ.287.56 కోట్లరూపాయల ఆదాయాన్ని అర్జించామన్నారు. డివిజన్‌లోని రేణిగుంట నుంచి దేశ రాజధాని న్యూఢిల్లీకి తొలి సాలుగు మాసాల్లో 2.2 కోట్ల లీటర్ల పాలను రవాణా చేయడం ద్వారా రూ.10.62 కోట్లను అర్జించామన్నారు. డివిన్‌లో రైల్వే నెట్‌వర్క్ విస్తరణకు, మౌలిక సదుపాయాలకల్పనపై ప్రత్యేక దృష్టితో పనిచేస్తున్నామన్నారు. గుత్తి-కల్లూరుల మధ్య 29.58 కిలోమీటర్లు, ఎద్దులదొడ్డి- మద్దికర-24.46 కిమీ.,ల డబ్లింగ్, విద్యుదీకరణ పనులు పూర్తయ్యాయన్నారు. తుమ్మనంగుట్ట- కలికిరిల మధ్య 49.64 కిలోమీటర్ల విద్యుత్ రైలు మార్గం పనులను పూర్తి చేశామన్నారు. ప్రస్తుతం తాటిచెర్ల-జంగాలపల్లి మధ్య 20 కిలోమీటర్ల మేరకు డబ్లింగ్, విద్యుదీకరణ పనులు యుద్ధప్రాతిపదికన జరుగు తున్నాయని, ఈ నెలలో పూర్తి కాగలవన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 37సేఫ్టీ సెమినర్లను నిర్వహించడం ద్వారా 1575 మంది సిబ్బందికి రైలళ్ల భద్రతపై అవగాహన కల్పించామని, 08 వంతెనలను పునర్మిం చడంతో పాటు, మరో 36.74 కిలోమీటర్ల రైలు మార్గాన్ని పునరుద్దరించామని, గుంత కల్లు రైల్వే స్టేషన్లలో మరో 3 ఎస్కులేటర్లను ఏర్పాటు చేశామని, రాయచూర్‌లో రెండు లిఫ్ట్‌లతోపాటు, డివిజన్ లోని మరో తొమ్మిది ప్రధాన స్టేషన్లలో లిఫ్ట్‌లను ఏర్పాటు చేసి ప్రతిపాదనలకు ఆమోదం లభించిందన్నారు. మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్ల సమయపాలన 94 శాతం లక్ష్యం కాగా, చిత్తశుద్ధితో పర్యవేక్షిస్తుండటం ద్వారా 94.20 శాతం సమయపాలనను సాధించామన్నారు. డివిజన్లలో మిషన్ జీరో స్క్రాప్ విధానాన్ని పటిష్టంగా అమలు చేయడం ద్వారా తొలి నాలుగు మాసాల్లో రూ.20కోట్లు రెవెన్యూ రాబడిని సాధించామన్నారు. నిర్భయ నిధులతో ప్రయాణికుల రక్షణకై డివిజన్ పరిధిలోని 18 రైల్వేస్టేషన్లలో వీడియో నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు డిఆర్ఎంలు సూర్యనారాయణ, మురళీకృష్ణ, రైల్వేమహిళ్యా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు కె.రూపా, ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు, మహిళా సంక్షేమ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే రైల్వే ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యాలయంలో రైల్వే ఎస్పీఅజిత్ వేజెండ్ల, డివిజనల్ రైల్వే ఆసుపత్రిలో సిఎంఎస్ డా. ఎండి. నాయక్‌లతోపాటు రైల్వే కార్యాలయాలలో, కార్మిక సంఘాలు ఆయా కార్యాలయాల ఉన్నతాధికారులు, నాయకులు పతాకావిష్కరణ గావించారు.



పతాకావిష్కరణ అనంతరం ప్రసంగిస్తున్న రైల్వే ఎస్పీ అజిత్ వేజెండ్లలు

## నేటినుంచి శ్రీవెంకటేశ్వర వైభవోత్సవాలు
### - వైదిక క్రతువులు ప్రారంభం

**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 15 ప్రభాతవార్త:** తిరుమల శ్రీవారి ఆలయం దిగివచ్చిందా..అన్నట్లుగా నెల్లూరులోని ఏసి స్టేడియంలో టీటీడీ-వీపీఆర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేదికపై నేటినుండే శ్రీవెంకటేశ్వర వైభవోత్సవాలు మొదలుకానున్నాయి. 16వ తేదీ నుండి 20వ తేదీ వరకు జరుగనున్న స్వామి వారి వైభవోత్సవాలకు సింహపురి సర్వం సిద్దమైంది. తిరుమల ఆలయంలో రోజువారీ నిర్వహించే సేవలను మంగళవారం నుండి ఈనెల 20వ తేదీ వరకు టీటీడీ నిర్వహించనుంది. ఇందుకు సంబంధించిన వైదిక క్రతువులు సోమవారం సాయంత్రం మొదలయ్యాయి. ఇందులో భాగంగా వాస్తుహోమం..పంచగవ్య ప్రోక్షణ,, బింబశుద్ధి..స్థాపనతో నమూనా ఆలయాన్ని ప్రారంభించారు. అలాగే స్వామి-అమ్మవార్లకు ఏసీ స్టేడియం మైదానంలో వీధి ఉత్సవం నిర్వ హించారు. ఈ సందర్భంగా కళాకారులు భక్తి సంకీర్తనలు ఆలపించడం..దాదాపు నెల్లూరు నగరమంతా ఏర్పాటుచేసిన మైక్‌ల ద్వారా స్వామి వారి గీతాలు వినిపిస్తుండడం గమనార్హం.

శ్రీ వెంకటేశ్వర వైభవోత్సవాలలో భాగంగా ప్రతి రోజూ ఉదయం 6 గంటలకు సుప్రభాతం..6.30 నుండి 7 గంటల వరకు తోమాలసేవ..కొలువు. 7.30 నుండి 8.15 వరకు నివేదన.. శాత్తుమొర..8.30 నుండి 9.30 వరకఉర రెండో నివేదన జరుగనున్నాయి. ఇక ఉదయం 10 గంటలకు వసంతోత్సవం జరుగనుండా..ఉదయం 10 నుండి సాయంత్రం 5.30 గంటల వరకు భక్తులకు సర్వదర్శనం కల్పిస్తారు. సాయంత్రం 5.30 నుండి 6.30 వరకు సహస్ర దీపాలంకారసేవ..6.30 నుండి 7.30 వరకు వీధి ఉత్సవం..7.30 నుండి 8.30 వరకు రాత్రి కైంకర్యాలు..నిర్వహించనుండగా రాత్రి 8.30 నుండి 9 గంటల వరకు ఏకాంతసేవ నిర్వహిస్తారు.

## ఉపాధ్యాయులకు నేటి నుంచి బయోమెట్రిక్ విధానానికి బదులు ఫేషియల్ రికగ్నిషన్

**విజయవాడ,ఆగస్టు15,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయులకు ఈ నెల 16 నుంచి కొత్త హాజరు విధానం అమలు అవుతోంది. ఇప్పటి వరకు అమలులో వున్న బయోమెట్రిక్ హాజరు విధానం స్థానంలో ఫేషియల్ రికగ్నిషన్ పద్ధతి అమలులోకి వస్తోంది. దీని కోసం సిమ్స్- ఏపీ అనే మొబైల్ యాప్‌ను రూపొందించింది. ఉపాధ్యాయులతో సహా పాఠశాలల్లో పని చేసే సిబ్బంది అంతా ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. తొలుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తన లాగిన్ పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు నమోదు చేయాల్సి వుంది. వారికి సెలవులు ఉన్నాయో కుడా అందులో పేర్కోనాలి. అనంతరం ఫోటోలను మూడు యాంగిల్స్‌లో తీసి అప్‌లోడ్ చేయాల్సి వుంటుంది. ఆ తరువాత వారు పాఠశాలకు వచ్చిన వెంటనే యాప్‌లో లాగిన్ అయి ఫోటో తీసుకుని అప్‌లోడ్ చేయాల్సి వుంటుంది. అది ఉదయం తొమ్మిది గంటలలోపు చేయాల్సి వుంటుంది. నిమిషం ఆలస్యమైన యాప్ అంగీకరించదు., హాజరు బదులు అబ్సెంట్ పడుతుంది. అందువలన ఉపాధ్యాయులు కచ్చితంగా ఉదయం 9గంటలోపు విధులకు హాజరు కావాల్సి వుంటుంది.

# పేద ప్రజల ఆరోగ్యమే సిఎం జగన్ సంకల్పం

- ప్రతి నియోజకవర్గానికి మెడికల్ కళాశాల నిర్మాణానికి శ్రీకారం
- 300 కోట్లతో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి విస్తరణ
- ఎమ్మెల్యే కృషితో అనంతపురం నగరాభివృద్ధి
- ఎంసిహెచ్ బ్లాక్ నిర్మాణానికి భూమి పూజలో మంత్రి పెద్దిరెడ్డి

**అనంతపురం, ఆగస్టు 15 ప్రభాతవార్త బ్యూరో:** పేదల ఆరోగ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, అందులో భాగంగానే ప్రతి పార్లమెంట్‌కు ఒక మెడికల్ కళాశాలను ఏర్పాటు చేస్తున్నారని రాష్ట్ర విద్యుత్, సైన్స్ అండ్ టెక్నాలజి, అటవీ పర్యవరణ, భూ గర్భ జలవనరుల శాఖ మంత్రి, అనంతపురం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. అనంతపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి విస్తరణ పనులకు సోమవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికిముఖ్య అతిథిగా జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరు కాగా కార్యక్రమంలో అనంతపురం ఎంపి తలారి రంగయ్య, అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, నగర మేయర్ మహ్మద్ వసీం చేతుల మీదుగా ఎంసిహెచ్ బ్లాక్ నిర్మాణానికి ఆర్ అండ్‌బి కార్యాలయ ప్రాంగణంలో భూమి పూజ చేశారు. అనంతరం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. గతంలో అనంతపురం జిల్లాకు ఏయిమ్స్ ఆసుపత్రి మంజూరు కాగా నాడు అధికారంలో ఉన్న చంద్రబాబు నిర్వాకం వల్ల ఏయిమ్స్ ఆసుపత్రిని మంగళగిరికి తీసుకెళ్లారన్నారు. అయితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి విస్తరణ ఆవశ్యకతను తీసుకెళ్లారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పందించి ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోని ఆర్‌అండ్‌బి, ఇరిగేషన్, ఇతరాత్ర ప్రభుత్వ కార్యాలయాలకు చెందిన 8.5 ఎకరాలభూమిని ప్రభుత్వ ఆసుపత్రికి బదిలీ చేయడమే కాకుండా రూ.300 కోట్లు ఆసుపత్రి విస్తరణకు నిధులు కేటాయించారన్నారు. అనంతపురం జిల్లా అంటే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఎనలేని మమకారమని అందులోభాగంగానే అనంతపురం మీదుగా చిత్తూరుకు తీసుకెళ్లాల్సిన నీటి విషయంలో కూడా మీరు పట్టించుకోవద్దని, అవసరమైతే ఇతరాత్ర మార్గాల ద్వారా చిత్తూరు జిల్లాకు నీరు ఇస్తామని, స్వయంగా ముఖ్యమంత్రి తమతో చెప్పారన్నారు. రాజకీయ అనుభవం ఉన్న ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అనంతపురం శరవేగంగా అభివృద్ధి చేస్తున్నారని, ఒకే ఉత్తర్వుతో రూ.300 కోట్లు ఆసుపత్రి విస్తరణకు నిధులు తెచ్చిన ఘనత కూడా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికే దక్కుతుందని ప్రశంసించారు. పేదల ఆరోగ్యం కోసం నాడు మహానేత వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకంతోపాటు 108, 104 వ్యవస్థలను నాటి దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి తీసుకొస్తే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వాటిని నిర్వీర్యం చేశారన్నారు. అయితే 2019లో జగన్ అధికారంలోకి తీసుకొచ్చిన తర్వాత 2446జబ్బులను ఆరోగ్యశ్రీ పరిధిలోకి చేర్చడమే కాకుండా 108 వ్యవస్థ బలోపేతం కోసం నూతన వాహనాలను కొనుగోలు చేశారన్నారు. అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది కొరత సమస్యను పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. డిసెంబర్ 2023 నాటికి ఆసుపత్రి విస్తరణ పూర్తి చేసేలా చర్యలుచేపడుతామని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. 1999లో తాను ఎంపిగా ఉన్నప్పుడు మెడికల్ కళాశాల మంజూరైందని, తిరిగి తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రభుత్వ ఆసుపత్రి విస్తరణ పనులు జరుగుతుండటం ఆనందంగా ఉందన్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అధికంగా ఉంటున్నందున ప్రత్యేక బ్లాక్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఎంసిహెచ్ బ్లాక్ నిర్మాణానికి భూమిని కేటాయించడంతోపాటు నిధులను విడుదల చేయడం పట్ల సీఎంకు కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో జిల్లాకు మంజూరైన ఎయిమ్స్ ఆసుపత్రిని తరలించకుంటే నేడు వైద్య పరంగా ఎంతో అనుకూలంగా ఉండేదన్నారు. కానీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అడిగిన వెంటనే సూపర్ స్పెషాలిటీ పూర్తి చేసేందుకు రూ.30 కోట్లు, సర్జికల్ బ్లాక్, ఎంసిహెచ్‌బ్లాక్ నిర్మాణానికి రూ.300 కోట్లు మంజూరు చేయడం పట్ల వైద్య ఆరోగ్యం అభివృద్ధి పట్ల ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. త్వరితగతిన వీటి నిర్మాణం పూర్తి చేస్తే ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఎంపి తలారి రంగయ్య, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, రాష్ట్ర నాటక అకాడమి చైర్మన్ హరిత, ఆర్టిసి రీజనల్ చైర్మన్ మంజుళ, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, డిప్యూటీ మేయర్లు కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య, ప్రభుత్వ వైద్య అధికారులు పలువురు నేతలు పాల్గొన్నారు.



## ఆలయంలో స్వాతంత్ర్య వేడుకలు

- ఉత్తమ అధికారిణిగా ఇఓ భ్రమరాంబకు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ సేవా పతకం
- దుర్గమ్మ సేవలో హైకోర్టు న్యాయమూర్తులు

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 15, ప్రభాతవార్త:** అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ ఆలయ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత ్సవ వేడుకలు సోమవారం వైభవంగా నిర్వహించారు. మనదేశానికి స్వాతంత్ర్యం సంప్రాప్తించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జరుపుకుంటున్న ఆజాదికా అమృతమహోత్సవ్‌లో భాగంగా దేవస్థాన ప్రధాన కార్యాలయంలో ఇఓ ధర్బుముళ్ళ భ్రమరాంబ జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొని జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. అంతకు ముందు ఇఓ ఆలయ సెక్యూరిటీ సిబ్బంది గౌరవ వందనం అందుకున్న తరువాత జాతిపిత మహాత్మాగాంధి, ఇతర దేశస్వాతంత్ర్య నేతలకు పూలదండలను వేసి



పండ్లు సమర్పించి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఇఓకు ఉత్తమ సేవా పథకం: దుర్గమ్మ ఆలయ ఇఓ ధర్బుముళ్ళ భ్రమరాంబను రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ అధికారిగా గుర్తించి స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రశంసా పత్రాన్ని అందజేసింది. జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, విజయవాడ సిపి క్రాంతిరాణా టాటాల చేతుల మీదుగా ఇఓ



జాతీయ జెండాను ఆలయంలో ప్రదర్శనగా తీసుకు వెళుతున్న ఇఓ, సిబ్బంది

ప్రశంసా పత్రాన్ని సోమవారం అందుకున్నారు. ఇఓను విజయవాడ పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో సన్మానించి ప్రశంసాపత్రాన్ని అందజేయగా పలువురు అధికారులు, ఆలయ అర్చకస్వాములు, సిబ ్బంది ఇఓను అభినందించారు. దుర్గమ్మ సేవలో విఐపిలు: దుర్గమ్మను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ యు దుర్గాప్రసాదరావు, జస్టిస్ డి రమేష్ లు వారి కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసిన అధికారులు అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, శ్రీ అమ్మవారి జ్ఞాపిక అందజేశారు.

## ఘనంగా జాతీయ పతాకావిష్కరణలు

**విజయపురిసౌత్, ఆగస్టు 15 ప్రభాతవార్త :** విజయపురిసౌత్ గ్రామంలో 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మొదటగా ఈ కార్యక్రమంలో జాతీయ జెండాను విజయపురిసౌత్ సబ్ ఇన్స్పెక్టర్ అనీల్‌కుమార్‌రెడ్డి ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల సేవలను కొనియాడారు. వారి సేవలు మరువలేనివన్నారు. అనంతరం ఫిల్టర్ హౌస్ నందు విశ్రాంత డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, అలాగే క్యాంప్-1 పాఠశాల నందు పిఎంసి చైర్మన్ జిలాని చేతుల మీదుగా పతాకావిష్కరణ,



జాతిపిత మహాత్మాగాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు కొబ్బరికాయలు కొట్టి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భారతమాత ప్రతిమను నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు చేతుల మీదుగా పద వరతగతిలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు అందించడంతో పాటు ప్రోత్సాహకాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు మస్తాన్‌వలి, శ్రీనివాసరెడ్డి, జెఈలు బాబూమియా, అల్లు శివరాంరెడ్డి, ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున శర్మ, వెంకటేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెడ్డిగూడెం గ్రామం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**రాజుపాలెం, ఆగస్టు 15 ప్రభాతవార్త :** మండలంలోని రెడ్డిగూడెం గ్రామం వద్ద సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పల్నాడు జిల్లా క్రోసూరు మండలం నాగారం గ్రామానికి చెందిన గాలి వెంకటేశ్వరరావు (65) తన ద్విచక్ర వాహనం పై మనవడు, మనరాలితో వెళ్తుండగా బ్రిడ్జి వద్ద లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొంది. ఈ ప్రమాదంలో వెంకటేశ్వరరావు అక్కడికక్కడే మృతిచెందినట్లు రాజుపాలెం ఎస్.ఐ.షఫీ తెలియజేశారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చిన్నారులను ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ.షఫీ తెలియజేశారు.

## కాటూరిలో ఘనంగా స్వాంతంత్ర్య వేడుకలు

**లాలుపురం(గుంటూరు రూరల్), ఆగస్టు 15, ప్రభాతవార్త:** మండలంలోని లాలుపురంలో 75వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. కాటూరి పబ్లిక్ స్కూల్‌లో జరిగిన వేడుకలకు ఇండియన్ త్రోబాల్ మాజీ కెప్టెన్ సునీల్‌కుమార్, జిడిసిసి బ్యాంకు చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు(లాలుపురం రాము) ముఖ్యఅతిధులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కాటూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో



విద్యార్థులు 300ల అడుగుల జాతీయ పతాకాన్ని చేతపట్టుకొని గ్రామ వీధుల్లో తిరిగారు. అనంతరం పాఠశాల్లో జరిగిన కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో అములోతు శ్రీనివాసరావు, కాటూరి శ్రీనివాసరావు మాష్టారు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాల, గ్రామ సచివాలయంలో జరిగిన వేడుకల్లో జిడిసిసి బ్యాంకు చైర్మన్ ఆర్.సీతారామాంజనేయులు పాల్గొన్నారు. గ్రామ గాంధీ బొమ్మ సెంటర్లో జరిగిన వేడుకల్లో మండల ఈవోపీఆర్డీ కర్నాటపు శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి పి.మీనాక్షి, సచివాలయం, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## 'ఆర్మ్‌డ్‌ఫోర్స్' కొరడా

≫ మంత్రులు ప్రసంగించారు. **రాష్ట్రమంతటా నగరవనాలు:** డోన్‌లోని నగరవనం చూసినతర్వాత ఆర్థికమంత్రి చొరవచూపితే రాష్ట్రమంతటా ఇలాంటి నగరవనాలను వచ్చే ఎన్నికల్లోపు ఏర్పాటుచేసేందుకు తమ శాఖ సిద్ధంగా వుందని పెద్దిరెడ్డి అన్నారు. ప్రజలకు ఆరోగ్యంతోపాటు ప్రశాంతతను ఇలాంటి ఉద్యానవనాలు అందిస్తాయని రాష్ట్రంలోనే ఒక ప్రత్యేకమైన నగరవనం ఇదియని అన్నారు. అప్పులకు ఆద్యుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుయని సుమారు 3లక్షల కోట్లకు పైగా అప్పులను గత ప్రభుత్వం చేస్తే బుగ్గన తన తెలివితేటలతో ప్రభుత్వాన్ని అభివృద్ధి, సంక్షేమం పేరిట ఎక్కడాకూడా వెనుకంజవేయనీయకుండా తీసుకెల్తున సమర్థుడని కొనియాడారు. రాష్ట్రంలో ఎర్రచందనం స్మగ్లింగ్‌ను అరికట్టేందుకు 24 డివిజన్లను ఏర్పాటుచేసి అందుకు 1ప్లస్4 ఆర్ మ్డ్ ఫోర్సును తమ ప్రభుత్వం ప్రత్యేకంగా నియమించిందన్నారు. బుగ్గన మంచి సమర్థుడని ఆయన డోన్ నియోజకవర్గానికి ఎంఎల్‌ఏగా వుండటం ఈ నియోజకవర్గ ప్రజలు చేసుకున్న అదృష్టమని డిప్యూటీ సిఎం అంజాద్‌బాషా, ఎంఎల్‌సి ఇషాక్ బాషాలు కొనియాడారు. తన డోన్ నియోజకవర్గ ప్రజలు ఎంతో మంచివారని అయితే టిడిపిలోనే దొంగలు, అక్రమాలు, భూకబ్జాలు చేసేవారున్నారని ఒక ప్రశ్నకు సమాదానంగా బుగ్గన వేదికపైనుంచే చమత్కరించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని, అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మధుసూదన్‌రెడ్డిలు ప్రసంగించగా వేదికపై డిఎఫ్ఓ సుమన్ బెనలిన్, ఫ్లయింగ్ స్క్వాడ్ డిఎఫ్ఓ శివశంకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, ఎంపిపి రాజశేఖర్‌రెడ్డి, జడ్పీటిసి రాజ్‌కుమార్, మార్కెట్‌యార్డు చైర్మన్ రామచంద్రుడు, ఎపిఐఐసి డైరెక్టర్ మర్రి గోవిందరాజ్, ఈడిగ కార్పోరేషన్ డైరెక్టర్ టిఇ కేశవయ్యగౌడ్, దర్మారం వనసంరక్షణ సమితి చైర్మన్ రాంభూపాల్‌రెడ్డిలు వేదికపై ఆసీనులుకాగా కార్యక్రమంలో వైకాపా నాయకులు పోస్ట ప్రసాద్, టిఇ దినేష్‌గౌడ్, కమలాపురం జయచంద్రరెడ్డి, బొబ్బల శివరామిరెడ్డి, చిన్నమలాపురం క్రిష్ణారెడ్డి, బద్దల నాగరాజు, కొత్తకోట సుదర్శన్‌రెడ్డి, కౌన్సిలర్లు మల్లికార్జునరెడ్డి, సాదిక్‌అహ్మద్, ఇంతియాజ్ కాలేసా, నాగరాజు విమల, రైల్వే నాగేంద్ర, ఆర్ట్ రమణ, దారా హరినాథరెడ్డి, పార్టీ నాయకులు మల్యాల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జైన్ స్కూల్లో అంగరంగ వైభవంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

గుంటూరు విద్య, ఆగష్టు 15, ప్రభాతవార్త : స్థానిక సంగడిగుంటలోని జైన్ హైస్కూల్లో 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగవైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా జైన్ హైస్కూల్ డైరెక్టర్ ఎం.డి.మున్నా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవవందనం చేశారు.ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణత్యాగాల వలనే భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని విద్యార్థులకు వివరించారు.ఆనాటి సమరయోధుల త్యాగాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించటమే కాకుండా వారి సమగ్ర మనోవికాసానికి బాటలు వేస్తుందన్నారు.ఈ వేడుకల్లో ప్రిన్సిపాల్ కనకదుర్గ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను పర్యవేక్షించారు.విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించగా అందరూ కేరింతలు కొట్టారు.ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హిందూ ఫార్మసీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**గుంటూరు విద్య, ఆగస్టు 15, ప్రభాతవార్త :**
హిందూ ఫార్మసీ కళాశాలలో 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ముఖ్యఅతిథిగా బ్రిగేడియర్ డాక్టర్ కె.సత్యానంద హాజరై విద్యార్థులకు సందేశానిన అందించారు.కళశాల చైర్మన్ జూపూడి రంగరాజు,సెక్రటరీ



జెండా వందనం గావిస్తున్న చైర్మన్ జూపూడి రంగరాజు తదితరులు

కరస్పాండెంట్ డాక్టర్ ఎస్ మదుసూదనరావు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తదితరులు కార్యక్రమంలో పాల్గొని ఎన్‌సిసి,ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గౌరవ వందనాన్ని సీ ్వకరించారు.కార్యక్రమం సందర్భంగా వివిధ సాంస్కృతిక పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ముఖ్యఅతిధి చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు.అతిథులను కళాశాల యాజమాన్యం దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి,జ్ఞాపికలను బహుకరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవికుమార్,ఓఎస్‌డి డాక్టర్ పి.సీతారామయ్య,అధ్యాపకులు,అధ్యాపకేతరసిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**పెదనందిపాడు, ఆగష్టు 15, ప్రభాతవార్త :**
స్థానిక తహసీల్ధార్ కార్యాలయంలో 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యాసంస్థలు,ప్రభుత్వ కార్యాలయాలు,ప్రైవేటు సంస్థల్లో మువ్వన్నెల.జెండా రెపరెపలాడింది.తహసీల్ధార్ కార్యాలయంలో డిపూ ్యటీ తహసీల్ధార్ షేక్ మొహమ్మద్ హుస్సేన్ జాతీయ జెండా ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావులు ప్రాణత్యాగం ఫలితం స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు.ఎంపిడివో రాజేష్ మాట్లాడుతూ నేటి యువత దేశభక్తి జాతీయ భావాలను అలవర్చుకోవాలని స్వాతంత్ర ్య స్ఫూర్తిని పొందాలని ఆయన తెలిపారు.కార్యక్రమంలో ఎంపిపి హెప్సిబా,వైస్ ఎంపిపి సాంబశివరావు,ఖాశీం ప్రత్తిపాడు మార్కెట్‌యార్డు డైరెక్టర్ ఎస్‌కె ఖాసీం పీరా తదితర నాయకులు పేర్కొన్నారు.పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 75వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో ముఖ్యఅతిథి లావు రత్తయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనేది కామన్ మనదేశానికి సంపాదించుకున్నామన్నారు.ఈ సందర్భంగా ఉత్తర అమెరికా నాట్స్ అధ్యక్షుడు నూతి పాపయ్యచౌదరి, పిఎస్ కళాశాల ఇంటర్మీడియట్ స్టూడెంట్స్ ఇద ్దరికి,డిగ్రీ స్టూడెంట్స్ ముగ్గురికి 90శాతం పైన ఉత్తీర్ణులైన స్టూడెంట్స్‌కు ఒక్కొక్కరికీ రూ.10వేలు చొప్పున, 5గురికి రూ.50వేల చొప్పున అందించారని కాకుమాను నాగేశ్వరరావు తెలిపారు.

## 1240మందికి జాతీయ జెండాలు పంపిణీ

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 15, ప్రభాతవార్త :**
గత 5రోజులుగా అవగాహన సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కేంద్రంలో 1240మంది గుంటూరు వాసులకు అవగాహన సంస ్థ సభ్యులు జాతీయజెండాలను పంపిణీ చేశారు.జాతీయ జెండాల పంపిణీ ముగింపు కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ పోస్టాఫీసులు,ప్రైవేటు సంస్థల వద్ద జాతీయ జెండాలను సేకరించి సంస్థ సభ్యులకు,నగరవాసులకు జెండాలు అందజేయడం జరగిందన్నారు.పెన్షనర్స్ నాయకులు లూకాల మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రజల్లో దేశభక్తిని ప్రజ్వరిల్ల చేయడానికి కేంద్రం ప్రారంభించిన హర్ ఘర్ తిరంగా అనే కార్యక్రమంలో భాగంగా అవగాహన సంస్థ ఇంటింటికీ జెండాల కార్యక్రమం నిర్వహిం చిందన్నారు.కార్యక్రమంలో రైతు నాయకుడు బి.శ్రీనివాసరావు, సాయిరామ్,చంద్రశేఖర్,అంకమ్మరావు పాల్గొన్నారు.

## ప్రపంచ దేశాల్లో భారత్ అగ్రగామి

**గుంటూరు మెడికల్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** ఎందరో వీరుల త్యాగాల ఫలితంగా సిద్ధించిన స్వాతంత్ర్య భారతావని ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలవనుందని ప్రముఖ చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ తిమ్మాపురం చంద్రశైఖర్‌రెడ్డి పేర్కొన్నారు.75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా స్థానిక ఓల్డు క్లబ్



రోడ్డులోని శ్రీరామచంద్ర పిల్లల హాస్పటల్ నిర్వాహకులు డాక్టర్ టి.సి.రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధిలో యువత భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు.సమాజంలో దేశభక్తిని పెంపొందించెలా ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకలు దేశవ్యాప్తంగా పెద్దఎత్తున నిర్వహించడం పౌరులకు గర్వకారణమన్నారు.దంత వైద్య నిపుణురాలు డాక్టర్ సరస్వతీ మాట్లాడుతూ కోవిడ్ ప్రపంచదేశాలకు కోవిడ్ వ్యాక్సిన్‌ను ఉచితంగా అందించిన భారత్ ప్రపంచ దేశాలకు మార్గదర్శిగా నిలిచిందన్నారు.అనంతరం స్వాతం త్ర్య సాధనలో అసువులుబాసిన వీరులకు ఆస్పత్రి యాజమాన్యం ఘనంగా నివాలులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి మేనేజర్ శ్రీనివాసరెడ్డి,అడ్మినిస్ట్రేటర్ భాష, నర్సి ంగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఐ శ్రీనివాసరెడ్డికి ఉత్తమ సేవాపతకం

**గుంటూరు క్రైం, ఆగస్టు 15, ప్రభాతవార్త:** గుంటూరు నగరంలోని కొత్తపేట పోలీసు స్టేషన్ సీఐ శీలం శ్రీనివాసులురెడ్డిని ఉత్తమ సేవా పతకం వరించింది. సోమవారం పోలీసు పేరేడ్ గ్రౌండ్‌లో జరిగిన 75వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ధర్మాన ప్రసాదరావు చేతుల మీదగా పతకాన్ని అందుకున్నారు. వివిధ సమస్యాత్మక కేసులనుపరిశోధించి నిందితులను గుర్తించి అరెస్ట్ చేసినందుకు ప్రభుత్వం ఈ పతకాని ్న అందించింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అరిఫ్ హఫీజ్‌తో పాటుగా పలువురు శ్రీనివాసరెడ్డినిఅభినందించారు. అలాగే గుంటూరు ట్రాన్స్‌కో విజిలెన్స్ ఎస్సై చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు ఇంఛార్జి మంత్రి చేతుల మీదగా ఉత్తమ సేవా పతకాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సైని ట్రాన్స్‌కో విజిలెన్స్ సీఐ కరుణాకర్, సిబ్బంది అభినందించారు.



## కార్డియాలజిస్టు రాఘవశర్మకు అవార్డు

**గుంటూరు మెడికల్, ఆగస్టు 15, ప్రభాతవార్త :**
వైద్యరంగంలో విశిష్టసేవలందిస్తూ ఎందరో రోగుల ప్రాణాలు కాపాడిన లలిత సూపర్ స్పెషాలటీ హాస ్పటల్ నిర్వాహకులు,ప్రముఖ గుండెజబ్బుల వైద్య నిపుణులు డాక్టర్ పి.వి.రాఘవశర్మ జిల్లా ఇన్‌చార్జీ మంత్రి ధర్మాన



మంత్రి ధర్మాన నుండి అవార్డు అందుకుంటున్న డాక్టర్ రాఘవశర్మ

ప్రసాదరావు,కలెక్టర్ ఎం,వేణుగోపాలరెడ్డి చేతుల మీదుగా ఉత ్తమ ప్రతిభా పురస్కారం అందుకున్నారు.75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం స్థానిక పోలీస్ పేరేడ్ గ్రౌండ్ ్స్‌లో జరిగిన వేడుకల్లో డాక్టర్ శర్మ ప్రతిభా పురస్కారం అందుకున్నారు.కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ రాజకుమారి,జిల్లాఎస్పీ ఆరీఫ్ హఫీజ్ ,ఇతర జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నగరంలోని పలువురు వైద్యులు,ప్రముఖులు డాక్టర్ రాఘవశర్మకు అభినందనలు తెలిపారు.

## ఈస్ట్ ప్యారిస్ చర్చిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**గుంటూరు విద్య, ఆగస్టు 15, ప్రభాతవార్త :**
స్థానిక పాతబస్టాండ్ సెంటర్‌లోని ఈస్ట్ ప్యారిస్ చర్చిలో నూతన ప్రత్యేక కమిటీ సభ్యులు శ్యామ్ కరుణానిధి ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర ్య



దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.కార్యక్రమానికి సెంట్రల్ సినడ్ బిషప్ రైట్ రెవ.ఎస్.జె.బాబురావు హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని, ముఖ్యమంత్రి హాయాంలో దేశం అన్ని రంగాల్లో పురోగమిస్తుందన్నారు. ఎంతోమంది వీరుల త్యాగాల ఫలితంగా వచ్చిన స్వతంత్ర్య ఫలాలను ప్రతిఒక్కరూ అందిపుచ్చుకోవాలని అన్నారు.పేదరిక నిర్మూలనకు చర్చిలు కృషిచేస్తున్నారన్నారు.కార్యక్రమంలో పాస్టర్లు జాషువా,బాలసుందరరావు,కమిటీ సభ్యులు కిషోర్,పేతురు,ఆనందరావు, డేవిడ్‌సన్,సుదర్శన్,నరేష్‌కుమార్,ప్రతాప్,రవికుమార్ పాల్గొన్నారు.

## సల్మాన్ రష్దీపై హత్యాయత్నంపై అవగాహన ..ఖండన

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 15, ప్రభాతవార్త :**
వివాదాస్పద రచయితగా పేరొందిన ప్రముఖ రచయిత సల్మాన్ రష్దీపై అమెరికాలో జరిగిన హత్యాయత్నాన్ని అవగాహన సంస్థ ఖండించింది.ఎన్ని ఆంక్షలు,నిషేదాలు,దాడులు జరిగినప్పటికి తనవైఖరిని,తన రచనా దృక్పథాన్ని మార్చుకోని సల్మాన్ రష్దీ 75ఏళ్ళ వయస్సులో కూడా న్యూయార్ ్కలో కళాత్మకస్వేచ్ఛపై మాట్లాడటానికి వచ్చారని అక్కడ జరిగిన దాడిలో తీవ్రంగా గాయపడ్డారని ప్రస్తుతం వెంటిలేటర్‌పై ఉన్న ఆయన కోలుకోవాలని అవగాహన సంస్థ ఆకాంక్షిస్తుంది.

## ప్రారంభదశలోనే క్యాన్సర్‌ను గుర్తిస్తే నయం చేయడం తేలిక

### --ఆరోగ్యసభలో డాక్టర్ ఫణీంద్రకుమార్ నాగిశెట్టి

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 15, ప్రభాతవార్త :**
క్యాన్సర్ వార్తలు,క్యాన్సర్ రోగుల సంఖ్య నానాటికి అధికమై పోతున్న ఈరోజుల్లో అందరూ ఆ వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రారంభదశలోనే దాన్ని గుర్తిస్తే నయం చేయడం తేలికని అవగాహన సంస్థ




నిర్వహించిన ఆరోగ్యసభలో డాక్టర్ ఫణీంద్రకుమార్ నాగిశెట్టి అన్నారు.సంస్థ కార్యాలయంలో జరిగిన ఆరోగ్యసభకు సంస్థ సీనియర్ సభ్యుడు పసల కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు.వృద్ధాప్యం,మధ్యపానం,ధూమపానం, రేడియేషన్ కి గురికావడం వాతావరణ కాలుష్యం పురుగుమందులు, రసాయన ఎరువులు విచ్చలవిడిగా వాడటం క్యాన్సర్‌కి కారణాలన్నారు.వ్యాధి తీవ్రతను బట్టి నాలుగు దశలుగా వైద్యం చేస్తారని, సర్జరీ,కిమోథెరఫీ, రేడియోథెరపీ లాంటి చికిత్స విధానలు అనుసరించబడతాయన్నారు.ఆరోగ ్యసభ అనంతరం డాక్టర్ ఫణీంద్రను సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో చంద్రశేఖర్,సాయిరాం,తదితరులు ప్రసంగించారు.

## క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్ట్

### - రూ.3.15 లక్షలు స్వాధీనం

**గుంటూరు క్రైం, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తు్న క్రికెట్ బెట్టింగ్‌ల ముఠా సభ్యులను సోమవారం పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి నగదుతో పాటుగా ల్యాప్‌టాప్‌లు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ వివరాలను సెబ్ ఏఎస్పీ మహేష్ కొత్తపేట పోలీసు స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. గుంటూరు నగరంలోని శ్రీలంవారి వీధిలోని



ఒక ఇంట్లో క్రికెట్ బెట్టింగులు జరుగుతున్నాయని పోలీసులకు సమాచారం వచ్చింది. ఈనేపథ్యంలో జిల్లా ఎస్పీఅరిఫ్ హఫీజ్ ఆదేశాల మేరకు పోలీసులు ఒక్కసారిగా ఆ ఇంటిపై దాడి చేశారు. బెట్టింగులకు పాల్పడుతున్న గుంటూరు రాజేంద్రనగర్‌కు చెందిన నెల్లూరి శివప్రసాద్, కొత్తపేటకుచెందిన చండిక పాండురంగారావు, వసంతరాయపురంకు చెందిన నెల్లూరి విశ్వనాద్, తుళ్లూరు మండల నెక్కల్లుకు చెందిన బొమ్మిశెట్టి శివప్రసాద్‌లను అరెస్ట్ చేశారు. వారి నుంచిరూ.3.15లక్షల నగదు, 24 సెల్ ఫోన్లు, ల్యాప్‌ట్యాప్‌లు 2, మొబైల్ లైన్ బాక్స్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సమావేశంలో సెబ్ ఏఈఎస్ కె.మణికంఠ, కొత ్తపేటసీఐ శ్రీలం శ్రీనివాసులురెడ్డి, సీఐ టి.పి.నారాయణస్వామి, సెబ్ గుంటూరు-1 ఇన్స్‌పెక్టర్ ఎం.రమేష్, ఎస్సై కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అవగాహన...లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** అవగాహన సంస్థ ఆధ్వర్యంలో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.విద్యావేత్త చంద్రయ్య అవగాహన కార్యాలయ ఆవరణలో జాతీయ జెండా ఎగురవేశారు.దేశభక్తి గీతాలతో సభ ప్రారంభమైంది.మేధావుల ఫోరం కన్వీనర్ పి.ఎస్.మూర్తి మాట్లాడుతూ 75ఏళ్ళ భారతదేశ సుదీర్ఘ ప్రయాణంలో దేశసాఫల్య వైఫల్యాలు అనేకమునా ్నయన్నారు.విశ్రాంత మండల విద్యాశాఖాధికారి రామాంజనేయ మూర్తి మాట్లాడుతూ దేశస్వాతంత్ర్య సమరయోధుల బలిధానాలు,త్యాగాల ఫలితంగా దక్కని స్వాతంత్ర్యాన్ని ఎంతో పదిలంగా కాపాడుకోవాల్సి ఉందన్నారు.సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి దేశభక్తిని ప్రేరేపించే విధంగా పాటలు,ప్రసంగాలు చేసూ ్త అందర్ని చైతన్యవంతుల్ని చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు పరస్పరం అభినందించుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

## నాట్కో ట్రస్టుకు పురస్కారం

**గుంటూరు మెడికల్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** జీజీహెచ్‌లో నాట్కో క్యాన్సర్ కేంద్రం ద్వారా క్యాన్సర్ రోగులకు ఉచితంగా వైద్య సదుపాయాలు



మంత్రి ధర్మాన నుండి అవార్డు అందుకుంటున్న నాట్కో ఫార్మా వైస్ చైర్మన్ సదాశివరావు

కల్పించిన నాట్కో ట్రస్ట్‌కు స్వాతంద్ర్య దినోత్సవ పురస్కారం లభించింది.75వ స్వాతంత్ర్య దినోత ్సవం సందర్భంగా స్థానిక పోలీస్ పేరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన వేడుకల్లో మంత్రి ధర్మాన ప్రసాదరావు చేతుల మీదుగా నాట్కో ఫార్మా వైస్ ప్రెసిడెంట్ నన్నపనేని సదాశివరావు ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.ఈ కార్య క్రమంలో ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి,నాట్కో క్యాన్సర్ సెంటర్ సమన్వయకర్త యడ్లపాటి అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

## విద్యార్థులు త్యాగధనులను మరువరాదు

**గుంటూరు విద్య, ఆగస్టు 15, ప్రభాతవార్త :**
భారత స్వాతంత్ర్య ఉద్యమపోరులో ప్రాణాలను సైతం ఫణంగాపెట్టి స్వాతంత్ర్యం సముపార్జనలో అసువులు బాసిన త్యాగధనులను నేటి విద్యార్థులు ఎన్నటికి మరురాదని ఆంధ్రప్రదేశ్ హిస్టరీ అకాడమీ డైరెక్టర్



జక్కిరెడ్డి సుబ్బాయమ్మ అన్నారు.ఎన్జీవోఎస్ కాలనీలోని సుమేధ హైస్కూల్లో జరిగిన 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సుబ్బాయమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.హైస్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షత వహించారు.జాతీయ పతాకం ఆవిష్కరణ అనంతరం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోడీ పిలుపుమేరకు ఆజాదీ కా అమృత్ మహోత్సవం జరుపుకోవడం గర్వకారణమన్నారు.భావి భారత పౌరులుగా ఎదగాలంటే చిన్ననాటి నుండే క్రమశిక్షణ అవసరమని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ దేశభక్తి,సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను అలరించాయి.

## దేశభక్తి విద్యార్థి దశనుండే అలవర్చుకోవాలి

**గుంటూరు విద్య, ఆగస్టు 15, ప్రభాతవార్త :**
విద్యార్థి దశనుండే విద్యార్థులు దేశభక్తిని అలవర్చుకోవాలని సెయింట్ లారెల్స్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ మేకల రవీంద్రబాబు



అన్నారు.స్కూల్ ప్రాంగణంలో జరిగిన 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం విద్యార్థుల నుద్దేశించి ఆయన మాట్లాడారు.క్రమశిక్షణతో కూడి చదువు లేనప్పుడు ఆ చదువు ఉన్నా ఒకటే లేకపోయినా ఒకటే అని పేర్కొన్నారు.కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు.2022 మే పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు పురసా ్కరాన్ని అందజేశారు.హాజరైన విద్యార్థులందరికీ మిఠాయలు పంచిపెట్టారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**గుంటూరు విద్య, ఆగస్టు 15, ప్రభాతవార్త :**
శ్రీపాటిబండ్ల సీతారామయ్య సిబిఎస్ఈ పాఠశాల్లో 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకల్లో భాగంగా జెండా వందనాన్ని పాలకవర్గ ఉపాధ్యక్షులు సూర్యదేవర



హనుమంతరావు పాల్గొన్నారు.స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణతో అందర్ని అలరించారు.నృత్య ప్రదర్శనతో పిరమిడ్లతో విద్యార్థులు పాల్గొన్నారు.చివరగా మిఠాయిలతో పిల్లలందరి నోరుతీపి చేశారు.కార్యక్రమంలో భాగంగా పాలకవర్గ ఉపాధ్యక్షులు సూర్యదేవర హనుమంతరావు,సెక్రటరీ కరస్పాండెంట్ పాటిబండ్ల విష్ణువర్ధన్,పాలకవర్గ సభ్యులు గింజుపల్లి వరప్రసాద్‌రావు,చేబ్రోలు నరేంద్ర,అకడమిక్ డైరెక్టర్ కల్నల్ వాసిరెడ్డి రవిశంకర్,ప్రిన్సిపాల్ జంపని పద్మజ పాల్గొన్నారు.

ఆట



## ఐపిఎల్ స్టార్ట్ కానీయండి
# అప్పుడు చూద్దాం
### మహిళా ఐపిఎల్‌పై స్మృతి మంధాన రిప్లై

**లండన్:** మహిళల ఐపిఎల్‌ను వచ్చే ఏడాదినుంచి ప్రారంభిస్తామని బిసిసిఐ వెల్లడించిన సంగతి తెలిసిందే. టీమిండియా స్టార్‌బ్యాటర్‌క్రికెట్ బ్యూటీ స్మృతి మంధాన ఇదే విషయమై స్పందించాలనికోరితే ప్రారంభం అయ్యాక చూద్దాంలే అంటూ తలను గుండ్రంగా తిప్పుతూ తనదైనశైలిలో క్యూట్ రియాక్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ విడియో నెట్‌లో హల్‌చల్‌చేస్తోంది. ఇంగ్లండ్ వేదికగా జరుగుతున్న మహిళల ది హండ్రెడ్‌లీగ్‌లో ఆడుతున్న స్మృతి సౌతర్న్ బ్రేవ్‌జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తోంది. ఓవల్ ఇన్విజిబుల్స్ జట్టుతోమ్యాచ్ అనంతరం మీడియా ఆమెను ఐపిఎల్‌పై ప్రశ్నలు సంధించారు. వచ్చే ఏడాది మహిళల ఐపిఎల్‌పరంగా మీనుంచి ఇదే ఆటతీరును చూడొచ్చా అన్న ప్రశ్నకు స్మృతి తలను దించుతూ ఆటూ ఇటూ ఊపింది. తర్వాత స్పందించి భారత్‌లోక్రికెట్‌అంటే చాలా ఇష్టపడతారు. ఫార్మాట్‌తో సంబంధం లేకుండా మేం ఏం మ్యాచ్ ఆడినా మాకు మద్దతుంటుంది. ఇండియాలో మ్యాచ్ ఆడుతుంటే మాలో తెలియని ఉత్సాహం ఉంటుంది. వమిళల ఐపిఎల్‌ప్రారంబం గొప్ప విషయం అంది. అది ప్రారంభం అయిన తర్వాత చూద్దాంలే. మూడేళ్లుగా ఇదే వింటున్నాం. అది స్టార్ట్ అయ్యేవరకూ చూద్దాం ఇదే ప్రశ్న మూడేళ్లుగా అడుగుతున్నారు. మళ్లీ అదేనా అన్నట్లు చూసిందని సోషల్‌మీడియాలో సెటైర్లు పేలుతున్నాయి. పురుషుల ఐపిఎల్‌ముందే మహిళల ఐపిఎల్‌నిర్వహిస్తామని బిసిసిఐ అధికారి ఒకరు చెప్పినసంగతి తెలిసిందే.

## టొరంటో ఓపెన్ టెన్నిస్‌టోర్నీ విజేత హలెప్

**టొరంటో:** రొమేనియా స్టార్ సిమోనా హలెప్ మూడోసారి టొరంటో ఓపెన్ ప్రపంచ టెన్నిస్ మాస్టర్స్ వెయ్యో టైటిల్‌ను సాధించింది. ముందురోజు జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్‌లో హలెప్ బ్రెజిల్‌కు చెందిన బీట్రిజ్ హదాద్ మయాస్‌పై 6:3, 2:6, 6:3 తేడాతో విజయంసాధించింది. సెమీస్‌లో అమెరికా క్రీడాకారిణి జెస్సికా పెగూలాపై 2:6, 6:3, 6:4తో పోరాడి నెగ్గిన హలెప్ ఫైనల్‌లోనూ అదే ట్యాలెంట్‌తో టైటిల్‌ను సాధించింది. చిట్టచివరి ఫైనల్‌పోటీలో తొలిసెట్ సులువుగా గెలిచిన హలెప్ రెండోసెట్‌లోప్రత్యర్థినుంచి ఊహించని పోరు ఎదురయింది దీనితో ఆమె తడబడి 2:6తో చేజార్చుకుంది. అయితే కీలకమైన మూడోసెట్‌లోప్రత్యర్థికి పుంజుకునే ఛాన్స్ ఇవ్వకుండానేమ్యాచ్‌ను సాధించింది. తద్వారా మూడో కెనడియన్ ఓపెన్ టైటిల్‌ను సాధించినట్లయింది. 2016, 2018ల్లో కూడా హలెప్ ఈ టోర్నీలో విజేతగా నిలిచింది.

# రిటైర్మెంట్ రెండో వార్షికోత్సవం
### ఎంఎస్ ధోనీకి ఐసిసి స్పెషల్ విడియో

**న్యూఢిల్లీ:** భారత జట్టుకు ఎన్నో కీలక విజయాలు అందించిన కెప్టెన్ మిస్టర్ కూల్ ఎంఎస్‌ధోనీ సరిగ్గా ఇదేరోజు అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిఆడు. 2020 ఆగస్టు 15న అన్ని ఫార్మాట్ల క్రికెట్‌కు ధోనీ రిటైర్మెంట్‌ప్రకటించాడు. ఇక ధోనీ రిటైర్మెంట్ రెండో ఏడాది సందర్భంగా ఐసిసి ఒక స్పెషల్ విడియోను సోషల్‌మీడియాలోపోస్టుచేసింది. 2007లో టి20 ప్రపంచకప్, 2011లో వన్డేప్రపంచకప్, 2013 ఛాంపియన్స్ ట్రోఫీతోపాటు ఐసిసి ఈవెంట్లలో ధోనీ సారథ్యంలో భారత్ సాధించిన విజయక్షణాలను ఐసిసిచూపించింది. కాగా ఈ విడియోకు ఎంఎస్‌ధోనీ 1928 గంటలనుంచి నన్ను రిటైర్డ్‌గా పరిగణించండి. 2020 ఆగస్టు 15న భారత సూపర్‌స్టార్ ఎంఎస్‌దోనీ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలుపలికాడు. లెజెండ్‌కి ఇదే మా ప్రత్యేక నివాళి అని ఐసిసి క్యాప్షన్ ఇచ్చింది. భారత్‌క్రికెట్ చరిత్రలో తనపేరును ధోని సువర్ణాక్షరాలతో లిఃంచాడు. ఐసిసి నిర్వహించిన అన్ని టోర్నమెంట్లను తన ఖాతాలో వేసుకున్న తొలికెప్టెన్‌దోనీ మాత్రమే. 2007లో టీ20 ప్రపంచకప్ 2011లో వన్డేప్రపంచకప్, 2013లో ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీని ధోనీ సారథ్యంలోనే భారత్ కైవసంచేసుకుంది. ధోనీ తన అంతర్జాతీయ కెరీర్‌లోమూడు ఫార్మాట్‌లు కలిపి 17,226 పరుగులుసాధించాడు. ఆతడి కెరీర్‌లో 15 సెంచరీలవరకూ ఉన్నాయి.





# పాక్ పేసర్‌పై మార్కస్ స్టొయినిస్ ఫిర్యాదు

**లండన్:** ఇంగ్లండ్‌లో జరుగుతున్న ది హండ్రెడ్ టోర్నీలో పాకిస్థాన్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ హస్నేన్ బౌలింగ్ తీరుపై ఆస్ట్రేలియా పవర్ హిట్టర్ మార్కస్ స్టొయినిస్ ఫిర్యాదులుచేసాడు. ఈ టోర్నీలో సౌథరెన్‌బ్రేవ్‌టీమ్ తరపున స్టొయినిస్ ఆడుతుండగా ఓవెల్ ఇన్‌విన్సిబుల్ టీమ్‌కి పాకిస్థాన్ పేసర్ మహ్మద్‌ప్రాతినిద్యం వహిస్తున్నాడు. ఇది హండ్రెడ్‌బాల్‌క్రికెట్ టోర్నీ. మ్యాచ్‌లో 27బంతుల్లో రెండుఫోర్లు, రెండు సిక్స్‌ల సాయంతో 37 పరుగులుచేసిన స్టొయినిస్ టీమ్ స్కోరు 69వద్ద మహ్మద్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. ఔట్ అయిన తర్వాత పెవిలియన్‌కి వెళుతున్నస్టొయినిస్ అంపైర్‌వైపుచూస్తూ మహ్మదక్షనిబంధనలకు విరుద్ధంగా బౌలింగ్‌చేస్తున్నాడంటూ సైగలుచేసాడు. వాస్తవానికి మహ్మద్ బౌలింగ్‌పై ఫిర్యాదులురావడం కొత్తేమీకాదు. బిగ్‌బాష్ లీగ్ 2021:22 సీజన్‌లో మహ్మద్ బౌలింగ్‌పై అంపైర్ కెరార్డ్ అబూడ్ ఫిరాయదుచేయడంతో ఐసిసి ఆతని బౌలింగ్‌ను నిషేధించింది. గంటకు 140 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్‌చేసే మహ్మద్ తన మోచేతిని 15 డిగ్రీలకి మించి వంచుతున్నాడని అంపైర్ ఫిర్యాదుచేసాడు. దాంతో ఈ ఏడాదిజనవరిలో బయోమోకానిక్ టెస్టుకి హాజరైన మహ్మద్‌ని పరీక్షించిన లాహోర్‌క్ష వర్సిడీ మేనేజ్‌మెంట్ సైన్స్ ఆతని బౌలింగ్ నిబందనలకు లోబడే ఉందని చెప్పింది. ఏడాది జూన్‌నుంచి ఆతను మళ్లీ అన్నిఫిర్మాట్లలతోనూ క్రికెట్ ఆడుతున్నాడు. కానీ తాజాగా మార్కస్ స్టొయినిస్ పరోక్షంగా ఫిర్యాదుచేయడంతో మళ్లీ అందరిచూపు మహ్మద్ బౌలింగ్‌వైపు మళ్లింది.


## కామెంటరీ కెరీర్‌కు ఇయాన్‌చాపెల్ గుడ్‌బై

**కాన్‌బెర్రా:** ఆస్ట్రేలియా మాజీ టీమ్ కెప్టెన్ ప్రఖ్యాత వ్యాఖ్యాతగా మారిన ఇయాన్‌చాపెల్ ఇక కామెంటరీ కెరీర్‌కు విరామం ఇచ్చాడు. ఇయాన్‌చాపెల్ ఆసీస్‌క్రికెట్‌లో ఆల్‌టైమ్ అత్యుత్తమ ప్లేయర్లలో ఒకడు. ఆతడిని ఇటీవల సిడ్నీమార్నింగ్‌హెరాల్డ్ అనే వార్తాసంస్థ చేసిన ఇంటరూవ్యలో ఆతడు కామెంటరీకి గుడ్‌బైచెప్పాలనే అలోచనలో ఉన్నాడు. చాపెల్ 75 టెస్టుమ్యాచ్‌ల్లో ఆస్ట్రేలియా తరపున ఆడాడు. 30 మ్యాచ్‌లకు ఆ జట్టు సారథిగా బాద్యతలునిర్వర్తించాడు. ఇక ఆతని అంతర్జాతీయ క్రికెట్‌కెరీర్ 1977లో ముగిసింది. ఆ తర్వాత కామెంటేటర్‌గా తన కెరీర్ ప్రారంభించిన చాపెల్‌సుమారు 45 ఏళ్లపాటు కామెంటరీ ప్యానెల్‌లో మంచి విశ్లేషణలు ఇచ్చాడు.

తన ఇంటర్వ్యూలో చాపెల్ మాట్లాడుతూ నాక్రికెట్ కెరీర్‌ముగిసినరోజు ఇప్పటికీ నాకళ్లల్లో మెదులుతుందని ఆరోజు పదేపదే వాచ్‌చూస్తూ గడిపానని, టైమ్ 11 దాటాకా ఇక నాకెరీర్‌ముగిసిందనే నిర్ణయానికొచ్చానన్నాడు. కామెంట్రీపరంగా కూడా ఇన్నేళ్లపాటు సేవలందించడం సంతోషంగా ఉన్నా రిటైర్ కావాల్సిన టైమ్ వచ్చిందన్నాడు. కొన్నేళ్ల కిందటే నాకు హార్ట్ ఎటాక్ వచ్చినప్పటినుంచి నా ఆరోగ్యపరిస్థితి గతంలోలా ఉండటంలేదని, అదృష్టవశాత్తూ హార్ట్ ఎటాక్‌నుంచి బతికానని, కానీ మరింత జాగ్రత్త తీసుకోవాలని అందుకే రిటైర్ అవుతున్నట్లుచాపెల్‌చెప్పాడు.



### టెన్నిస్ క్రీడాకారులకు
# అద్భుతప్రేరణ సెరీనా
### దిగ్గజ టెన్నిస్ స్టార్ రాఫెల్‌నాదల్



**న్యూయార్క్:** ప్రపంచంలోని ఉత్తమ మహిళా టెన్నిస్‌క్రీడాకారిణుల్లో సెరీనా విలియమ్స్ ఒకరని టెన్నిస్‌గ్రేట్ రాఫెల్ నాదల్ పేర్కొన్నాడు. ఆమె ఒక అద్భుతమైన ప్రేరణగా నిలుస్తుందని, ఆల్‌టైమ్ గొప్ప క్రీడాకారుల్లో ఆమె ఒకరని ప్రశంసించాడు. తన కెరీర్ చివరి అంకానికి చేరుకున్న సెరెనా 2022లో ఇప్పటివరకూ ఆడిన మూడు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఇకి సిన్సినాటి మాస్టర్స్‌లో ఎమ్మా రడుకానుతో ఆమె పోటీపడుతోంది. యుఎస్ ఓపెన్‌కుముందు ఆమె చివరి ప్రపంచ టెన్నిస్ అసోసియేషన్ వెయ్యో ప్రదర్శన ఇదే కావడం గమనార్హం. ఇక రాఫెల్ సెరెనాకు సంబంధించి తలుచుకుంటూ ఆమెకు సంబంధించి చాలా జ్ఞాపకాలున్నాయని, ఆమె ఎప్పటికీ గొప్ప క్రీడాకారుల్లో ఒకరని, ఆమెతో సుదీర్ఘకాలంగా టెన్నిస్ ఆడటం నా అదృష్టంగా భావిస్తున్నట్లు నాదల్ పేర్కొన్నారు. టెన్నిస్‌నుంచి ఆమె విరమించడం బాధాకరమే కానీ ఆమెచేసిన టెన్నిస్‌క్రీడల్లో నెలకొల్పిన అన్ని లక్ష్యాలు గుర్తుచేసుకుంటే ఆమెకు అభినందనలు చెప్పకుండా ఉండలేనని అన్నాడు. టెన్నిస్‌కు ఒక క్రేజు తీసుకొచ్చినవాళ్లలో సెరెనా ఒకరని అన్నారు. ఆమె ఎవల్యూషన్‌కోసం ఆమెకు శుభాకాంక్షలు తెలిపాడు. ప్రపంచ వ్యాప్తంగా చాలామందికి ఒక అద్భుతమైన ప్రేరణ సెరీనా అని అన్నాడు. ఆమె తనజీవితంలోని ఈదశలో తనకోసం ఎంచుకున్న మంచిపనులు సజావుగా సాగాలని కోరుకుంటున్నట్లు నాదల్‌చెప్పాడు.

# 5జి రాకతో కొత్త కొలువులు..

**ముంబై, ఆగస్టు 15:** భారత్‌లో నెక్ట్స్ జనరేషన్ 5జి టెక్నాలజీకి సంబంధించిన బిడ్డింగ్ ముగిసింది. మరికొద్ది నెలల్లో దేశంలో 5జి టెక్నాలజి అందుబాటులోకి రానున్న విషయం విదితమే. ఈ రంగంలోని 4 అతిపెద్ద ప్రైవేట్ టెలికం కంపెనీలు విస్తరణకు వేగంగా అడుగులు వేస్తున్నాయి. రానున్న మూడు నెలల కాంలో దీని ద్వారా కొత్త ఉద్యోగ అవకాశాలు రానున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ఇప్పటికే ప్రపంచంలోని చాలా దేశాల్లో 5జి టెక్నాలజీ అందుబాటులో ఉంది. తాజాగా భారత్‌లో 5జి టెక్నాలజీని ప్రవేశపెట్టారు. దీనికి సంబంధించి ఇటీవల జరిగిన వేలంలో రిలయన్స్ జియో, భారతీఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా, అదానీ డేటా కంపెనీలు ప్రధానంగా వేలంలో పాల్గొన్నాయి. వారం రోజుల పాటు జరిగిన ఈ వేలంలో సుమారు లక్షన్నర కోట్ల రూపాయల విలువైన స్పెక్ట్రమ్‌వేలం జరిగింది. ఈ స్థితిలో బిడ్డింగ్ తర్వాత టెలికం కంపెనీలు తమ కస్టమర్లకు 5జి టెక్నాలజీని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాయి. ఈ క్రమంలో 5జి టెక్నాలజీని ప్రవేశపెట్టడం వల్ల, వచ్చే త్రైమాసికంలో దేశంలో దాదాపు 6వేల కొత్త ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయని తెలుస్తోంది. ముఖ్యంగా ఆపరేటర్లు, సేల్స్‌మెన్, కేబుల్ ఇన్‌స్టాలర్లకు అధిక డిమాండ్ ఉందని నివేదికలు చెబుతున్నాయి. 2021లో టెలికం కంపెనీలు డిసెంబర్ నుంచి 5జి టెక్నాలజీ కోసం అవసరమైన ఉద్యోగులను నియమించుకోవడం ప్రారంభించినట్లు నివేదికలు చెబుతున్నాయి. గత సంవత్సరం అక్టోబర్ నుంచి డిసెంబర్ మధ్య 45 శాతం, జనవరి-మార్చి త్రైమాసికంలో 65శాతం, ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 75శాతం ఉద్యోగుల నియామకం జరిగింది. 5జి టెక్నాలజీ వల్ల 2023 ఆర్థిక సంవత్సరం నాటికి టెలికం రంగంలో 18వేల నుంచి 20వేల ఉద్యోగాలు వస్తాయని పరిశ్రమ వర్గాలు అంచనాలు చెబుతున్నాయి. నియామకాల్లో జోరు కొనసాగుతుందని వారు అంటున్నారు. 5జి వేలం ముగియకముందే, రోల్ అవుట్ ప్లాన్‌లు అమల్లోకి రాకముందు నుంచే టెలికం కంపెనీలు తమ బ్రాడ్‌బ్యాండ్ కార్యకలాపాలను విస్తరించడం ప్రారంభించేశాయి. ఈ కారణంగా ఉద్యోగ అవకాశాలు భారీగా పెరుగుతున్నాయి.

# పెట్రోల్‌లో 10శాతం ఇథనాల్ లక్ష్యాన్ని సాధించాం: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** దేశ 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని మోడీ ఎర్రకోటపై వరుసగా తొమ్మిదోసారి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఎర్రకోట నుంచి ఆయన ప్రసంగిస్తూ, పెట్రోల్‌లో 10 శాతం ఇథనాల్ కలపాలనే లక్ష్యం నెరవేరిందని వెల్లడించారు. దీని వల్ల వేల కోట్ల రూపాయల విదేశీ మారకద్రవ్యం ఆదా కావడమే కాకుండా రైతుల ఆదాయాన్ని పెంచడంలో కూడా దోహదపడిందని వెల్లడించారు. పెట్రోలియం ఉత్పత్తుల కోసం మనం ఎక్కువగా దిగుమతులపై ఆధారపడతామనేది రహస్యమేమీ కాదు. అందువల్ల నవంబర్ 2022 నాటికి పెట్రోల్‌లో 10శాతం ఇథనాల్ కలపడం సాధించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. లక్ష్యంగా పెట్టుకున్న షెడ్యూల్ సమయానికంటే ఐదునెలల ముందుగానే పెట్రోల్‌లో



10శాతం ఇథనాల్‌కలపాలనే లక్ష్యాన్ని భారత్ సాధించింది. ముడి చమురు దిగుమతులపై ఆధారపడడాన్ని తగ్గించడానికి 2025-26 నాటికి పెట్రోల్‌లో ఇథనాల్ మిక్సింగ్ నిష్పత్తిని రెట్టింపు చేయాలన్నది లక్ష్యంగా పెట్టుకుంది. చెరకు, ఇతర వ్యవసాయ ఉత్పత్తుల నుంచి సేకరించిన ఇథనాల్‌ను 10 శాతం వరకు పెట్రోల్‌లో కలపడం ప్రభుత్వ రంగ పెట్రోలియం కంపెనీల బలమైన ప్రయత్నాల వల్ల సాధ్యమైందని తెలుస్తోంది. ప్రభుత్వ యాజమాన్యంలోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియంకార్పొరేషన్ లిమిటెడ్, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్‌లు ఇందుకోసం చాలా ప్రయత్నాలు చేశాయి. పెట్రోల్‌లో 10 శాతం ఇథనాల్ కలపడం ద్వారా దేశానికి రూ.41,500 కోట్లకుపైగా విదేశీ మారకద్రవ్యం ఆదా అయింది. ఇది మాత్రమే కాదు, గ్రీన్ హౌస్ గ్యాస్ (జిహెచ్‌జి) ఉద్గారాలను 27 లక్షల టన్నుల మేర తగ్గించింది. దీంతో రైతులకు తక్షణమే రూ.40,600 కోట్లకుపైగా చెల్లింపులు జరిగాయి. యుఎస్, బ్రెజిల్, యూరోపియన్ యూనియన్, చైనా తర్వాత భారత్ ప్రస్తుతం ప్రపంచంలో ఇథనాల్ ఉత్పత్తిలో ఐదవ అతిపెద్ద మార్కెట్‌గా ఆవిర్భవించింది.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 117 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 139 |
| విత్ స్కిన్ | (with skin) | 202 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 229 |



# ముఖేష్ అంబానీ కుటుంబానికి బెదిరింపు కాల్స్

**ముంబై, ఆగస్టు 15:** రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్, ప్రముఖ పారిశ్రామికవేత్త ముఖేష్ అంబానీ, ఆయన కుటుంబానికి మరోసారి బెదిరింపు ఫోన్ కాల్స్ రావడం కలకలం రేపింది. అంబానీ కుటుంబాన్ని బెదిరిస్తూ రిలయన్స్ ఫౌండేషన్ నిర్వహిస్తోన్న హర్‌కిసాన్‌దాస్ ఆసుపత్రికి గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేశాడు. ఉదయం 10.30 గంటల ప్రాంతంలో మళ్లీ అదే నంబర్ నుంచి మూడు, నాలుగుసార్లు ఫోన్ కాల్స్ వచ్చినట్లు ఆసుపత్రి యాజమాన్యం ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న ముంబైలోని డిడి మార్గ్ పోలీ సులు వెంటనే దర్యాప్తు చేపట్టారు. ఫోన్ నంబరు ఆధారంగా ఓ వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి మానసిక స్థితి సరిగా లేదని సమాచారం. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు ముంబై పోలీసులు వెల్లడించారు. గూగుల్‌లో సెర్చ్ చేసి మరి, ఆసుపత్రి ల్యాండ్ లైన్‌కు ఫోన్ చేసినట్లు తెలుస్తోంది.

# నిలకడగా బంగారం ధరలు

**ముంబై, ఆగస్టు 15:** బంగారం ధరలు సోమవారం నిలకడగా ఉన్నాయి. వెండి ధరల్లో కూడా ఎలాంటి మార్పులు చోటు చేసుకోలేదు. ప్రస్తుతం బులియన్ మార్కెట్లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.48,150గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.52,530గా ఉంది. ఇక వెండి ధర ప్రస్తుతం కిలో రూ.59,300గా ఉంది. హైదరాబాద్ 22 క్యారెట్ల బంగారం తులం ధర ప్రస్తుతం రూ.48,150గా ఉండగా, ఇక 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాముల ధర రూ.52,320గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.48,150గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.52,320గా ఉంది. విశాఖపట్నం 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.48,150 గా ఉండగా, 24క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.52,320గా ఉంది. బెంగళూరులో



22 క్యారెట్ల బంగారం ధర రూ.48,200గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.52,580గా ఉన్నాయి. చెన్నై 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.49,140గా ఉండగా, 24 క్యారెట్ల 10గ్రాముల ధర రూ.52,610గా ఉన్నాయి. ముంబై లో 22 క్యారెట్ల 10గ్రాముల బంగారం ధర రూ.48,150గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.52,530గా నమోదైంది. ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.48,300గా ఉండగా, 24 క్యారెట్ల 10గ్రాముల ధర రూ.52,690గా నమోదయ్యాయి. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర 10 గ్రాములకు రూ.48,150 గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.52,530గా ఉన్నాయి. కేరళలో 22 క్యారెట్లధరరూ.48,150 గా ఉండగా, 24 క్యారెట్ల దర రూ.52,530 గా నమోదైంది. సోమవారం హైదరాబాద్‌లో కేజీ వెండి ధర రూ.64,800గా ఉంది.

# రానున్నది టెక్ శకమే: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** ప్రధాని మోడీ ఎర్రకోట నుంచి తన స్వాతంత్ర్య దినోత్సవం ప్రసంగాన్ని ఇచ్చారు. ఇందులో భారత భవిష్యత్తుపై మాట్లాడుతూ డిజిటల్ ఇండియా ద్వారా సాంకేతికతను ప్రజలకు చేరువ చేస్తున్న నేపథ్యంలో 'టెక్‌అడే' అనే పదాన్ని ఉపయోగించారు. ఆధునిక భారతంలో 5జి, చిప్ తయారీ వంటి నూతన సాంకేతికతల్లో భారత్ ముందుకు సాగుతోందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. సాంకేతిక పరివర్తన, అవసరాన్ని నొక్కి చెప్పేందుకు 'టెక్‌అడే' అంటూ ప్రస్తావించారు. దేశంలో త్వరలో 5జి సేవలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. డిజిటల్ టెక్నాలజీ ద్వారా ఆరోగ్యరంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని ప్రధాని అన్నారు. చిన్న రైతులు, చిన్న పారిశ్రామికవేత్తలు, వ్యాపారుల సామర్థ్యాలు సమర్థవంతమైన భారతదేశానికి హామీ అని పేర్కొన్నారు. న్యాచురల్ ఫార్మింగ్ భారత దేశానికి కొత్త బలాన్నిస్తుందని పేర్కొన్నారు. గ్రీన్ ఉద్యోగాల కల్పనతో బహుళ ఉపాధి



అవకాశాలు వస్తాయని అభిప్రాయపడ్డారు. 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' సందర్భంగా దేశంలో ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి ప్రధాని మోడీ 'జై అనుసంధాన్' కోసం పిలుపునిచ్చారు. అంతరిక్ష రంగం నుంచి డ్రోన్ తయారీ వరకు అన్ని రంగాల్లో భారత్ వేగంగా పురోగమిస్తోందని ప్రధాని అన్నారు. ప్రధాని ఈ ప్రసంగంతో భారత ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని తెలుస్తోంది. దేశీయ మార్కెట్లు కూడా ఈ ఉత్సాహాన్ని రానున్న రోజుల్లో కొనసాగుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# వాణిజ్యం

## మనవడితో ముకేష్ స్వాతంత్ర్య వేడుకలు

**ముంబై, ఆగస్టు 15:** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75యేళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం యావత్ భారతావని ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌ను అట్టహాసంగా జరుపుకుంది. ప్రముఖుల నుంచి సామన్యుల వరకు సగర్వంగా మువ్వన్నెల జెండాను ఎగురవేసి, స్వాతంత్ర్య సమర యోధులత్యాగాలను గుర్తుచేసుకున్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ తన కుటుంబంతో కలిసి ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ముంబైలోని తన నివాసం ఆంటిలియాలో సతీమణి నీతా అంబానీ, మనవడు పృథ్వీ ఆకాశ్ అంబానీతో కలిసి స్వతంత్ర వేడుకలను జరుపుకొన్నారు. ముఖేష్ మనవడిని ఎత్తుకోగా, నీతా అంబానీ చేతిలో త్రివర్ణ పతాకాన్ని పట్టుకుని మా తుఝే సలాం అంటూ స్వతంత్ర భారతావనికి వందనం చేశారు. ఇక కేంద్రం పిలుపునిచ్చిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా అంబానీ నివాసం ఆంటిలియా తిరంగా వెలుగుల్లో కళకళలాడింది.

## 30 లక్షల మార్క్ దాటిన టెస్లా

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** ఎలక్ట్రిక్ కార్ కంపెనీ టెస్లా కీలక మైలురాయిని అధిగమించింది. టెస్లా మూడు మిలియన్ల కార్ ప్రొడక్షన్ మార్క్‌ను క్రాస్ చేసిందని టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్ ప్రకటించారు. ఈ సందర్భంగా టెస్లా సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. మూడు మిలియన్ల కార్లను తయారు చేసినందుకు అభినందనలు గిగా షాంఘై. మొత్తంగా టెస్లా మూడు మిలియన్లకుపైగా ఉత్పత్తి మార్క్‌ను దాటేసింది అంటూ మస్క్ ట్వీట్ చేశారు. చైనాలో టెస్లా మూడవ అతిపెద్ద వాహన తయారీ సంస్థ. ఈ యేడాది ప్రథమార్థంలో దాదాపు రెండు లక్షల వాహనాలను కస్టమర్లకు డెలివరీ చేసింది. టెస్లా కార్లు ఇప్పటివరకు 40 మిలియన్ మైళ్లకు పైగా సాధించింది. ఈ యేడాది చివరికి 100 మిలియన్ మైళ్లకు చేరాలని కంపెనీ భావిస్తోంది. రానున్న సంవత్సరాల్లో టెస్లా కంపెనీ 10లేదా 12 గిగాఫ్యాక్టరీలను నిర్మించవచ్చని ఇటీవల ఎలాన్ మస్క్ ప్రకటించిన విషయం విదితమే. అలాగే 2019లో ప్రకటించిన, చాలా కాలంగా ఎదురుచూస్తున్న సైబర్‌ట్రక్ కూడా త్వరలో ఆవిష్కృతమవుతుందన్నారు. కాగా రెండవ త్రైమాసికంలో టెస్లా 16.93 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని నివేదించింది. బెర్లిన్ వెలుపల టెస్లా కొత్త ఫ్యాక్టరీ జూన్‌లో వారానికి వెయ్యి కార్లను దాటిందని మస్క్ వెల్లడించారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14